5 900

OPINION

The Hindu 19—10—58

This is a Telugu rendering in verse of the work of the same name in Sanskrit by Pandithraya Jagannatharaya. The author of the Sanskrit work is famous through out India for the great contribution to Alankara Sastra. The present work earned him a high place among the first rate poets in this country. Bhamini Vilasamu is of interest to the Telugu people not only by its excellence but also by the fact that the author was a Telugu man who earned a high place in the court of Shah Jahan.

This work has a long introduction by the poet in Telugu and a learned appreciation in English analytical and informative by Mr. A. Gopalakrishnamurthy. These two form very useful reading.

Mr. Venkata Subbaiah has not been the first to render this into Telugu and the introducer mentions five transalations by name and refers to some more. Translation is very difficult and any or all the credit for originality, beauty, etc., goes naturally to the original writer and the fastidious critic often lays all the faults at the door of the translator including those that are inherent in the language into which the translation is made. The expressiveness in one language especially in the case of Sanskrit or English may not easily be found in a much less developed language and the translator has to make up for this by his learning and skill.

The present translation is true to the original and complete. The verse has an easy flow and the meaning and force in the original have been carefully brought out. The translator has made a good effort to obviate the defects of his predecessors and this is evident to anybody that compares all the translations. Mr. Gopalakrishnamurthy in his long introduction has attempted this comparison work. Except in a very few cases the author's idiom, versification and choice of expression are quite good.

INTRODUCTION

An introduction in English to a Telugu rendering of a Sanskrit work is indeed in itself peculiar; and oblivious of the existence or otherwise of precedents, this has to be done, as one necessarily to be done.

The work under reference is a classically-romantic piece and has seldom an equal in its form or content, its temper being romantic and its form classical.

The author of the original Sanskrit is a Telugu National, himself said to be born in Tenali Taluk in Guntur District. His family seems to have settled down in West Godavari and the poet had a sporadic and tremendous sojourn in South India, ultimately to fix his abode in the North.

Born in the first quarter of the seventeenth century, Jagannatha Panditaraya seemed a queer mixture of extremes, indicative of the tumult of the age. He travelled extensively in many parts of India and those travels have, it seems, made of the poet a cosmopolitan and an unorthodox, liberal interpreter of the mixed mind of India. He appears a modern in the old setting and an ancient in the modern setting. It is said he even married a Muslim girl Lavangi, nothing extraordinary for a poet of his temperament.

The translator – like the author of the original – is also a peculiar product of the early years of the twentieth century – born at a time when the nationalist sentiment was rising; somehow did not persue any degree courses, though he had the

means to do it and though he has a good and unusually sound grounding in Sanskrit and scholarship in Telugu. He is tolerably well in Hindi and Urudu and is good enough at English.

He lisped in numbers while quite young. His writings include Bali Bandhanam, Vaisalini, Vishadaduryodhana, Gathasaptasati, Premanjali, Sevanjali, a Miscellaney of occasional writings and some translations from Hindi and Urudu. He edited a literary monthly magazine in Telugu, "Mahati" round about 1938-39 with distinction.

Apart from his literary career, he has his political incursions, has been a President of the Panchayat of Vadlamudi - his native village in Tenali Taluk - since 1932, quite a long and commendable period in local administration. He was also associated electively with the Provincial Congress Committee for a while.

Brought up in an atmosphere of traditionalism and claiming descent from the family of the famous Vasireddi kings of Amaravati, our poet is, peculiarly enough, both a traditionalist and an unorthodox, conservative interpreter of the contemporary life. Classical in intent and romantic in purpose, Vasireddi Venkata Subbaiah is eminently fit for the task he has taken upon himself - a task temperamentally suited for him.

Looking closer into the lives of both these poets and their achievements, one would not miss and on the contrary, would be struck by the glaring similarities - temperamental, institutional and poetical. Both are subtle, scholastic and romantic; both have a balancing sense of the classical and the romantic. And as such both must be having almost an intuitive affinity and colour-combination and that affinity would most probably explain 'the why' of the translation of this work of Jagannatha

by Vasireddi. There is, in short, a spiritual kinship between the two – who beat their poetic wings effectually, not in the void, but in the midst of all.

These poetic twins, as it were, have made, and are capable of making a mark, wherever they are put, when once they have so marked themselves out in poesy – an art of measurable difficulty.

iv

Poetry, as has been defined by the Westerners, is a writing that which is simple, sensuous and passionate and the product is a life – blood of a master-spirit. While it was so for Milton, a Shakespeare would have seen a world in poesy and presented a panorama of unfathomable depths and bewildering heights of human nature. It might have been considered a thing of beauty, in beauty bound as the beautiful, a symbol of the morally good, as best words placed in the best order, as a medium working out a return to nature, as that which mirrors life, as a criticism of life, as seeing and portraying life as in itself it really is, as an effort that gives a colour, a local habitation and a name to airy nothing, as that which is mathematically and dynamically sublime, as a catalytic agent which causes or hastens a change, but does not undergo any change by itself and in itself, as a symbol of imagery, as a didactic piece or as an imagist or surrealistic excursion into a world of fancy or imagination of an elevating excitement.

Poetry, to the Easterners, however, is
aspect of word-melody, phrase-cadence, pic
painting, sound-symphony, a moral disserta
religious rhapsody, sublimating into the

Kalidasa, the Poetic doyen of the Orient, both by precept and example, emphasised on a blending of the classical and the romantic, with a bias towards the colourisation of word-melody. A Bhavabhuti would ask, both in intent and purpose, for a classicism, pure and simple, while an Anandavardhan would define poetic purpose as:

శబ్దార్థ శాసనజ్ఞాన మాత్రే ణైవ న వేద్యతే
వేద్యతే సహి కావ్యార్థ తత్త్వజ్ఞై రేవ కేవలమ్.

and a Kshemendra would consider of poets and poesy thus :

ఛాయోపజీవీ పదకోపజీవీ పాదోపజీవీ సకలోపజీవీ
భవే దథ ప్రాప్త కవిత్వజీవీ హ్యనేషతోవా భువనోపజీవీ.

While the orientals of the orient said it that way, the real bards of Telugu poetry would make us consider, like Nannaya, on the sublimity of style and the method of progression in narration. A Tikkana might insist on word-cadence, picture-painting, character-picturing and a dramatisation of the hnman mind. Potana could think of a celestial singing in pulsating rhapsodies, while the Prabandha poets would like to have a romantic touch in the theme and a classical handling of the language. The later periods linotype the one or the other, yet without a fixed form, a method, a sensitive mooring.

V

That being the scope and those being the
etic worlds, we will need to understand the
s, currents and cross-currents at play in the
arena so that we will be able to fix up a
o our artistic piece and then begin to mark
xcellences.

The origins of all languages, except in early skirmishes, started in versification, in long poems, epics or otherwise. We boast of our epics and so do the westerners of their own - perhaps in all countries.

In English literature, a transition from the old English to the Middle English saw the emergence of a National poet in Chaucer; and his parallel to us may probably be Nannechodadeva. There, after Chaucer, grew the giant of English literature-Shakespeare-the man who mirrored a whole universe in his letters, only comparble to our Tikkana and perhaps more. The successor of Shakespeare was great Milton and the predecessor of Tikkana was Nannaya-both of the sublime school of poetry.

We had a Potana and a Srinatha, while they had a Dryden, a Pope, a Jhonson and a Goldsmith-definite variants though. Our Puranic period parallels their Elizebethan age. Our age of Potana was their age of Dryden. To them came then a Romantic age and to us, the bounteous age of the Prabandhas. Both have Parallels to draw and personalities to portray. Then they had the age of Dickens and Thakeray and we our age of Kandukuri, Panuganti, Gidugu and Tripuraneni. They followed it up by the age of Tennyson and we could not do that as an on to it, though later came our age of Romanticism-ours and theirs being no parallels, either in temper, reach or melody.

That brings us to our own Telugu bard Vasireddi and we go back to Jagannatha.

vi

Jagannatha, a contemporary of Shah Jahan is a mixed prodigy and a comparable genius with Kalidasa. A great scholar and a vivid and

perspicuous stylist, had wonderfully succeeded in combining the 'rasa' and the 'alankara' in a balancing equipoise – merging the classical in the Romantic, and blending them both into a poetic-poise.

The present compilation is an admixture of different polarizations and therefore it behoves us to search for the essentials of all movements, to be able to see the commingling of these currents and the proportions into which such blending has effectively contributed to a successful culmination of various poetic trends and scholastic features.

Bhaminivilasa of Jagannatha is a successor piece to his Piyushalahari, Sudhalahari, Amritalahari, Karunalahari, Aswadhati, Lakshmilahari, Yamunavarnanam, Asafvilasa, Pranabharana, Jagadabharana and others. After Bhaminivilasa, Rasagangadhara seems to have come off as his theory of rhetoric, the theory of his poetry and art.

But in the case of Vasireddi, Bhaminivilasa is succeeded by Gathasaptasati, not a theory of rhetoric, but a touchstone thereto.

Gathasaptasati is an epic of romance and a poem of love, beautifying the real and realising the beautiful. It is said with pride that the *Prakrita* of Gathasaptasati has easily established the music, the melody and its mellifluous diction as against Sanskrit, thus obtaining to Prakrita, a preferential claim over Sanskrit. Eminent savants like Rudratudu Mummatudu, Vakbhatudu, Viswanathudu have always placed reliance on it. Poets like Amarukudu Govardhanacharya and others have imitated the pattern of Gathasaptasati. Our Poet has already finished its translation, and we await its arrival into our literature of Poetry.

And Bhaminivilasa is a kavya in four chapters. Prastavikavilasa, Sringaravilasa, Karunavilasa and

Santavilasa. The peculier feature of this work is, it has unity and it has no unity – a magnified diversity in unity, and a simplified unity in diversity. That makes the piece unique.

That being so, Bhaminivilasa has attracted a number of competitors in rendering the original into Telugu, and some really competent hands were at work. Vaddadi Subbaraya – a savant of Telugu literature published Bhaminivilasa as early as 1902, in the days of cur poet's birth. Dantu Subbavadhani's rendering came about the year 1933 and that of Kakaraparti Krishna Sastri in 1939. Vedam Venkata Krishna Sarma published his in 1950. Though the earliest are those of Akundi Vyasamoorty Sastri and Mandapaka Kamakavi, they are least known and are almost obsolet. And there are several others too.

A reference to 'Amudrigrantha Chintamani' of the year 1896 shows that Mandapaka Kamaya Kavi and Odayaru Veeranagaya Kavi also have rendered parts of Bhaminivilasa. Vasireddi began the bulk, well neigh a decade ago and in the style of Gray, kept it off, touched and re-touched several times meanwhile, and ultimately lost the finished manuscript and lost it in full. Then came a period of rebuilding and re-rendering and ultimately we have it before us in this form.

It will be quite in keeping with things to consider the method of our poet in his rendering. Vasireddi has a faculty for brevity, precision and exactitude; and he verily introduced all these into the instant piece. He has got an ear for the musical in poetry, and has put it down as such, thus making of the finished product, a work of art, as one which looks as much an original as a translation. Except at a dozen places, we do not feel the irksomeness of a translator, which made the diction involved and a little laboured. The

rest of it, if we do not acknowledge, can very well pass off for an original work.

vii

Vasireddi's translation, in comparison with those above mentioned, and others stands independently and is by far superior to all, except that of Vaddadi Subbaraya - the only one that needs to be compared. Vaddadi and Vasireddi sound similar, though they are dissimilar as much. That speaks as such in both the renderings. Vaddadi is more scholarly and Vasireddi is more poetical and fascile. The effort of the one looks a translation, all and in all, and the labours of the other seem to make the rendering spontaneous and look like an original. And in the matter of bringing the sense-cadence, each run parallel and it is, at many places, difficult to choose though, in some our poet is easily marked out by his felicity. The endeavour of our poet is to render the original as much in itself into Telugu as it is in Sanskrit, and the time spent on the effort and the care bestowed thereon mark out the work of Vasireddi by its excellences, which are in essence poetic and linguistic. To illustrate, Jagannatha describes a situation thus:

మూలం స్థూల మతీవ బద్ధనదృఢం శాఖాః శతం మాంసలా
వాసో దుర్గమహీధరే తరుపతే కుక్రాస్తి భీతిస్తవ
ఏకః కింతు మనా గయం జనయతి స్వాస్థే మమాధిజ్వరం
జ్వాలాలీవలయాభవ న్నకరుణో దావానలో ఘుస్మరః.

And Vaddadi did it this way:

వలము మొదలక్కడుం;దిటముపాఁతు,పటిష్ఠము లెల్లకొమ్మలున్
నెల వొరులెక్కరాని మల;నీకిఁగ నేబెగ డోనగాధిపా!
పెలుకుబిఁబుట్టువెన వెఱవేఁకి యొకం డెదనెంచ;నిర్ఘృణు
డొలసెడు భుగ్నకీలల మహోగ్ర దవానల ఘుస్మరుం డయో.

Look how Vasireddi rendered:

మొదలాస్థూలము పాదుగట్టిది దృఢవ్యూఢంబు శాఖ
సదనం బేరికిఁ జేరరాని గిరి యేజంకుండుఁ గానీ యొక
డెద నాధిజ్వర మేర్చు నిర్ఘృణశిఖా నృత్తప్రతాపుండు నిన్
దుదముట్టించుదవాగ్నిఘస్మరుఁడటంచున్ భూరుహోత్తంసమా

I will illustrate further. To Jagannatha's skip :

గర్జిత మాకర్ణ్య మనా
గజేంద్రమాతు ర్నిశార్ధజాతోపి
హరిశిశు రుత్పతితుం ద్రా
గక్షో న్యాకుఞ్చ లీయతే నిభృతమ్.

Vaddadi put in as:

నడికిరేయి పుట్టినడియయ్యా సింగంపుఁ
గొదమ యాలకించి కొంచె ముఱుము
తల్లియంకమున మెదలకుండ నొడలెల్లఁ
గుంచి యట్టె యుఱకఁ బొంచియుండు.

Vasireddi says :

నడికినిశఁ బుట్టియును జెవి
దడవు నెదో గర్జ వినుచుఁ దల్లియొడి నొడల్
ముసుఁచుకొని సింహశిశు వె
ప్పు డెప్పుడని పొంచియుండెఁ బోయి పయిఁబడన్.

And another piece of Jagannatha:

ఆపద్గతః ఖలు మహాశయచక్రవర్తి
విస్తారయ త్యకృత పూర్వ ముదారభావమ్
కాలాగరు ర్దహనమధ్యగతోపి శశ్వ
ల్లోకోత్తరం పరిమలం ప్రకటీకరోతి.

nas been translated by Vaddadi as:

కగ్గ మగుచు మహానుభావుఁ
పూర్వము నౌదార్య మగపటిచెడు
నగ్గినదుమను బడియె నల్లగలు మిగుల
బుగులుకొలిపెదుఁ గడల నబ్బురపు వలపు.

And Vasireddi caught the soul as:

ఎన్నడుఁనులేని యౌదార్య మిడుమలందె
సంతరించు మహాశయచక్రవర్తి
తాను సాంతము జిచ్చులోఁ దగులవడుచు
నబ్బురపుఁ దావు లొసఁగదే యగరువత్తి.

Yet another of Jagannatha is:

స్వస్వవ్యాపృతమగ్నమానసతయా మత్తో నివృత్తే జనే
చఞ్చూచ్చకోటివిపాటితాయసపుటోయాస్యామ్యహం పఞ్జరా
దేవం కీరవరే మనోరథమయం పీయూష మాస్వాదయ
త్యన్తఃసంప్రవివేశ వారణకరాకారఃఫణిగ్రామణీఃఁ.

Vaddadi translated as:

తనతన వ్యాపృతిం జనము దారిన నాకడనుండి చంచు కో
టిని బగిలించి తల్వసు, బ్రడీన మొనర్చెద గూఁటినుండి నే
నని శుకపోత మిట్టులు మనోమృత పానము సేయుచుండ, లో
నను గరితుండ సన్నిభఫణాధర ముద్ధతి దూఱె దారునన్.

And Vasireddi's rendering is:

తమ కార్యాదృతిఁ దాము నాకు జనముల్ దవ్వైనయ ట్లేగత
భ్రమ నాసాగ్రవిభిన్నపంజరముఖద్వారంబనై పోదు న
శ్రమనంచున్ శుక మొండు కోర్కిమధువాస్వాదించుచున్నంతఁజే
రె మహాహీంద్ర మొకండు దిక్కరికరప్రీడాకరాకారమై.

Another of Panditaraya:

కింతేన మేరుగిరిణా రజతాద్రిణా వా
యా వాశ్రితా హి తరవ స్తరవస్త ఏవ
మన్యామహే మలయ మేవ నగాధిరాజం
శాకోటనిమ్బకుటజా అపి చన్దనన్తి.

Vaddadi has not renderd the same and Dantu Subbavadhani has done this way:

వెండికొండట బంగారుకొండయంట
నచటవృక్షంబు లెయ్యవి యవిగనుండు
మలలజేఁడగుఁ దలవంగ మలయ మచట
ముసిడి వేపయుఁ జందనంబులగుఁజు వ్వె!

Vedam Venkata Krishna Sarma has put it thus:

పయిఁడికొండైన వెండికొండయిననేమి?
భూరుహాము లట సామాన్యభూరుహాము లె
మలయుమే మలలజేఁడని మాతలఁపు
ముప్పి, వేపయునటఁ గందపుం గుజము లె.

And our poet has to say:

వెండిబంగారు కొండల యండ నెన్ని
తరము లున్నను నచ్చటి తరులు తరు లె
మలయమ గిరీంద్ర మందుఁ దగొలుచు కుటజ
నింబకంకాలములఁ జందనించుచుండు.

Mandapaka Kamayakavi has translated one bit as:

"తులలేని తాపకషణా
దులచేఁ బలుమాఱుఁబడిన దుఃఖముకన్నన్
దులితంబుఁగ గుంజలతోఁ
దులఁదూగుఁటఁ బసిడి కధిక దుఃఖం బెపుగున్.

While Odayaru Veeranagayakavi orientates:

కరగిన నటికిన నొరసినఁ
బొరయదు దుఃఖంబు మేలిపు త్తడి నన్నున్
వరిగింజకు గురిగింజకు
సరిగా తులఁ బూన్తురను విషాదముదక్కన్.

And Jagannatha's original reads :

హేమ్నః ఖేదో న దాహేన
భేదేన కషణేన వా
తదేవ తు మహద్దుఃఖమ్
యద్దుజ్జ్ఞాసమతోలనమ్

Our poet has finished the same this way:

కాచినఁ గోసిన జాతన్
రాచినఁ జింతిలదు కాంచనము తన్నుఁ దులన్
పైచుచు గురిగింజలతోఁ
దూఁచుట గనిమాత్ర మాత్మ దుఃఖించుఁ గడున్.

Vaddadi in Prastavika has poineered a piece:

వానకారును గొన్నాళ్ళలోనె పోవుఁ
జెల్లు పొల్లగు నీ నీటి వెల్లువలును
గూలమున నున్న ఫలతరుల్ గూలఁద్రోయు
నీ యఘుంబే ధునీ! చిరస్థాయిగాని.

And Jagannatha's original is to this effect:

యాస్యతి జలధర సమయ
స్త వాప్నమృద్ధి ర్లఘీయసీ భవితా
తటిని! తటద్రుమపాతన
పాతక మేకం చిరస్థాయి.

Vasireddi places it nicely into:

జలదబుత్తు వరుగు నీ తి
ప్పలు గనుపడ నీదు పొంగు పదటఁ గలయు నీ
కెలన మను తరులఁ గూల్చిన
కలుష మొకఁడు నిల్చుఁ దటిని! కలకాలమ్మున్.

Kakaraparti has translated a piece to cover:

వలలిర్వంకలఁ జాపమెక్కిడి వురోభాగమ్మునన్ వ్యాధుఁడే
నిలిచెన్ వెన్క దహించుచున్నది వనిన్ దీవ్రానలం బెల్లెడన్
బలిసెం గుక్కలు కాళ్ల కడ్డువడఁ గూనల్ గర్భసంధారణా
చలయై యేణి యిఁకేమి సేతునని రక్షుంగోరె లక్ష్మీపతిన్.

Vasireddi's mastering diction brings out:

ఇరుగడ నుచ్చులుగ్రథను వెక్కిడి ముందఱ బోయ వెన్కఁజి
చ్చెర గొను కాననమ్మె నెటులేఁగినఁ బైఁబడు జాగిలమ్మె లె
ప్పరుసునఁ గాళ్లుచుట్టుకొని పాయని బిడ్డలు నిండు గర్భపుం
బరువున నేమినేర్తునని ప్రస్తుతి సేసెఁ గురంగి శ్రీహరిన్.

Jagannatha's beauty :

అగ్రేవ్యాధః కరధృతధనుః పార్శ్వయో ర్జాలమాలా
పృష్ఠేవహ్నా ర్దహతి విపినం ప్రేరితా స్సారమేయాఃఏణీ గర్భా దలసగమనా డింభకై ర్లగ్నపాదా
లక్ష్మీనాథ! త్వమసి శరణం కిం కరోమి? క్వయామి?

There is yet another writer who strayed into a rendering of Bhaminivilasa round about 1949 and who to this day has been in the lime – light as a poet in a reflected glory. This is how Pingali Lakshmikantam has done :

మధుర పల్లవ పుష్పసంభరిత చూత
పోతమును నుజ్జగించి యో ముగ్ధికమ
చేమనిండిన యీ వేఁపచెట్టుమీఁదఁ
గాకులను గూడియుంటకు కతము చెప్పు ?

For Jagannatha's:

సంత్యజ్య కోకిలశిశో మధురప్రవాళం
మాకందబృంద మళిపోత మిళత్ప్రసూనం
నింబే తు తిక్తహృదయే బలిభుక్కులాఢ్యే
మానేఽవతిష్ఠసి యదీహ వదాశు కార్యమ్.

And our poet has beautified this way:

అళికుల బాలలోలకుసుమాంచితమై మధురప్రవాళమై
పొలుచు రసాలసాల మటు పోవిడి తిక్తరసప్రపూర్ణ హృ
న్నిలయముఁ గాకభోజ్యమగు నింబవనీరుహమెక్కియిడ్డయో
పలుకవు మానమూని పిక బాలక యిందుఁ బనేమి చెప్పుమా.

Yet another piece of the same writer Pingali to indicate how a 'Muktaka' Poetic form is rendered into a drawn out lugubrium as :-

పరిచిరి కాలపాశములవంటి యురుల్ మరి పల్వలంబులన్
గరళము గల్పి దారుల మొగంబుల గోతులు ద్రవ్వి యగ్గి గొ
ల్పిరి యిరుప్రక్కలన్ సెలగు విండ్లను దాలిచినిల్చి రెట్టులున్
సురుగగ లేక యా హరిణసుందరి బోయని నిట్లు వేడెడిన్.

and our poet as usual did it as:

కలయ జలంబులన్ విసము గల్పియు గోఁతులు ద్రవ్వి యెల్లెడన్
వలలిడి యేమిసెప్ప నలువంక వనమ్మునఁ జిచ్చువెట్టి యే
నెలవునఁ జాపహస్తులయి నిల్చిరి చెంచులు నంద చేరె బి
డ్డలు తను వెంబడింప నకటా ! దరిలేని కురంగి దుర్విధిన్.

Jagannatha's original runs thus:

రజ్జ్వా దిశః పరివృతా స్సలిలం విషాక్తమ్
ఖాతా మహీ హుత భుజా జ్వలితం వనాన్తమ్
వ్యాధాః పథా న్యనుసరంతి గృహీతచాపా
స్తం దేశ మాశ్రయతి డింభవతీ కురంగీ.

All these illustrations are from Prastavikavilasa and now let us see from Sringaravilasa:

నీవీం నియమ్య శిథిలా ముషసి ప్రకాశ
మాలోక్య వారిజదృశః శయనం జిహాసోః
నైవావరోహతి కదాపిచ మానసా న్మే
నాభేః ప్రభా సరసిజోదరసోదరాయాః.

In this, Vaddadi has to say:

ఉదయపువెల్గు దోఁపఁగనె యొయ్యనమేల్కొని, సెజ్జవీడుచుఁ
బ్రిదిలిననీవి చక్కఁ సవరించు మహోత్పలపత్రనేత్ర సొం
పొదవెడు నాభిశోభ, జలజోదరసోదరమైన దొర నా
హృదయములోననుండియొనరింపదుసుమ్మవరోహమెన్నఁడున్

Vasireddi has revised:

వేకువవెల్గుగాంచి కనువిచ్చుచు నూడిన నీవిబంధమున్
లీకవిశాలలోచన జలేజమృదూదరసోదరప్రభా
శ్రీకము నాభిశిల్ప మెదఁజేరి డిగం జన దెన్నఁడేనియున్

In Santavilasa, Jagannatha's mobility works out:

విశాలవలయాటవీవలయలగ్న దావానల
ప్రసృత్వరశిఖావలీవికలితం మదీయం మనః
అమన్దమిళదిన్దిరే నిఖిలమాధురీమన్దిరే
ముకున్దముఖచన్దిరే చిర మిదం చకోరాయితమ్

Vaddadi worked it up into:

గురువిషయాటవీ వలయఘోరవిలగ్నదవానలప్రస్మృ
త్వరబహుళార్చులన్ వికలభావము నొందిన నామనంబు స
త్వరము చకోరపుట్టు లగుతన్ మిళదిందిరమాధురీధురం
ధరకమలామనోహరకటన్ముఖచందిరమండలంబునన్.

Vasireddi musicalised the same:

తతవిషయాటవీవలయ తాండవలగ్నదవానలార్చులన్
హతమయినట్టి నాహృదయమాతఁ జకోరమటుల్ మిళద్రమా
హితమయి సర్వమాధురల కిల్లగు ద్రేఁతల మేలువాని సు
స్మితముఖచంద్రబింబమునఁ జిక్కని వెన్నెల లానుఁ గావుతన్.

In Karunavilasa, Jagannatha springs out:

చిన్తా శశామ సకలాపి సరోరుహాణా
మిన్దోశ్చ బిమ్బ మసమాం సుషమామ యాసీత్
అభ్యుద్గతః కలకలః కిల కోకిలానామ్
ప్రాణప్రియే య దవధి త్వ మితో గతాసి!

And Vasireddi put up:

కమలములకున్న దిగులెల్ల సమసిపోయెఁ
జంద్రబింబము కాంతి మిన్నందిపోయె
కలకలలు రేఁగెఁ గోకిలగళములందుఁ
ద్రేయసీ నీవు ననువీడి పోయినపుడె.

Vaddadi has manipulated thus :

జలరుహ సంచయంబునకు స్వాంతమునంగల చింతయంతయుఁ
బోలిసెను, జంద్రమండలముఁ బొందెను నిస్తులభూరిశోభ, బ
ల్కులకల మెచ్చెఁ గోకిలకులంబుల కక్కట! యెప్పుడీ విటం
దలఁగి దివంబు చేరితివి, నాఁటనుగోలెను ప్రాణవల్లభా!

The last chapter in Bhaminivilasa is Santa-vilasa and Jagannatha has risen to an impssionate height and sings as if about himself:

గిరాందేవీ వీణాగుణరణనహీనాదరకరా
యదీయానాం వాచా మమృతమయ మూచామతి రసమ్
వచస్తస్యాకర్ణ్య శ్రవణసుభగం పణ్డితపతే
రధున్వా నూర్ధ్వాస్యం నృపశు రథ వాయం పశుపతిః.

Vaddadi has rendered this personalised piece thus:

వీనులఁ దా సుధామయము వేని వచోరస మూని వాణి, చేఁ
బూనిన వీణెతంత్రిచయమున్ బలికింపఁ దలంప మానుఁ ద
ద్భానుత పండితేశు శ్రుతిభూషణభాషణ మాలకింప నె
వ్వాని శిరంబు కంపిలదు,వాఁడు ద్విపాత్పశు వెద్దమొద్దగుఁ.

and our poet has realed it off as follows:—

తన వీణాగుణనిక్వణధ్వనియెడం దాత్పర్యముఁ జేయ కె
వ్వని వాక్యామృతవాహినీరసము నాస్వాదించు వాగ్దేవి త
త్ఫణితుల్ పండితరాజకర్ణసుభగస్వాదిష్ఠముల్ వించు నే
జనుఁడూ పంచుశిరమ్ము వాఁడు పశువో సాక్షాత్పశుస్వామియో

I will no longer cumber the reader with any more comparisons, as the same have covered all the cantoes of Bhaminivilasa. Suffice it to show a few more stanzas to indicate how in a free, flowing, mellifluous manner our poet has brought down Panditaraya into his nativity. Here are three stanzas :

వైదుష్యమ్ము త్యజించి యేనికడఁ గైవారమ్ము గావించి నాఁ
డీ దుష్టాత్మని కిమ్మహాపదవి నూహింపంగ రానట్టి దే
నే దిక్కై పడరానిపాట్లువడి యట్లిప్పించితిఁ నేఁడు నే
చేఁదైపోయితి పాదుచిక్కి యెదురేచెన్ వేనితోఁ జెప్పుదుఁ.

అలవోకఁ నిజబాలకేళితతి మున్నాపాఢకాదంబినీ
జలధారాపరిధౌతధాతుగిరులఁ సాఁగించె లీలాయితం
బలపంచాస్యము నేఁడు శైలశిఖరవ్యాపాతభగ్నాంఘ్రియై
యలుకఁ బొణిగ్రసించు మాటికిఁ శివాహంయుప్రరావంబులన్.

స్ఖలదురుఘర్మవారికణికాగణశాలికపోలపాళి నూ
యెల్లవలెఁ గర్ణకుండలము లిట్టటు నూఁగఁగ వందనీయుమా
యలయికఁ దూలునాఁటి మదిరాక్షి యొకానొక రమ్యరేఖలోఁ
దలఁచిన నెందులేని ప్రమదం బొకఁ డీరిక లెత్తు నిప్పుడుఁ.

There are innumerable such which show that the translator makes his translation appear spontaneous and as a finished product of meditation in tranquillity. Vasireddi has a gifted diction, a mellowing of Telugu and Sanskrit idiom in equal proportions. Whatever his bias may be for the Romantic in content, his finished sentiment is full of classicism, and some day we should see him working out in a sublime theme in keeping with his real and inner poetical self.

I would only cull out two stanzas from his earlier writings to show his tastes and approach about poetic standards:

మొకమనుచు వ్యకమనుచుఁ బే
లికయని గబ్బిలము గొంగళీ పురుగనుచున్
బకమనుచు వ్రాయ వెన్నఁడు
సుకవీ ! యాదర్శధర్మసూక్తులె తక్కన్.

వెనుకటి సత్కవీంద్రులు కవిత్వము దివ్యముగా రచింపఁ బే
ర్గని రఘునాతనుల్ కవులు కమ్మని కైత రచించుపెట్టు లు
న్నను నిజకావ్య నామకరణంబు లొనర్పఁగఁ గ్రొత్తరీతి ము
ద్రిణ మొనరింపఁగా బిరుదుఁ దాలిచినారలు చంద్రశేఖరా.

The poet has a high opinion of himself. At the end of each one of the four sections of the book, he has expressed about himself. See what he has to say at the end of the first canto:

ఇది వాసిరెడ్డిపయసా
ముదన్వదుదయేందుచేత నున్నతకవితా
పదవీమతిచే నన్యా
పదేశ మాంధ్రీకృతంబు ప్రాస్తావికనా.

Similar are the references at the others' ends. But such expressions about oneself are conventional in Telugu literature, and a critic would note them to assess the poet if he measured himself up to such attributives.

Vasireddi has to pull himself up, so that he runs into more abiding works of art, good as his present endeavours seem. A poet's capacity to manipulate a plot with a narrative alone would mark of him for a classical writer; and one would wish to see our bard in such fields and pastures. They are many and it is easy to tread a conventional path; they are few only that break new ground and lay new avenues. In artistic realms it is much more difficult; and when a poet succeeds in such difficult regions, only can he claim for immortality, because a poet never could die.

One should aim high, and in our poet we are just finding one who is beginning to aim high. Though contemporary literature is rich enough, qualitatively, it has yet to grow, yet to strike a form, reach out to a sensibility, and rise up to heights of real literature. In that purposeful endeavour, let our poet have his due.

It is reminiscencing to see the poet sing in Prastavikavilasa.

అఖిల విషయమ్ములను లోలుఁడయ్యు వీడఁ
డాత్మబోధామృతము రుచు లాత్మవిదుఁడు
వాద్యలయతాళసంగీతవశ్యుఁడయ్యు
మాళితటఘటరతి యేమరునె నటుఁడు ?

Before I close, I would say a little more. What I have exampled above is on the basis of the touch-stone method of Mathew Arnold, a method of verification of literary beauties and excellences.

I have avoided drawing conclusions, deliberately leaving to the reader to surmise, I would just conclude by bringing to the reader's mind what Arnold said of Goethe "physician of the iron-age, who with his hand on the pulse of civilisation is able to say – those ailest here and here;" and we need such literary physicians to cure and exalt us.

Tenali,
15-8-1957

A. Gopala Krishna Murthy,
M. A., LL. B.,

ప్రస్తావము

ఒక గ్రంథమును గుఱించి ప్రస్తావించుటకు ముందుఁ దద్గ్రంథకర్త జీవిత మునుగూర్చియుఁ దద్గ్రంథ రచనాకారణమును గూర్చియుఁ దెలిసికొన వలెనను ఉత్కంఠ సహజముగఁ గలుగును. రాజతరంగిణీ హర్షచరితాది కతిపయ గ్రంథములుదప్ప నితిహాసగ్రంథములు మనకు లేవు. ఇతిహాస రచనా సంప్రదాయమే మన భారతదేశమున లేదన్నను దోషముకాదేమో! కవికులగురువు కాళిదాసుని జీవిత చరిత్రమే మనకు లేదు. ఇది దుర దృష్టము. 'రాజతరంగిణి' యందు,

కోన్యః కాల మతిక్రాంతం
నేతుం ప్రత్యక్షతాం క్షమః
కవి ప్రజాపతీం స్త్యక్త్వా
రమ్యనిర్మాణశాలినః.

(రమ్యార్థ నిర్మాణశాలులు కవిప్రజాపతులు దప్ప గతించిన కాలమును మన కనులయెదుట వెలయింపఁగల సమర్థుఁడెవఁడు?)

అని ఇతిహాస ప్రశంస కలదు. భామినీవిలాసకర్త జగన్నాథుని జీవితవిశే షములను దెలుపు ఇతిహాసగ్రంథములు మనకులేవు. కాని యతఁడు సూత్రప్రాయముగఁ దన గ్రంథములయందుఁ దెలియఁజేసిన యంశములను బట్టియు, దేశమున బహుళప్రచారముగల కొన్ని పుక్కిటి పురాణములను బట్టియు దిజ్మాత్రముగ పాఠకులకుఁ దెలుపుట మా కర్తవ్యముగదా!

జగన్నాథుఁడు తెలుఁగుబిడ్డ. తెలుఁగు వెలుఁగుల సర్వస్వమైన గుంటూరు మండల మీతని జన్మభూమి. తండ్రి పేరుభట్టు. తల్లి లక్ష్మి. తన తండ్రి యొక్క పాండిత్యప్రభావములనుగూర్చి జగన్నాథుఁ డిట్లు వర్ణించెను.

పాషాణా దపి పీయూషం
స్యందతే యస్య లీలయా
తం వందే పేరుభట్టాఖ్యం
లక్ష్మీకాంతం మహాగురుం.

(లీలా మాత్రముననే పాషాణమునుండి అమృతమును జిందింపఁ జేయువాఁ డును, లక్ష్మియను స్త్రీకి వల్లభుండును, మహాగురువును నగు పేరుభట్టును గూర్చి నమస్కరించెదను.)

శ్రీమద్ జ్ఞానేంద్రభిక్షో రధిగతసకలబ్రహ్మవిద్యాప్రపంచః
కాణాదీ రాక్షపాదీరపి గహనగిరో యో మహేంద్రా దవేదీత్
దేవా దేవాధ్వగీష్ట స్మరహరనగరే శాసనం జైమినీయం
శేషాంకప్రాప్త శేషామలభణితి రభూ త్సర్వవిద్యాధరోయః.

(శ్రీమంతుండగు జ్ఞానేంద్ర భిక్షువు నుండి అధిగతబ్రహ్మవిద్యుఁడును, కణాదగౌతముల గహనవాణీవిలాసములకు లాస్యాంగణభూము లగు న్యాయవైశేషికములను మహేంద్ర గురువు నొద్ద నధ్యయనము చేసి నట్టియు, వారాణసీ పట్టణమున జైమినీయమగు పూర్వమీమాంసను గ్రహించినట్టియు, శేషవీరేశ్వరునొద్దఁ బాణినీయ మధీతి యొనర్చిన సర్వవిద్యాధరుఁడును)

జగన్నాథుఁడనూచానమగు విద్వత్కుటుంబములోని వాఁడు. తండ్రి యొద్దనే చదివి సకలశాస్త్రనిష్ణాతుఁడాయెను. చదువు ముగిసిన వెంటనే జీవికార్థము దక్షిణాపథమందలి తంజపురాస్థానమునఁ బ్రవేశించెను. కాని అచ్చటి సత్కారము లతనికినచ్చక వెంటనే తంజపురాస్థానమును విడిచిపెట్టిన ట్లాతని 'అశ్వధాటీ' కావ్యములోని ఈక్రింది శ్లోకము వలనఁ దెలియుచున్నది.

ఖంజాయితోధిమతి గంజాపరోపి బత సంజాయ తేత్ర ధనదః
సంజాఘటీతి గుణపుంజాయితస్య నతు గుంజామితంచ కనకం
కించాగ్రతీ జయసి కిం జానతీ స్వపిషి శించాననూపురపదే
తేజోపురేశి! నవకంజాక్షి! సాధు! తదిదం జాతు! వాకిము! శివే!

(ఇచ్చటి ధనవంతుఁడు గర్వాంధుఁడు. మధుపాయి. ఇందుఁగల గుణవంతునికి గురిగింజంత యైత్తు సరిగల బంగారముగూడ లేదు. మొరయుచున్న అందెలచే నంకితమగు చరణములుగల తల్లీ! కమలదళ విశాలాక్షీ! నీవు మేల్కొని యున్నావా! నిద్రించుచున్నావా ? కామేశ్వరీ! మేలు! మేలు! ఇదె నాయంతిమనమస్కారము ! స్వీకరింపుము! పయనమున కనుమతింపుము!)

అనంతరము జగన్నాథుఁడుత్తరభారతమున కరిగెను. జయపురాస్థానమునఁ బ్రవేశించెను. అచ్చటఁ బ్రచారమందున్న పారసీభాషా ప్రభావమును గ్రహించెను. వెంటనే పర్షియనుభాష చదివి మంచిపాండిత్య మార్జించెను. ఒకభాషలో సాహితీనిష్ణుఁడగు ప్రతిభాశాలి కన్యభాషా సాహిత్య సంపాదనమన్నఁ దృణకణప్రాయముగదా!

ఈ తరుణమం దొక మహమ్మదీయ మతాచార్యుఁడు తన పాండిత్య ప్రభావముచే నెదిరివాదము లెల్ల నపాస్తమొనర్చి తన మతప్రచారము తీవ్రముగ సాఁగించుచుండెను. మనజగన్నాథుఁడీమతాచార్యునితో వాదము చేసి ఆత్మవిద్యా ప్రాగల్భ్యమున వాని నోడించెను. గుణరసికుండగు మహమ్మదీయ మతాచార్యుఁడు పరాజయము స్వీకరించెను. దీనితో జగన్నాథుని పేరు ప్రతిష్ఠలు దేశమందెల్లెడ వ్యాపించెను. ఈ వార్త ఢిల్లీశ్వరుని చెవి సోకినది. వెంటనే జగన్నాథుని నిజాస్థానికి రప్పించుకొనెను. ఒక యున్నతపదవి ప్రసాదించెను. అప్పటినుండి జగన్నాథుఁడా యాస్థాన మం దసమాన ప్రతిష్ఠాగౌరవము లందుచుండెను. దీనికి నాఁటి ఢిల్లీశ్వరుఁడగు షాజహానుని కవితా రసజ్ఞతయే కారణము. సకలజగన్మండలీ మండనాయమానమగు తాజమహలు భవన నిర్మాణ మీ పాదుషా యొక్క శిల్పకళాలాలసత కొక విజయధ్వజమువలె నేఁటికిని ప్రకాశించుచున్నదిగదా! ఆతని పెద్దకుమారుఁడు దారాషికోహి సహృదయుఁడు. హిందూమహమ్మదీయ మతసామరస్యము కొఱకు 'సముద్ర సంగమ', మను నొక కావ్యమును సంస్కృతములో రచించిన సుకవీంద్రుఁడు. కవితారాజ్యము ముందు ధరణీరాజ్య మేపాటిదను నంత సుకవితారసలంపటుఁడు. కవితాసరస్వతీభద్రపీఠమగు నాఁటి ఢిల్లీ యాస్థానము సమస్తశాస్త్రానదీష్ణుఁడగు జగన్నాథుని పాండిత్యమున కొక నికషోపలమాయెను. పర్షియను కవితాసరస్వతి కీయాస్థాని క్రీడాభూమి. హిందీ కవిత కేకాంతమందిరము. ఉరుదుకవితారాసిక్యమునకు సర్వస్వము. సకలకళాధిదేవతకుఁ బరమార్థము. ఈ సంస్థానమందే జగన్నాథుని యౌవనమంతయుఁ గడచెను. కనుకనే,

ఢిల్లీవల్లభపాణిపల్లవతలే నీతం నవీనం వయః

అని తన భామినీవిలాసములో జగన్నాథుఁడు సగర్వముగఁ జెప్పికొనెను. ఢిల్లీశ్వర దత్తమగు పండితరాజ బిరుదము వహించి ఆస్థాన పండితులం దగ్రగణ్యుఁడయ్యెను.

సుకవితాయద్యస్తి రాజ్యేన కిమ్

అను సుభాషితము సార్థకముగా సుకవిరాజన్యులు రాజమాన్య రాజపూజితులైన కాలమది. ఈ కాలమన్నినో అట్టిదికాదు. అందులకు కేవలము విపరీతము. ప్రచారమునే కాని పాండిత్యమును గుర్తింపలేని దుష్కాలమిది. ఇందాశ్చర్య మేమియు లేదు. స్వభావ వైషమ్యులు పీఠాధిపతులైనప్పుడు కలుగునది విపరీతభావనయే కదా!

ఢిల్లీకి వచ్చునప్పటికి జగన్నాథుఁడవివాహితుఁడనియుఁ బిదప లవంగి యను నొక మహమ్మదీయకన్యను వివాహ మాడెననియు నీక్రింది శ్లోకము లాధారముగఁ గొన్నికథానికలు ప్రచారమునఁగలవు. జగన్నాథుఁడొక చలినాఁటి సమయమున ఢిల్లీశ్వరునితో భాషించుచుండ నేదో ప్రసంగ వశమున నీ క్రింది శ్లోకముఁ బఠించెనని కొందఱు చెప్పుదురు.

శీతార్తా ఇవ సంకుచంతి దివసా నైవాంబరం శర్వరీ
శీఘ్రం ముంచతి కించ సోపి హుతభుక్కోణంగతో భాస్కరః
త్వం చానంగహుతాశభాజి హృదయే సీమన్తినీనాం గతో
నాస్మాకం వసనో న వా యువతయః కుత్రిప్రజామో వయం.

(చలికి భీతపడుచున్నవో యనఁ బగళ్లు ముడుచుకొని పోవుచున్నవి. విభావరి పట్టుమని అంబరమును విడిచి పెట్టుటే లేదు. ఖరకరుఁడుఁగూడ నగ్నిదిక్కునకుఁ బోయెను. నీ వన్నలో అగ్నిగుండమువోని పీనస్తనుల హృదయ మాశ్రయించితివి. ఇఁక మా కింత వస్త్రమా లేదు. తారుణ్య వతులును లేరు. ఎందుఁ జొత్తుము?)

ఢిల్లీశ్వరునికడ జగన్నాథుఁ డింతచనవు సంపాదించెనన్న షాజహా నెంత స్నిగ్ధుఁడో రసజ్ఞు లూహింతురుగాక! పులకండము లూరించు పర్షియను రసభావములచే నార్ద్రమై యొక క్రొత్త జీవకళ సంపాదించుకొన్న ఊరుదు భాషాకవిత్వమున కెల్లరు సమ్మోహితులై అహో భాగ్యమని యూనందించు నాఁటికాలమున గీర్వాణకవితాసరస్వతి నారాధ్యదేవతగా నొకమహమ్మ దీయచక్రవర్తి యాస్థానమున నెలకొల్పిన ధీమంతుడు మనజగన్నాథుఁడు. సమపక్షపాతియయి సకలభాషాకవితల కాశ్రయమిడి పోషించిన షాజహానుని బాహుచ్ఛాయ నండగాఁగొని మన జగన్నాథుఁడు పోయిన పోక లాశ్చర్యములు. హృదయంగమములు.

ఇట్లుండ వేఱొక రాజన్యుఁడు నిజాస్థానపండితుఁడుగా నుండవలసినదని కోరుచు జగన్నాథుని కొకవార్త పంపెననియు, దానికిఁ బ్రత్యుత్తరముగా నతఁ డీ క్రింది శ్లోకము రచించి పంపెననియుఁ జెప్పుదురు.

ఢిల్లీశ్వరోవా జగదీశ్వరోవా
మనోరథాన్ పూరయితుం సమర్థః
అన్యైర్నృపాలైః పరిదీయమానం
శాకాయవా స్యాల్లవణాయ వా స్యాత్.

(నా కోరిక లీడేర్చుటకు ఢిల్లీశ్వరుఁడో లేక పరమేశ్వరుఁడో కావలయును. ఇతరరాజు లిచ్చునది కూరాకుకో ఉప్పుగల్లుకో సరిపోవును. ఇట్టి ఉదాత్తాశయములతోనున్న జగన్నాథుని వివాహాదులను గూర్చి కొన్ని కథ లీక్రిందివిధముగఁ బ్రచారమునఁ గలవు.

ఒకనాఁడు పాదుషా జగన్నాథుని తోడఁ జదరంగ మాడుచుండెను. ద్రాక్షాసవపానఘూర్ణితాంతఃకరణుఁడగు పాదుషా దాహోపశాంతికై పానీయమునఁ దెమ్మని అంతిపురి కన్యను లవంగి యను దాని నాదేశించెను. లవంగియు జలపూర్ణమగు బంగారు కలశము శిరమున ధరించి చతురాభిరామచరణవిన్యాసములతో నపాంగరోచు లాస్థాన మలంకరింప వచ్చుచుండెను. ఈ దృశ్య మవలోకించు పాదుషా యిప్పటి "లవంగి" ని వర్ణింపుమని మదిరాపరవశపేశలంబులగు వ్యగ్రోక్తులతో జగన్నాథునిఁ గోరెను. లవంగీదర్శనజనితసంతోషతరంగితాంతఃకరణుఁడగు నాతఁడాశువుగా నీక్రింది శ్లోకమునఁ బఠించెనని చెప్పుదురు.

ఇయం సుస్తనీ మస్తకన్యస్త కుంభా
కుసుంభారుణం చారు చేలం వసానా
సమస్తస్య లోకస్య చేతఃప్రవృత్తిం
గృహీత్వా ఘటే న్యస్య యాతీవ భాతి.

(కుసుమ కెంజాయ వలిపెము ధరించి మూళిపైఁ దాల్చిన బంగారు కలశము తోడి యీ కుదురు గుబ్బల లవంగి సమస్తలోకము యొక్క చిత్తప్రవృత్తిని సంగ్రహించి నిజమౌళికలశమందు నిక్షేపించుకొని పోవు దాని వలెఁ బ్రకాశించుచున్నది.)

ఈ శ్లోకార్థము విని పాదుషా పరవశుఁడాయెను. ఇచ్చవచ్చిన వరము కోరుకొమ్మని జగన్నాథున కనుమతి యొసంగెను. జగన్నాథుఁడావర మిట్లు కోరెనని చెప్పుదురు.

నయాచే గజాళిం నవా వాజిరాజిం
న విత్తేచ చిత్తం మదీయం కదాచిత్
ఇయం సుస్తనీ మస్తకన్యస్తకుంభా
లవంగీ కురంగీదృగంగీకరోతు.

(పట్టపేనుఁగుల నర్థింపను.జవనాశ్వములను గోరను. మనసులో ధనవాంఛయేమియు లేదు. మౌళిసంఘటితజలభర కలశయగు నీ వలుద గుబ్బల కురంగాక్షిని 'లవంగి' నిఁ గోరుచున్నాను.

ఈ వాక్యమును విన్నంతనే పాదుషా ఆశ్చర్యచకితుఁడాయెను. వర్ణాంతర జాత్యంతర వివాహ దీక్షా దీక్షితులుగదా మహమ్మదీయ చక్రవర్తులు. అందును పాజహాను గుణలుబ్ధుఁడు. కావునసే లవంగిని వెంటనే జగన్నాథుని ైకెవసము చేసెను. జగన్నాథుఁడు లవంగిని వివాహమాడెను. ఇట్లే పలువురు పలువిధములఁ జెప్పుదురు.

ఈ లవంగి ఒక రసపుత్రభార్యయుందుఁ బాదుషాకు జన్మించిన కన్య యని కొందరు చెప్పుదురు. అంతిపురిలోని యొక పరిచారిక కూతార్తె యని కొందఱుందురు. పాదుషా సంబంధులలోని యొక మహమ్మదీయుని తనూజయని మఱికొందఱు కథింతురు. లవంగి జగన్నాథుని యుంపుడు కత్తెయని వేఱొక కొందఱుపన్యసింతురు. ఇందలి సత్యాసత్యము లెట్లున్నను లవంగీసంగతి కొఱకై జగన్నాథుఁడు పడ్డ అవేదనలు, తహతహలును ఈ క్రింది శ్లోకములవలనఁ దెలియుచున్నవి.

యవనీ నవనీతకోమలాంగీ
శయనీయే యది లభ్యతే కదాచిత్
అవనీతల మేవ సాధు మన్యే
న వనీ మాఘువనీ విలాసహేతుఃి.

(నవనీత కోమలాంగి, యవనసుందరి యెప్పుడైన నా శయ్యాతల మింత ైకెసేయు నేనిమహేంద్రుని నందనోద్యానము విలాసహేతువని తలంపను. అవనీతలవాసమే మేలని తలంతును.) ఈ వివాహమున కాధారముగా నీక్రింది శ్లోకముఁగూడఁ గొందఱు పఠింతురు.

యవనీరమణీ విపదశ్నమనీ
నవనీతసమా కమనీయతమా
ఉహి ఊహి వచోమృత పూర్ణముఖీ
సముఖీ జగతీహ యదంకగతా.

ఇట్లే పలువురు పలుకథలు చెప్పుచుందురు. ఇట్టి చిత్తప్రవృత్తిగల జగన్నాథుఁడు లవంగిని వివాహమాడి యుండునని లోకమం దొక వదంతి కలదు. యౌవనమంతయు నీవిధముగ రాజోచితములగు భోగవిలాసములతోఁ గడపిన జగన్నాథుఁడు తనవార్ధకమందు దారాషికోహి మరణానంతరము ఢిల్లీపీఠి కాశీపట్టణమునకేగెను నచట జగన్నాథునికి మొదటి నుండియుఁ బ్రతిపక్షియై యున్న అప్పయ దీక్షితుఁడను నొక ద్రవిడ పండి

తుఁడిదే సమయమని లవంగి వివాహ మొక సాకుగాఁగొని దుష్ప్రచా
రము చేయుచు నైహి కానంద వంచితులై జీవనవిలాసవైహాసికులను
కొందఱు మూఢాచారుల నొక ప్రోవుగాఁ జేర్చి జగన్నాథునిపై దండె
త్తించి, యాతనిఁ గులమునుండి వెలివేయించెననియు, యాజగన్నాథుఁడ
చటినుండి మధురాపురి కరిగి చరితార్థజీవుఁడై యసువులు వాసెననియుఁ
జెప్పుదురు. ఎవరే ట్లనుకొన్నను జగన్నాథుని ఆశయము లుదాత్తములు.
తెలుఁగువారికి ఆదర్శములు. దేశముగాని దేశమున కేఁగుగాక! అందే నివ
సించుఁగాక! నేను తెలుఁగువాఁడ నని చెప్పికొనుట జగన్నాథుని కొక
గర్వకారణము. ఆభిజాత్య గర్వ మితనికి మెండు. ఎవ్వరికంటెను దాను
విద్వాధికుఁడనను అహంకారము గలవాఁడు. ఎంతవాఁడైనను సుకవితా
మూర్ఛిన యెడల నేను తలవంచి ప్రమొక్కబోనన్న ప్రతిజ్ఞ పలికిన కవి
రాజు. ప్రతివాది భయంకరుఁడై, ఆసేతుశీతాచల మెదురు లేక విహ
రించెనని యాతని ప్రాణాభరణ కావ్యములోని యీక్రింది శ్లోకము
తెలుపుచున్నది,

తైలింగాన్వయ మంగళాలయ మహాలక్ష్మీదయాలాలితః
శ్రీమత్వేరమభట్టసూను రనిశం విద్వల్లలాటంతపః
సంతుష్టః కమతాధిపస్య కవితా మాకర్ణ్య తద్వర్ణనం
శ్రీమత్పండితరాజ పండిత జగన్నాథోవ్యధాసీ దిదం

(నేను తెలుఁగు వాఁడను. లక్ష్మీకృపా లాలితుఁడను. శ్రీమంతుఁడగు
పేరు భట్టారకుని తనయుఁడను. విద్వల్లలాటంతపుఁడను. పండితరాజ
బిరుదాంకుఁడను. కామయాపాధీశ్వరుని కవిత్వ మాలించి సంతుష్టి చెంది
ఆతని గుణములు వర్ణించుచు నే నీకావ్యము రచించితిని)

నేఁడు కొందరు జగన్నాథు నహంకారి యందురు. అందురుగాక!
ఆతని యహంకార మన్వర్థము. సారభూతము. ఆతని సాహితీశాస్త్ర
వ్యాయామ మతిలోకము. రసగంగాధరములోని క్రింది శ్లోకమే దీనికిఁ
బ్రమాణము.

నిమగ్నేన శ్లోకైర్మ్ననజలధే రంత రుదరం
మయోన్మీతో లోకే లలితరసగంగాధరమణిః
హార స్నంతర్ధ్వాంతం హృదయ మధిరూఢో గుణవత
మలంకారాన్ సర్వా నపి గళిత గర్వాన్ రచయత

(మనసధ్యానమను మహా జలరాశి యొక్క అంత రుదరమున మునిగి యశేష క్లేశముల కోర్చి లలిత లలితమైన రసగంగాధరమణిని వెలికిఁ దెచ్చితిని. ఈమణి అంతర్నిహితమగు ఘనాంధకారమును హరించుచు, గుణవంతుల హృదయ మధిష్ఠించి సర్వాలంకారముల గర్వమును డుల్చుఁగాక!

రసజ్ఞపాఠకులారా! చూచితిరా! మన జగన్నాథుని సాహితీ శాస్త్ర పరిశ్రమము! కనుకనే సమానులయం దుత్తమశ్లోకుఁడై, అమరజీవియై యున్నాఁడు. గీర్వాణ భాషాకవులం దంతముఁ డయ్యు నాద్యులను మించి వెలుఁగుచున్నాడు. తన రసగంగాధరమును సకలాలంకార శాస్త్రములకును అధికారికమైన చరమ శాస్త్ర గ్రంథముగా సర్వతోముఖ పాండితీ నిక్షేపభూమిగా నవతరింపఁ జేయుటకుఁ బ్రతినఁ బూని అందులకు వలయు దృష్టాంతశ్లోకములు అచుంబితములుగా నుండవలెనన్న దీక్షతో రచించిన ముక్తకముల సంపుటియే యీ భామినీ విలాసము. ఈ విషయమై జగన్నాథుఁడే,

నిర్మాయ నూతన ముదాహరణానురూపం
కావ్యం మ యాత్ర నిహితం న పరస్య కించిత్
కిం సేవ్యతే సుమనసాం మనసాపి గంధః
కస్తూరికాజననశక్తిమతా మృగేణ.

(ఉదాహరణానురూపమగు నూతన కావ్యమును నేను రచించియుంచితిని. ఇతరునియది కొంచెమైనను లేదు. కస్తూరిని బుట్టించు శక్తిగల మృగము మనసాగూడ సుమనో గంధము సేవించునా?)

అని నిజ కవితా దర్పమును వెల్లడించెను. కవితా వధూ విభ్రమవిలాసములం బోని ముక్తకములు రచించెను. ఒక్కొక్కముక్తక మొక్కొక కావ్యమనిగదా అభిజనోక్తి. ఈ ముక్తకముల సంపుటికి భామినీవిలాసము అని నామకరణముచేసెను. భామినుల హావభావవిలాసము లెట్లో యీ కావ్యమందలి వ్యంగ్యధ్వని చమత్కారము లట్లే పరహృదయముల నాకర్షించునని కవిహృదయము. కనుక నీనామ మన్వర్థము.

సంక్షీకరణము:— జగన్నాథుని చరిత్రాత్మక జీవితమును, నాతని కావ్య తారీతులును నన్నీ భామినీవిలాసాంక్షీకరణమునకు ఉత్సాహపఱచి వ్యంగ్యధ్వని ప్రధానమై, ప్రసన్నశయ్యా సనాథమగు జగన్నాథుని యాంక్షీకరించుట యన్న సులభమైన కార్యముకాదు. కాని హృదంతరంగితమగు ఉత్సాహమే నన్నీయాంక్షీకృతికిఁ బురికొల్పినది.

ఈ కావ్యవస్తు వెంత ప్రాచీనమో అంతనూతనము. నిత్యము జూచు చున్నను ప్రభాతభానూదయచ్ఛాయలు, సంధ్యారుణ కాంతి పుంజములు గగ నాంగణ పరిష్కారములై, చిత్రమాంజిష్ఠము లగు దివ్యశోభలు వెలార్చు మనకు నిత్యనూతనములై కనిపించును. ఈకావ్యమందలి విషయములుగూడ నిత్యానుభూత జీవిత వృత్తాంతములయ్యును, విన్యాస ధన్యములై నిత్యనూతనములుగ నుండును.

ప్రకృతిదత్తమైన ప్రపంచ ప్రజాహృదయ మందనంత కాలము నుండియు నిరంతర సంచారక్రమముతో బ్రతిఫలించు భావసంపదను గ్రహించి సుకవులైనవారు తమ రచనాకౌశలమున నూత్ననూత్నముగ నుండునట్లు రమ్యకావ్యములు సృష్టించెదరు.

భావములు ప్రజల సొత్తు. భాషయు వారిదే. ఒక్క గ్రథనకౌశలము మాత్రము సుకవుల సొమ్ము. ఈ విషయమై విశ్వవిఖ్యాత కవిచంద్రుడును, విమర్శకా గ్రణియు నగు గెటే యను జర్మనువిద్వాంసుడేమను చున్నాడో చూడుడు!

People are always talking about originality, but what do they mean? As soon as we are born the world begins to work upon us, and goes on to the end. And, after all, what can we call our own, except energy, strength and will? If I could give an account of all that I owe to my great predecessors and contemporaries, there would be but a small balance in my favour.

—Goethe.

చాలకాలము క్రిందటనే నే నీ భామినీవిలాస మాంధ్రీకరించి శుద్ధ ప్రతి కూడ సిద్ధపఱచుకొంటిని. కష్టించి రచించుకొన్న ఆ ప్రతి సర్వమును దురదృష్ట వశమునఁ బోఁగొట్టు కొంటిని. ఈ వేదన తీఱరానిది. హృదయైక వేద్యము. ఏదియేనొక ప్రసక్తి కల్పించుకొని ప్రతివాని కడఁ జదివి వినిపించు అలవాటు లేని నాకు, నాఁటి ప్రతిలోని పద్యము లెక్కడనో గాని లభింపలేదు. దాదాపు సర్వమును మఱల రచించు కొన వలసినచ్చినది.

ఈ భామినీవిలాస మూల మనేకులు ముద్రించిరి. ఒకదానిలోఁ గల శ్లోకము లింకొక దానిలో లేనివి కొన్ని మూలములు నాకు లభించినవి. వానిలో నాకు నచ్చిన శ్లోకము లనువదించితిని. ప్రాస్తావికవిలాసములోఁ

బ్రతిష్ఠమ లవఁబడు కొన్ని శ్లోకములుఁ గూడ నాంధ్రీకరించి యీ సంపుటి యందుఁ జేర్చితిని. ఇదివరకే పలువు రాంధ్రీకరించిన దానిని మఱల మీ రాంధ్రీకరించుటలో గుణ మేమైనఁ గలదా అని ప్రశ్నించు వారికి సహృదయులగు రసజ్ఞుల హృదయమే ప్రమాణము. ఒకే విషయమును గూర్చి పలువురు రచించుట దోషముగాదు. ఇదానీంతనపౌరాతన్యపుఁ బ్రసక్తి యిందుండదుకూడ.

పురాణమిత్యేవ న సాధు సర్వం
న చాపి కావ్యం నవ మి త్యవద్యం
సంతః పరీ క్ష్యాన్యతర ద్భజంతే
మూఢః పరప్రత్యయనేయబుద్ధిః.

అని కవికులగురువు కాళిదాసు చెప్పుచున్నాడు. మన జగన్నాథుఁడు రసగంగాధరము రచించు సందర్భములోఁగూడ నిట్టి ప్రశ్నయే కలిగి, యట్లు ప్రశ్నించువారి కాతఁడీ క్రిందిరీతి సమాధాన మొసఁగెను.

పరిష్కుర్వన్నుర్వ్యాం సహృదయధురీణాః కతిపయే
తథాపి క్లేశో మే కథమపి గతార్థో న భవితా
తిమిరాంద్రా స్సంక్షోభం విదధతు పయోధేః పున రిమే
కిమేతే నాయాసో భవతి విఫలో మందరగిరేః.

కనుక ఒకే విషయమును గూర్చి యెందఱు రచించినను దోషములేదు. గ్రథనకౌశలమున్నవారి రచనలు నిత్యనూతనములై చిరకాలముబ్రతుకును. గుణపక్షపాతులగు రసజ్ఞులీ నా కావ్యమందలి గుణమునే గ్రహింతురుగాక!

ఒకటి రెండు మాటలతో నీ ప్రస్తావము ముగించెదను.

ఈ కావ్యమును మొదట నే నాంధ్రీకరించు చున్న సమయమం దొక కార్యవశమున నేను విశాఖపట్టణమున కేఁగితిని. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి గారి దర్శనమునకు వెళ్ళితిని. ప్రసంగవశమున వారి కిందలి పద్యములు కొన్ని చదివి వినిపించితిని. సుకవితామార్మికులగు రెడ్డిగారు ఆనందకందళిత మగు మందహాసముతో కరచాలన మొనర్చి 'ఈ కావ్యమునకుఁ బీఠిక నేను వ్రాసెదను. విశ్వవిద్యాలయములోఁ బఠనీయ గ్రంథముగాఁ గూడఁ బెట్టించెదను. త్వరలో పూర్తిచేసి పంపవలసినదిగాఁ' గోరిరి. కాని దురదృష్టవశమున నేనట్లు చేయ లేక పోయితిని.

రెడ్డిగా రిప్పుడు స్వర్గీయులు. వారి పీఠికా భాగ్య ప్రాప్తి మా కావ్య మునకు లేదు. కాని సహృదయ ధురీణులు శ్రీ అవుల గోపాల కృష్ణమూర్తి గా రీకృతికిఁ 'బరిచయము' వ్రాసినందున ఆ కొఱత తీటినట్లు భావించు చున్నాము.

జీవితాంతమువఱకు మఱపురానిది, సహృదయుల గుండెలు కరగించునది, ఒక్కమాటకలదు. సత్యహరిశ్చంద్రీయరామాయణాది బహు మహా గ్రంథకర్తలు, కవితాకళానిధులు, విశేషించి మా కాప్తులు బ్రహ్మశ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు మద్రాసులో మరణ శయ్యపై నుండిరి. వారిక్షేమ మడుగుటకు నేను మద్రాసువెళ్లి వారిని దర్శించితిని. నన్నుఁ జూచుటతోడనే ప్రాణములు లేచివచ్చినట్లు లేచికూర్చొని "నేనుబ్రతికి యుండఁగా నీ కావ్యము అచ్చు వేయించవుగదా!" అని బొట బొటఁ గన్నీరుగార్చుచు మఱల శయ్యపై నొఱఁగిరి. ఈదృశ్యము తలఁపునకు వచ్చిన నేఁటికిని హృదయము జలదరించుచుండును. ఓహో! కవితా సరస్వతీ! ఏమి! నీ ప్రభావము! ఇంత లింతలుగ హృన్మర్మములను ఛేదించి వైచు మరణవేదనయందుఁగూడ సుకవీంద్రుల వదనాంగణమున నీ విలాస లాస్యము భాసించుచుండును గదా!

వడ్లమూఁడి
తెనాలి.

వాసిరెడ్డి వేంకటసుబ్బయ్య
గ్రంథకర్త

మనమాడు మాటలే మన
మనుకొను భావములె క్రొత్తలగునటు కూర్చ్వం
బనితనమున విశ్వజగ
జ్జనులను వలపించు హృదయశౌణికులు కవుల్.

— వాసిరెడ్డి

భామినీవిలాసము

ప్రాస్తావికవిలాసము

తే. మాధురులకెల్ల నెల్ల వాఙ్మయ పయోధి
మథనమునఁ జేసి పొడమిన మామకీన
సుకవితామృత మతిలోక సుఖకరంబు
లోకు లెల్లరు దీనిఁ గ్రోలుదురు గాక.

చ. కరులు మ దాంబు కశ్మలిత గండము లుండు దిగంతమందు లోఁ
గరిణులఁ గన్న జాలియగుఁ గఱ్ఱకుఁ గావుగదా సమానముల్
హరిణము లిట్టిచో నిజ సమగ్ర మహోగ్ర నఖాగ్ర పాండితీ
భరము మృగాధిపుం డెవనిపైఁ బ్రకటించు నిఁకఁ జగమ్మునఁ.

చ. దళ దరవింద బృంద గళితం బగు పుప్పొడి కల్మి సౌరభో
జ్వల మగు మానసాంబువున జవ్వనమెల్ల గ్రమించినట్టి యం
చల యెకివీఁడు నేఁ డెటుల సంచరణం బొనరించుఁ జెప్పుమా
చల దురు దర్దుర ప్రకర సంకుల దూషిత పల్వలంబునఁ.

క. విధివశత వచ్చె నిచటికి
మధుకరు నెగ్గాడఁ బోకుమా కుటజంబా
మధుర మధు ద్రవ ధారా
నిధులకు మాన్యుం డితండు నెత్తమ్ములకుఁ.

చ. తొలిదెసఁ జూడ నేఁకటను దూలెడు చూపులతోఁ జకోరముల్
కలువలు వీడ మానమును గాముఁడు కార్ముక మెక్కువెట్టఁగా
నిలువడితోడి మానినుల యాలువు దప్పుల కేఁగఁ జూడఁగా
నలువ కిటుల్ ఘటింపఁదగునా విధుమీఁద ఘనాఘనార్భటుల్.

క. కడు నీచ మైతి నే నని
యడలకు కూపంబ యెన్నఁ డైన సరసమా
యెడఁద గల దన్న వాసిక
గడిదేఱితి గాదె పర గుణ గ్రహణమునన్.

ఉ. వేసవి మండుచెండలఁ దపించుచు నేనిటు లింకఁ దప్పిక
వేసటగొన్న పాంథులకు నిల్వర మిం దెవరక్ మనోవ్యథ
గాసిలుటం దనూకృశత గాంచిన మార్గసరస్సు జీవనం
బే సుకృతంబు సార్థక మిసీ జలరాసుల జీవ మేటికిక్.

క. అరవిందమ స్వేచ్ఛగ నీ
మరంద మళు లాని గానమధురిమ సూపక్
దొరకొనుఁ గా కెల్లెడ నీ
పరిమళమును జల్ల వలఁతి పవమానుఁ డెకా.

చ. ఖరకరుఁ డేచి నిప్పుకలు గ్రక్కెడు వేసవిఁ దోఁటకాపరీ
కరుణను నీవు దోసెఁడుదకం బిడఁ గల్గిన నాఁటిపుష్టి యీ
తరున కొసంగఁ జాలదు గదా జడివానల విశ్వమంతయుం
బరిపరి ముంచితేల్చఁగల వార్షక మైన ఘనాఘనంబునున్.

క. ఎందాఁక నెదో రసాల
మ్మిందిందిర కంద మగుచు నిగురిదుఁ బికమా
యందాఁకఁ గాన నాంతర
మంద కడపు విరస వాస రానీకమ్మా.

క. వెలి కసివాదఱి గతిఁ ద్రాఁ
చుల పోలికఁ గ్రూర భంగిఁ జూపట్టియు లో
పల సాఁపుఁ ద్రాక్షఁపుఁ ఫల
కుల దీపుఁ గురువు లుంద్రు కొందఱు జగతిక్.

చ. సతము స్రవించు నీ మధువు సర్వము ద్రావుచు నీ దరిక్ మధు
వ్రతము లెదో విలాసముగఁ బాడును గాక దళత్పయోజమా
హితుఁడగు బాంధవుం డనఁగ నెక్కటి గంధవహుండె చుమ్మ్ తాఁ
బ్రతిఫల మేది నల్గడలఁ బర్వఁగఁ జేయు భవత్సుగంధమ్ుక్.

క. పరిభూత పరిమళాంతర
చరిత మ్మగు సుర తరు ప్రసవమునఁ దొలుతం
జరణం బిడియును బుష్పాం
తర మరుగం గోరవేని ధన్యాత్మ వఖీ.

చ. అళులివి నిన్ను మొగ్గ దొడుటాది భజించుచుఁ ద్వత్ఫలాళిక్ిక్
వెలుపలనే చరించినను వీనిని జూడవుఁ బల్కరింపవ్ుక్
ఫలముల గర్భమందె చొరబడ్డవి పుర్వులు కన్నుగప్పి ఛీ
కలదె పరాప్తైక రసికత్వము నీకు రసాలభూజమా.

క. ఎన్నిగుణము లున్నను నే
పన్నగుల కతాన సుజనవంద్యత నీకుక్
సున్నయ్యె వానిక్ మను
తన్నా చందనమ నీ మహత్త్వమందుక్.

క. ఫల కుసుమ దళ రమా సం
కలనం బెన్నఁడును లేదు కంటక ము లయో
నిలువెల్ల నుండు ని న్నే
ఫలార్థినై చేరువాఁడ బర్బర చెపుమా.

క. దరి కరుదెంచిన యీ మధు
కరుఁ బఱచకు మెపుడుఁగూడఁ గలభమ వీనిఁ
శిరసావహించుకొనుఁ గరి
వరేణ్యములు దాన వారి భర సుందరముల్.

క. సుర వనికా సుమ పరిమళ
పరాయణతఁ గోర్కు లెల్ల ఫలియించిన బం
భరునకుఁ దలంపఁ బుష్పాం
తర సేవాసక్త బుద్ధి నగుఁబాటేకా.

మ. ఇలఁ జెప్పెనను లేదు మాలిమతి వోయెం గావిరుల్ గ్రమ్మె ది
గ్వలయం బుద్ధతవాత్య నెండ సహాయింపఁ రాని దిట్లే మరు
స్థలి నీసంపఁగిమొక్క సర్వ మొకటై చంపం దలంపఁ సుధం
జిలుకం దా నెటనుండియో విధి వెలార్చెఁ నిన్ను ధారాధరా.

క. సారఘురిం జేరెడు నిను
వారింపఁగఁ బోము గాని వర్షానది నీ
నీరస తరంగ లీలల
నేరుపు దానికడఁ దగదు నిగిడింపంగాఁ.

క. సకలాటవి గాలించె వె
దకి వెదకి రసాల చూచెఁ దరు లన్నియు నిం
తకుఁ దేఁటి చూడలే దీ
సకల జగమ్మందు నీకు సమ మగు దానిఁ.

క. అళివోలె నీతఁడును బరి
మళ లుబ్ధయి చేరె ననుచు మదిఁ దలఁపకు మీ
యెలగాలిఁ బరహితార్థమె
నళినీ యిటు దిగియె యాచనకు ఘనుఁడయ్యెఁ.

మ. మొదలా స్థూలము పాదు గట్టిది దృఢవ్యూఢంబు శాఖాళి నీ
సదనం బేరికిఁ జేరరాని గిరి యే జంకుండుఁ గానీ యొకం
డెద నాధి జ్వర మేర్చు నిర్ఘృణ శిఖా నృత్త ప్రతాపుండు నిఁ
దుదముట్టించు దవాగ్ని ఘుస్మరుఁడటంచుఁ భూరు హాహాత్తంసమా.

చ. ఖరకరు వేఁడివెల్లులఁ బొకాలియు దీర్ఘము లైన గ్రీష్మ వా
సరముల నెట్టెటో కడపెఁ జాతక మాత్మ నినుం దలంచుచుఁ
దరిసెన మెట్టకేఁ జలద దైవ వశమ్మున నీవొసంగియుం
గరకరి దాని నిప్డుఁ గరకాహతి సేసి యనుగ్రహింతువే.

క. హితమగు నిర్గుణతయె యం
చిత గుణ గౌరవము కల్మి ఛీ యేమిటి కి
ట్లితర తరు లెల్ల సుఖ సం
గతి బ్రదుకఁగఁ జందనములె ఖండితము లగున్.

క. పుయిలోట ప్రతిఫ లాపే
క్షయు స్నేహముఁ బ్రేమమేనిఁ గన మైన జగ
త్త్రయ ఘోర తాపమంతయు
నయారె మాయించు నీ మహాత్ముఁడు ఘనుఁడౌ.

క. తరులెల్లఁ దఱచి చూచెం
బర భృతముల నడిగి వినియె మాకందము యెం
దరిగిన నీకుంజాలిన
తరు వీలోకమునఁ దుమ్మెదకు దొరకదుగా.

క. తరు కుల సుష మాపహరణ
పరాయణం బఖిల జంతు బాధా కర మే
మరసితి విట హిమరాసుల
నెటఁగి యెటఁగియే భరింతు హిమవన్నగమా.

ఉ. హరి మదాంబు సంభ్రమ విహార మధువ్రతముల్ కరుల్ భయం
బూరెడు చూపులన్ నిలువనోప వెటం దెలి ముత్తియంబు లే
దారిని దొర్లుచుండు హరి దైవగతిం బరమేగ దద్దరీ
ద్వారతలంబునన్ శివశివా యిపు డుప్పతిలెన్ శివారుతుల్.

క. కరికుల విరోధి హరి జా
ఠరాగ్ని తన్నెంత పుట పుటన కాల్చెనయ్య
బరిమార్చునె భయ శంకలు
దొఱఁగి తనుం జేరు లేడి తుటుముల నెందున్.

తే. పొగరు కనుగప్పి యిటుఁ గృష్ణమృగమ లేళ్లి
నడుమ నిక్కాన నాడుచున్నావ యేమి
దళిత కరి కుంభ గళిత ముక్తా మయంబు
హరి విహార స్థలంబిది యరసి బ్రదుకు.

చ. ప్రతి విక చామర ద్రుమము పాక విరోధి వనమ్మునన్ మధు
వ్రతుఁ డితఁ డాది మూరుకొన వాడినపూవులె మూరుకొండ్రు దే
వతలును వాఁడె కాలగతి వల్ల మరందము వేఁడ లోభివై
మతకము పన్నెదేఁ గమలమా యెటులుండును నీవ చెప్పుమా.

క. కనుమోడ్చి లీలగా యే
మని కునికెదు నిద్ర యిప్పుడా కరివర తీ
రనిపగ గలిగెను హరితో
మునుముం దిక ముదిరి చావె మూఁడును నీకున్.

క. రతనము లివేల యభ్రా
యిత మీ తనువేల పథికు లేఁకరిలి త్వ దా
గతులయినఁ బుట్టదుగదా
సుతరా మొక మంచినీటి చుక్కయు నబ్ధీ.

ఉ. మావికపాయ మంకురము మాత్ర భుజించి రసజ్ఞ కోకిల
మ్మావికి మెచ్చిత ద్యశము నెల్లెడఁ జాటుఁ దదీయ మాధురిం
ద్రావు నళుల్ ముఖస్తుతి పరాయణ మాత్రము లీ ద్విజాతులం
దేవిధి మంచిచెడ్డలు గ్రహింపఁగఁ జాలు వివేక ముండెడిక్.

క. కలఁడే నీ పరిపాటిక్
మలయజమా తెలిసికొన సమర్థుఁడు నిన్నుక్
నలిగులి నూరిన వారికె
బలకరముగఁ బిండివయ్యఁ బరిమళ మీవే.

ఉ. ఇంతటి జీవనస్థితి వహించిన కాలమునందె దప్పిక
గొంతుక లెండు వారి దగ గుప్పున నార్పవ యేని గ్రీష్మ వే
ళాంతమునక్ సరోవరమ యర్కుని తీవ్ర క రాగ్ని జీవనం
బంతయుఁబోయి యేరి దగ నార్తువయో కృశియించి చూడుమా.

క. కినుక వహింపవు గద నే
ననియెద నొక మాట నిను మహాత్మాఁడ వయ్యుక్
వనధీ నీ కడనే కొను
ఘనుఁడితఁ డిడు జలముగూడఁ గాదనవుగదా.

క. నీ వలవింధ్యం బుట్టిన
పావనమగు నదివి లెస్సఁ బరికింపు మెదక్
నీ వెండిపోవుటయె మే
లీ వీధుల ముటికి నీర్గ్రహించుట కంటెక్.

తే. ఈమహాటవి నేకాకి వీవు పికమ
యిట్టులే బ్రతుకుము కంత మెత్తఁబోక
పాపమతులయ్యఁ దమజాతి పక్షి యనుచు
గాసివెట్టక యుండు నీ కాకిమూఁక.

క. తుందిల మరంద లస దర
విందమ్మ్మిన దినము లట్లు వెడలించిన యిం
దిందిర మిప్పుడు కుటజము
నం దేగతి గడుపు వాస రావసరమ్మ్మిల్.

క. ఎఱుకకుఁ గాని బకమ్మ్మిలు
పఱచెనె యని యెడఁదఁ గించపడకు కమలినీ
చిరజీవులు గాత మళుల్
పరిణత మధు రస వివేక పండిత మాళుల్.

ఉ. మొక్కలనెల్ల నొక్కగతిఁ బ్రోవఁగఁజూచెనె కాని మాలి దా
నెక్కుడు చూపఁ డక్కటిక మీ వకుళమ్మ్మును సాక నైన నీ
మొక్క క్రమమ్మ్మగా నెదిగి పూవులు పూచి పరీమళించుచుఁ
దిక్కులఁ దేంట్లగీతికలు దీటుకొనఁ రహియించె నెంతయుఁ.

క. మలయజమా యెవ్వరి వా
క్కులకందును నీదు మహిమ ఘోరవిషమ్మ్మిఁ
వెలిగ్రక్కు త్రాఁచులను బరి
మళపు సముద్గారములను మనిచెద వోహాహా.

క. ఓ రాజహంస నీవే
నీరక్షీర ప్రకార నిర్ణయమున జం
పూరక నడుపఁ గులవ్రత
మేరీ పాలించువార లిఁక నీ జగతిఁ.

క. కొలఁకా నీ వింకినయెడఁ
బులుఁగులు దివికరుగు భృంగములు మూమిడి మొ
గ్గల మూఁగు నేమగునో యిఁక
దెలియదు మీనంబు దీన దీనం బకటా.

మ. వరుస నీడలుఁ బుష్పముల్ మధురముల్ పండ్లిచ్చి మార్గశ్రమా
తురులం దృప్తి యొనర్చు నీతరు కు లేండ్రుం డం చట్ట జేరె నే
మెఱుఁగుక వాఁడు తదీయ కోటర పుటీ హేరాళ హాలాహల
స్ఫుర దుత్తాల ఫణా కఠోర నటనా శూర్ప ఫణి గ్రామణిన్.

క. సకలోర్వి మానవంతం
బొక చాతక మే కదా యొహోయని చిరజీ
వికయవ్రత మడుగుచో నొక
సకల సు రాధ్యక్షు నడుగుఁ జచ్చును గాదే.

క. కరి కుంభ దళన గళ దురు
తర ము క్తాస్తరణ ధరణి తల మగు హరి యె
క్కరణి హరిణముల దరిఁ దన
పరాక్రమము గూర్చి విన్నపము చేసికొనున.

చ. మును ననకారు కాలమునఁ బువ్వుల గుత్తుల మంజు గుంజిత
స్వనముల బంభరుండ పెనుబండువు లీ వటు చేసికొన్న యీ
తను సహకార శాఖి యిటు దైవగతిం గృశియింపఁ దొంటి నీ
వినయము చూపవేనిఁ బృథివి భవదన్యుఁడు నీచుఁడుండునే.

క. జగదభ్యుదయ గుణోదయు
లగు విద్వాంసుల రుషయును నతిరమణీయం
బగు జన మోహన పరిమళ
మగు కాశ్మీరము కటుతయు నతిరమ్యమె కా.

క. గురువుల పరు షాక్షర వా
క్తిరస్కృతులు వడయు నరులె తేజో మహిమం
బొరయుచు నుందురు సానల
నటుగని రతనమ్ము లెక్కనా నృపుల తలల్.

క. జలద గభీరములగు నుఱు
ములఁ నాఁగుము మదగజేంద్రమో యను భ్రాంతిఁ
నెలనిండిన నా చూలు
చ్చలించుచుఁ గలంచుచుండె జఠరం బెల్లఁ.

మ. అమరానీకము ముందటన్ నిజ భుజా హంకార హుంకారపుం
గ్రమ మగ్గించి పురారి మార్కొని శరారంభం బొనర్చెఁ మరుం
డమరావ త్యమృ తానినా నయన చం ద్రాలోక శంకా శరీ
రము ఫా లానల భస్మసా త్కృతికి నర్హాంబయ్యె నువ్వెత్తుగఁ.

క. ఖలు సత్కరించు నాతఁడు
జలములఁ దన వ్రాలు వ్రాయ సాగెను గగన
స్థలిఁ గాపురమ్ము పెట్టెను
సలిలమున సమీరుఁ దడుప సన్నాహించెఁ.

క. మృతు జీవితరతి యసతికిఁ
బతిపయిఁ బ్రీతియును లుబ్ధువాదాన్యత దు
ర్మతి మైత్రి చిలువ తాలిమి
గతయుగముల సృష్టియందుఁ గన్నడ వెందుఁ.

తే. అనపరాధుల ప్రాణమ్ము లాహరింపఁ
ద్రాఁచుఁబాములకన్న మేధావు లరుదు
సుమతి హిత కార్యములకు విఘ్నము లొనర్ప
ఖలులకంటెఁ గుశాగ్ర బుద్ధులును లేరు.

ఉ. బీదలు దీను లౌ రయితుబిడ్డల యెండిన పైరు లెల్లనుం
గాదని కట్టిపెట్టెదవు ఘర్మాధర సంతతి కీగి యెల్ల నీ
వాదట నంత కున్నతము నౌ పద మందిన దుర్మదాంధపుం
జోదువుగాదె తెల్లముగఁ జూపితి నీ యవివేక మంబుదా.

క. జ్ఞానమయదీపమున కు
గ్రానిల మానందమృగచయమునకుఁ గార్చి
చ్చేనికపతి నడవడి యను
ప్రానుల పాలిటికి ఖలసమాగమ మరయ్ఞ.

చ. సలలిత హేమపంకజ రజ స్సురభీకృత దేవతానదీ
చల దురు వీచిడోలికల సౌఖ్యముగా మనుచుండు రాజహం
స లిపుడు భైవయోగమున శైవల జాల జటాల పంకగం
ధిలమగు నీటికే యకట దిక్కటి యీ గతి దేవురించెడిఞ.

క. సాదులకు జరగు హితము
బూదియొనర్పంగ ఖలులు బుద్ధిమదీశుల్
బీదలగు నిరపరాధుల
గాదిలి ప్రాణములు దీయఁ గఱుదులవారల్.

మ. అయయో యేమిఫలాశతో గుణగణం బార్జింప యత్నించెదో
నయబుద్ధీ యిది యాత్మసంస్కృతి కనఞ నా మాట పథ్యమ్ము వి
న్నయదంబుల్ హృదయంగమంబు లని నీ వాశించు నీ భావసం
చయమేకా కలికిం గళేబరము నోమఞ సాయమా రేవగల్.

క. ఘనకార్యము చేసితి వ
త్యనుపమమగు యశముగూడ నార్జించితి వే
మనునంతదనుక నీకో
యనుఁగుసఖా యొసఁగుచుందు నాశ్వతముల్.

చ. అమలసరస్సునఞ జనన మర్కునిహస్తమునఞ వికాసముఞ
రమకు విలాసగేహ మమరావతివాసులు మెచ్చు తావు ల
న్యములగు సద్గుణంబుల నుదార విఁ కిప్డు ద్విజావతంస హం
సము వలతేని యంబుజమ సన్నుతికెక్కెద వింతకంటెనుఞ.

క. నడికినిశఁ బుట్టియును జెవి
దడవు నెదో గర్జ వినుచుఁ దల్లియొడి నొడల్
ముడుఁచుకొని సింహశిశు వె
ప్పు డెప్పుడని పొంచియుండెఁ బోయి పయిఁబడ్డ.

మ. పటు బాహా యుగ మండలీ కృత ధను ష్పాతంపత న్మార్గణ
చ్ఛట విచ్ఛిన్న విపక్షమండలు నిరు సంగ్రామభూమిం గనఁ
నట దుత్తాల మహోగ్ర గాండివ చల న్నానా శర జ్వాలికా
పటలీ తాండవ దగ్ధ ఖాండవు నెదఁ భావింతు నప్పాండవ్ర.

క. సకల పరీమళములకును
మకుటము నా పరిమళమని మదమూనకు దా
నికతాననె గిరిగుహల బ్ర
దుకు నీ జనకునికి మూఁడదో కస్తూరీ.

చ. ఎడఁగల ప్రేమతోఁ గరిణు లెత్తిన చేతులు చాఁచి నీయొడల్
తడుముచునుండ లీలగ మదావళమా చెఱలాడు కొండలం
బడి ప్రవహించు నిర్ఝరుల వారి మునుంగు సరోజరాజి సా
పడు మిఁక నంతెకాని మృగవల్లభు డీకొను బుద్ధి మానుమా.

క. సరసులను దూదిరాసుల
పరిపాలనమునకుఁ గుమతి వైశ్వానరుఁడొ
పరదుఃఖానలశాంతికి
మరుత్తు ఖలు డతనిఁ దెలుప మాటలు గలవే.

క. శమశీతలతకు ననలము
విమలయశో గంధమునకు వెల్లుల్లి కృపా
సుమములకును గగనం బు
త్తమజనకంటకుఁడు ఖలవతంసుం డుండ్ర.

చ. ననుమధుపాయి వీఁడిటు లనాదృతి చేసె నటంచు సంపఁగీ
మనమునఁ గుందకమ్మ కొఅమాలిన జంతు వి దేమిలెక్క సం
జనిత వినీల నూతన ఘనాఘన మోహనమైన వామ లో
చనల మసార మేచక కచ ప్రచయమ్మునకున్ జయంబగున్.

తే. మలినుఁడ వటంచు రాగము మానలేదు
వదరుఁబోతని నగుమోము వదల లేదు
తిరుగుఁబోతని రసికత పరిహరింప
దేమని సరోజినిఁ ద్యజింతు వీవు మధుప.

చ. హరిహయు వీడునందు మును పాగతి సుందర నందనంబునం
దిరిగి మరంద మూనుచును దీయని పాటల నాలపించు బం
భర మిపు డయ్యయో కటికి పస్తుల నోరును గొంతు నెండి సు
స్వర మధు రాలపం బెడలి పాలుపడెన్ బదరీ ర సాప్తికిన్.

క. పంకము లేని సరస్సుఁ గు
శంకలుగల ఖలులు లేని సభయుఁ గటు వచ
స్సంకరము గాని కృతి విష
యాంకురములు లేని హృదయ మతిరమ్యంబుల్.

క. సంతత పర హిత కార్య ని
తాంతుల వాక్యములు తీయదన మందు సుధా
వంతము లెద యొక సంద్రము
కాంత శరచ్చంద్ర చంద్రికయ యగు యశమున్.

క. ఎంతటి డంబమ్మున్నర
వంతయు నిర్గుణుఁడు వెలుఁగఁడా పాత లస
త్కాంత నితాంత లతాంత ని
శాంతంబగు శాల్మలీ మహాద్రుమము గతిన్.

మ. తన క్రీడ వినుదాఁకు వీచి నిచయ ధ్వానమ్ము మం థోర్వి భృ
న్మణి సంఘట్టిత రావ మ్ర భ్రమ దిశా దంతుల్ భయం బందుచుం
గన నుత్తుంగ తిమింగ లాంగ కబల గ్రాసోగ్ర మా రాఘువం
బనయం బెచ్చట నాడుఁ గేలి కలహ త్య క్తాబ్ధి యా చో నిఁక.

తే. ఎన్నఁడును లేని యా దార్య మిడుములం దె
సంతరించు మహాశయచక్రవర్తి
తాను సాంతముఁ జిచ్చులోఁ దగులవడుచు
నబ్బురపుఁ దావు లొసఁగ డే యగరువత్తి.

క. కృతుల రస భావ తత్త్వ
ప్రతిపత్తి గ్రహింపఁ జాలు భావుకు లరు దీ
క్షితి మధు రస మర్మ కలా
మతిమంతుఁడు గలఁడె యొక్క మధుకరుఁడు వినా.

చ. పర హిత తత్పరత్వమున స్వార్థము వీడి స్వభావ జన్యమై
పొరలు నభేదబుద్ధి గుణభూత జగమ్మున వర్ధిల్ల నిజాం
తరమునఁ జారుతా లసదుదాత్త మహత్త్వము వర్ధిల్ల మహా
పురుషుఁ డొ కానొకండనిశమ్ము జయమందు మహోన్నతస్థితిన్.

క. ఫల కుసుమ పత్ర భరముం
జలి నెఱుకల నొంచు రుజయు సైఁచి పర హిత
మ్మ్మలకు నిజ దేహ మిడు తరు
కుల వర్యునకున్ వదాన్య గురునకు జేజే.

క. పర గుహ్య గుప్తి నిపుణుఁడు
సరస గుణాంచితుఁడు లోక సమ్మతుఁ డమలాం
బర మటు సుజనుఁడు బ్రదుకం
జెఱుతు రతని నెలుక లట్లఁ జెనఁటి దురాత్మల్.

క. గజఘట యను భ్రమఁ గరజా
గ్రజాగ్రద్దామశౌర్యకలన గిరిశిలా
వ్రజము పొడిసేయు హరి కెం
దు జనింపద మాంస మొక్కతునకయు విధిచేఁ.

చ. అమరులతోఁటనున్కికలశాంబుధిఁ బుట్టువుఁ జాగ మెల్లఁ దే
శములఁ బ్రశస్తికెక్కినది సౌరభమూహ్యద మైకచోరకం
బమరుల కింక నర్థికిడు నత్తటి నొక్కవివేకమున్న ను
త్తమముల యెందు దాతలకు దాత సురద్రు గుణంబులన్నియున్.

తే. వంశభవుఁ డైన సద్గుణవంతుఁ డైన
సంగతివిశేషమునఁ బ్రూజ్యత వహించు
మహిమ గలుగునె వీణదండమున కెందు
వికలితం బయినట్టి తుంబీఫలమున.

క. బహు లౌషధీయ గుణసం
గ్రహమగు వెల్లుల్లి యుగ్ర గంధమున బలెఁ
మహిత గుణ మయ్యు నింద్యా
సహమగు వస్తు వొక దోషసంగతినైనఁ.

క. తన గుణములచే శూన్యం
బున గూడను గుణనికాయ్యముం గొలుపుచు నెం
దును సందులున్న గప్పు సు
జనుఁడు జయ మ్మొంచుచుండు సాలీనిగతిఁ.

మ. తలమాణిక్యము నాకలోకమున కాస్థానమ్మ్ము దేవద్రుమం
బుల కీవోదుగదా శచీంద్రుల పురా పుణ్యైక పాకంబవె
వ్వలనఁ ఖాండవరంగ తాండవ నటుఁ స్వాహావిభుఁ నీకు ద
వ్వుల నాఁగన్సహ్యదుల్లభజింత్రు తొలివేల్పు న్నందనోద్యానమా.

చ. మధురముఖీ ముఖస్పృహాము మాధురి నిర్మలవారిఁ బుట్టువుఁ
మధురిపు కేల నున్కిసుర మానస చోరము సౌరభమ్ము స
ర్వ ధనము నీవహాహా కవుల వాక్కులకుం గుసుమైక ధన్వికిఁ
మధుపము మీఁది ప్రేమ నెద మానవు పద్మమ యే మనఁ వలెఁ.

క. చందనము పన్నగులకుఁ
విందిడు దీపమ్ము మసిని నెత్తి నిడుకొనుం
జందురుఁడును భజియించుం
గందును భరియింత్రుఁ గొండెకాండ్రనె నృపతుల్.

క. సుజనుఁ డడుగకయె హితముం
బ్రజ లానందింపఁ జేయుఁ బరు లెవ్వరు తఁ
భజియింపఁ గుముదముల శశి
యజస్ర మలరించుఁ దన యుదారకరములఁ.

చ. మలయజమా జగ త్త్రితయ మాన్యము సౌరభ ముజ్జగమ్ము శీ
తలతయు దిక్నతీ సదన తాండవ నర్తకి కీర్తి యైన నా
పలు కొకఁ డాలకింపు విష వహ్నులు గ్రాయుచుఁ గోటరమ్ములఁ
మెలఁగెడి త్రాఁచులే యకట మ్రింగు భవత్సుగుణంబు లన్నియుఁ.

తే. ఆపదలఁ దాను జిక్కియు నహరహమ్ముఁ
బరుల కుపకార మే చేయుఁ బండితుండు
మృతిగనియు మూర్ఛితంబయ్యు మేలె చేయు
పారదరసంబ దీనికిఁ దారకాణ.

క. ఖలుఁ గపటదూషితుని ద
వ్వులనే వర్జింత్రుఁ దమకు ముప్పగు ననుచుం
దలఁచు జను లెల్ల విష వి
హ్వలమగు హేతువునఁ ద్రాఁచుఁ బాముం బోలెఁ.

క. పరు వేఁడికో లనెడు దు
స్తరచిం తానల శిఖా వితానమ్మునకున్
గుటిగాని యెదలతోడ
దరువులు జీవించు సంతతము ధన్యములై.

మ. సృణిఘాతమ్ము దలంప బుద్ధి బ్రదుకుం జింతింప దేశాంతర
వ్రణముల్ లెక్కిడ మాంసలాంసమున మావం తెక్కినన్ ద్రొక్కినన్
గణుతింపన్ వ్యథ యొక్కఁడే కలభముల్ కంఠీరవ త్రస్త కా
రణ జీవుల్ గల నాదు యూథము వనిన్ గాపాడ దిక్కెవ్వరో.

తే. నమ్మి చేరిన ప్రాణిప్రాణములు నే నొ
కండన హరింతునని లుబ్ధకా వగవకు
రాజగృహములఁ బుణ్యతీర్థముల గూఢ
మతులు నినుబోని సాధుహింసకులు గలరు.

చ. రతనము లర్కబింబ రుచిరంబులు పొర్లుచు నుండు వాలతో
జతపడి నీదువేల జలజంతులఁ గూడి రమావిభుండు ని
ద్రితుఁ డగు నీ యెడంద నరఁ డే యవివేకము నిట్టి యున్నత
స్థితియును గాంచి తిట్టుమనొ క్షీరనిధీ నినుఁ బ్రస్తుతింతునో.

క. కృతి లోకోత్తర మాకృతి
కుతుకం బొర్తులకు నంతకు మనఃప్రకృతుల్
హితకారులు మాటల తీ
రితరము పండితుల పోక లెవ్వఁ డెఱుంగున్.

క. ఒక కాష్ఠజాతి జాతి జ
నకుఁ డొక చట్రాయి చందనంబ భుజంగుల్
సకు లైననేమి నీ గుణ
నికరమ కద కారణమ్ము నీదు మహిమకున్.

మ. తమ కార్యాదృతిఁ దాము నాకు జనముల్ దవ్వైన యప్పే గత
భ్రమ నాసాగ్ర విభిన్న పంజర ముఖ ద్వారంబనై పోదు న
శ్రమనంచుఁ శుక మొండు కోర్కి-మధు వాస్వాదించుచున్నంతఁ జే
రె మహాహీంద్ర మొకండు దిక్కరి కర వ్రీడా కరాకారమై.

క. విలసిత సహకార వనీ
లలిత పరీమళ విహార లాలస యగు నీ
యళి దుర్విధిఁ ద్రిమ్మరు శో
షిలి మిడుతలదండు లుండు జిల్లేడు వనిఁ.

చ. అహమునఁ గన్నుగానక మదాంధమా యెటు చేరి తీ మహా
గహన మిటన్ హరిణం బయినఁ గాదు వసింప మదాంధ సింధుర
స్పృహఁదన గోళ్లఁ గొండలను బిండియొనర్చు మృగాధినాథుఁ డ
న్వహము శయించియుండు సఖుఁడా కనుమీ గిరిగర్భ గహ్వరిఁ.

క. గురుగర్వమునఁ దిరుగకు
గిరిగుహలం దేన్గుగున్న క్షీరగళంబౌ
హరిశిశు వెఱిఁగిన నీ గుహ
కరిణీపరిశేషితంబు గాదే తలఁపఁ.

చ. విడుదల యయ్యె మాధుకరవృత్తి సువర్ణము గాజుగూడఁ గ
న్పడు నొకరీతి నీదయిన ప్రాపక మందిన దాదిఁ దేఁటి కి
ప్పుడు నిను గొడ్డఁటఁ నఱుకఁ బొట్ట నిమిత్తముఁ జెట్టుఁజెట్టు నే
వడువునఁ గానలోఁ దిరుగఁబాల్పడునో వచియింపు చూతమా.

తే. స్వార్థమై సొమ్మి ధనవంతువలనఁగొన్న
యతని మొగము తెలివిదప్పి టబ్బరంబె
జలధిజలము పరార్థమై సంగ్రహించి
సాంతముగ నల్లవడిపోయె నంతఘనుఁడు.

క. సమ దేభ గండ కండూ
ప్రమాణ పాండిత్య బద్ధ పరిపంథి మృగేం
ద్రము లేళ్ల నడుమ నిజ వి
క్రమ గాథ లుపన్యసింప గడఁగునె యెందుఁ.

చ. లలిత కషాయ పత్ర రుచి లాలిత బాల రసాల లోల మం
జుల కల గుంజిత భ్రమర సుందర మాధవ నీవు లేని కో
యిల కొడ లగ్ని వోలె దహియించు గతిఁ మలయానిలమ్ము లు
జ్జ్వల దరవిందముల్ దశదిశల్ పొగ గ్రమ్మిన యట్లు గన్పడుఁ.

క. దళ దబ్జ పరాగ పరీ
మళ గాత్రులుఁ గరి కపోల మద పారణ మాం
సలులు మధుకరులు కాలము
వెలార్చు నిం బార్కతరుల విధి యోగమునఁ.

చ. నెగళులు మాపెఁ గొన్నిటి వనీ గజముల్ పుటమార్చెఁ గొన్నిటిఁ
మిగిలిన కాన గ్రీష్మ తరణిజ్వలనమ్ముల బూడిదాయె నే
దో గతి లవంగితీవియ యెదో యొక మూలన యుండి వాసనల్
బుగులుకొనంగ నల్దెసలఁ బోయె నయో దవవహ్ని దగ్ధమై.

క. చిరకాల శిక్షితులు చి
త్తరువుల వ్రాయఁగల రేమొ తత్తన్నమముల్
పరిమళము వాని కెటు చే
కుఱు నెటు మధు వచటఁ దేంట్లు గ్రోలఁగ దొరకుఁ.

చ. విపుల తరంగ సంహతుల వెల్లున సాగర మేఁగు నీనదిఁ
జపలమృగమ్ము లార నగసంశ్రితలార డిగం దలంతురే
యపరిమి తోచ్చలాంబునివహ భ్రమ దూఁకఁగ నక్ర మిప్పుడే
ద్విపపతిఁ బట్టి గిఱ్ఱుమని త్రిప్పి రసాతలమంట నీడిచెఁ.

క. అటువంటి తామరల విడి
కుటజములకుఁ గూర్తు వంతకును జీవన సం
పుటి వయ్యెఁ బ్రబల వాయువు
లెటువీచిన నట్ల పోదువేమి పయోదా.

చ. మతిచెడి చేయిజాఱి జలమధ్యమునం బడెఁ ద్రెడ్డు దారి ప
ర్వతములఁ బట్టె మబ్బు మఱి పట్టెను మిన్నున నొక బ్రద్దలై
చతికిలనుండె దాఁటుటకు సాధ్యమె సాగర మింత ముంచెదో
యుతమిడి యొడ్డు చేర్చెదవొ యున్నవి నీ కయి రెండు మారుతా.

క. పరుగుణముల భాసించునె
నరుఁ డాత్మీయంబులగు గుణంబులఁ గాక
బరిమళమునఁ గా కెటు వి
స్తరిల్లుఁ గస్తురిప్రశస్తి శపథముచేతక.

చ. పలుకువెలందిపట్టణముభాగ్యము దోఁచిన వారి మ్రోల వా
క్పిలయన నిర్గళ త్కృణ కణీయులు మూఢులు త్రుళ్లుచో నిఁకక
బులుఁగుల పిల్ల లుగ్రఫణిమూర్ధమునక మృగనాథు మాలి న
క్కలుఁ గరి నెత్తి ముంగిసలుఁ గా లిడు లీలగ నేఁట రేపటక.

క. అడుగక యె యిచ్చు నెంతగ
నడిగిన సుఖమొసఁగ దున్న దంతయుఁ గూడం
దుడిచి మఱి పెట్టు విధి యె
క్కడి యుచ్చైఃశ్రవ బలాధికమ్మా యెఱుఁగక.

క. పాలుం బలె నా చేసిన
మే లంతయు నిర్భయముగ మ్రింగియు నన్నే
కాలుని ప్రోలికిఁ బంపం
గాలవ్యాళానుజుండు ఖలుఁడు యతించెక.

క. పరహితమ యాత్మజీవన
పరమార్థము చేసి బ్రదుకు వారి పలుకు లె
ల్లర కాపాత కటుత గల
పరమౌషధముల విధానఁ బథ్యమ్ము లగున్.

చ. జడిమ నడంచుఁ జిత్తము బ్రసన్న మొనర్చును బూర్వపాపపుం
జడధులు పుక్కిలించుఁ గరుణామతిఁ బ్రోదిడు నెల్లప్రాణులన్
జెడుఁగు లడంచు నాపదలఁ జిక్కినవేళ నిఁకేశుభమ్ములం
బడయఁగ రా దహో సుగుణవంతుల స్నేహము గల్గు వారికిన్.

క. అకట రజోవతి మజి కం
టక బంధుర పాండువర్ణ నాక యిటులఁ గే
తకిఁ దవిలితి మధుకర నీ
మొకమున కే మైన సిగ్గుబొగ్గును లేదే.

చ. వనమున నాడుకొంచు శశబాలకుఁ గాంచి భయమ్ము తోడ ముఖ
దన విభు బాహు వండగొని దాఁగెదు సీత మహోగ్ర రాక్షసా
గ్రణి హృతయై కటా నుడువరాని విపద్దశఁ జిక్కి నేఁ డిటుల్
దనుజులు తీవ్రలాంగలపు దంష్ట్రిల వా రటు చుట్టుముట్టఁగాన్.

క. ఎంత మహా వేదాంత ని
శాంతుఁ డగుంగాక ఖలుఁడు సాదగునొక్కో
సుంతయిన మెత్తవడునొకో
యెంతగ మైనాక మబ్ధి నెడపక యున్నన్.

క. ఖలుని వశపఱుప నెవ్వఁడు
దలఁచె నతఁడు హాలహాలమ్ము ద్రావెను గాలా
నలుఁ జుంబించెను గవుఁగిఁటి
కెలయించెం గోడెత్రాఁచు నీ క్షితి లోనన్.

చ. కనలి యులూకముల్ నిజనఖంబులఁ బక్షము లూడ్చినఁ విడఁ
జనవు పురీష పుష్ట వపుషంబులు పక్షులు కొన్ని స్వాశ్రయం
బనిమిష వాఃప్రవాహ జలమైన విడుం గలుషించె నేనిఁ బా
వన ఝరిణీ మృణాళ లవ భాజన భోజన రాజహంసముల్.

క. కోఁతుల పేరోలగమం
దాతత తరు శాఖలే మహాసనములు ది
వ్యాతిథ్యము నఖదంతా
ఘాతము భీత్కృతము లౌర కలభాషణముల్.

క. మర్కట గళమ్మునం దొక మందబుద్ధి
మంచిముత్యాల హార మర్పించె నదియు
నాకి మూర్కొని హారమ్ము నలిపి ముద్ద
చేసి చేసికొనియె నున్న తాసనమ్ము.

ఉ. అంకుశ తీవ్ర ఘాతముల కౌఁదల నొగ్గుచుఁ గట్టుఁగంబపుఁ
సంకెల బందిజీవనము సల్పుచు మావటి కాలి తాఁపులుఁ
జంకెనలుఁ మృగాధిపతి సైఁచినచో నిఁక భూమిపాల సా
ధ్వాంకణ సీమలం గనఁగ నౌ నెటు మత్త మతంగ యూథముల్.

క. తానమ్ము లేని రాగము
దాన కళా హీన మైన దంతీంద్రమ్మున్
మానమ్ము లేని నృపతియు
జ్ఞానమునకుఁ గాని ముని ప్రకాస్తిం గనునే.

క. బడబడఁ బండితు నోటఁ
వెడలవు నుడు లొక్కవేళ వెడలిన మఱిలం
బడ వెట్టివేళ నేనిక
పడవాలుని వదన దంత పంక్తి విధమునఁ.

క. హరి రా జాస్థానులఁ బం
జరమున నుదరిపడుఁ బౌరుషము మొనవోవఁ
గర జార్పణోత్సవ మ్మిఁక
జరుపు నెవం డున్మిష ద్ధజ కపోలములఁ.

చ. కుడువుము పాలు నిద్ర గయికొమ్మ్మ మదేభ మటంచు నీవు న
ల్లడల రుషా కషాయ చటులంబగు దృష్టి నిగిడ్చె దేల యీ
తఁడు భువన త్రయీ హృదయ తాప మడంచు ఘనుండు మేఘుఁ డీ
యుడిగము కోసమే యుఱుముచుండె నదే మెలమెల్లఁ బోతమా.

క. నతుల మృదువచనముల స
న్మతులను నమ్మించి వంచనము చేయు దురా
గతుల సయితము భరించెదు
మతివో యెనె నీకుఁగూడ మాత ధరిత్రీ.

చ. ఎద నలయించు తృష్ణఁ బరువెత్తు సముద్ర తటాక వాపికా
నదుల జలాభిలాష మెయి నారద యన్యములౌ విహంగముల్
పెదవులు గొంతు నెండినను వేఁడదు చూడదు వాని నెట్లుఁ జే
రదు శిశువయ్యుఁ జాతకము బ్రామిక చూపదు లోఁ దలంపదుఁ.

క. తన వాడిగోళ్ల బాల్యం
బుననే మదకరికపోలములఁ జీల్చి మృగేం
ద్రునకు నిజపౌరుషము యా
వ నోత్సవము నం దిఁ కెందుఁ బ్రకటింప నగుఁ.

క. హరిమందిర మరిగిన మద
కరికుంభస్థములు మౌక్తికంబులు దొరకుఁ
దొరకు నిఁక దూడతోఁకలు
ఖురచర్మంబులును నక్కకొంపకుఁ జేరఁ.

చ. చిగిరిచి పూచినట్టి తరుశేఖరముం గని తీయమావిడిఁ
నెగులున నారికేర మెద నీరయిపోయెను దాడిమీ ఫలం
బగిలె నెడంద నల్లవడె సాంతము నేరెడుపం డసూయచేఁ
బగగొనె నేమొ నా పనసపండును శూలము దాల్చె నక్కటా.

క. కలరు బుధులందు జ్ఞానపుఁ
గళికలు యతులఁ విరక్తి గల వారలునుం
గలరు నరాకృతి జ్ఞాతులఁ
గలరు హలాహలపు టగ్గిఁ గ్రక్కు దురాత్మల్.

చ. మొలిచెను బీజముల్ లతలు పూచెను మ్రోడులునుం జిగిర్చె దుం
పలు మొలకెత్తె వల్లు లెగఁబ్రాఁకె ధరా ప్రజ సంతసించె నీ
జలదము వర్షముం గురియఁ జూచిన గొంతుక నొండు రెండు చి
న్నుకలు పడ వెట్టి పాపమునకుఁ జనియించితొ వానకోయిలా.

క. నిండినవానినె మఱిమఱి
నిండింతు పయోద యేమి నీ నడవడి నో
రెండి నినుఁజేరెఁ జాతకి
కొండిక దాని కిడ వయ్యె గ్రక్కెఁడు జలమ్ము.

చ. అటమట గాఁగఁ గృత్రిమ సటాంచల సంచయ మొప్ప శ్వానమ్ము
జటిలతరాంస భిత్తిగ నొనర్చి మృగేంద్రపదాన నిల్పినఁ
సటయగుఁ గాని యుద్ధత గజ వ్రజ కుంభ తటీ విపాట నో
ద్భట సుభ టాయమాన హరి వైఖరి జాగిల మెట్లు గర్జిలున్.

క. ఉన్నత గజ కుంభముపైఁ
గన్నిడి జీవితము నడపు కంఠీరవ మా
సన్న మగుఁగాక హరిణముఁ
గన్నెత్తియుఁ గనునె కడుపు కక్కూటితికై.

చ. మృగమదచర్చిత వలపు లీను లతాంగుల గబ్బిగుబ్బ చ
నొబ్బగడల నాట్య మాడు తెలిముత్తెపు హారము లందుఁ జేరియుఁ
ధగధగ లాడు నో మరకతంబ యిటుల్ గురివెందపేర్ల దం
డ గలసి చెంచుకాంతల మెడం బడి వ్రేలఁగ నయ్యె నేఁడయో.

క. త్రిచతుర జల కణములు వా
ర్నిచమును దప్పిగొని వానపులుఁ గడుగు జగ
త్ప్రిచయ మది నీట ముంచును
విచిత్రముగ నుండుఁగాదె పెద్దల యూహల్.

తే. సకల విశ్వంభరా ప్రదేశముల నెందుఁ
గమలమండిత మగు నీరు గలుగుఁ గాక
మానసము వీడి రాయంచ మానసంబు
రక్తి వహియింప దితర సరసుల యందు.

చ. హాలహాల వహ్నిఁ గ్రోలిన మహాత్ముఁడు శూలియు నీలకంఠుఁడే
జ్వాలిత మహోహలం జిదిమి సాపడు నెమ్మియు నీలకంఠుఁడే
నల దళ సంగి కీటక గణమ్ము మెసంగెడి యూరపిచ్చుకా
యిలపయి నీలకంఠుఁడను నే ననుచుం దలపోయు చుంటివా.

తే. ఉటకిమి భయపెట్టు ముగ్ర వాయువులు వీచి
గాసి నిడు మబ్ది మటి వడగండ్ల మొత్తు
మీ విడు జలమ్ము గ్రుక్కెఁడు ద్రావి బ్రదుకు
చాతకమునకు నీకంటె శరణు లేరు.

ఉ. నాలుగు బొట్లు నీ జలము నా వదనమ్మున నింపుమా జగ
జ్జాలముఁ బ్రోచు ప్రేమగల దాతవు కూప నదీ నదమ్ములఁ
దేలిక నేసి నిఁ గొలుచు దీను నెఱుంగవె గీము వీడి నీ
పాల్గిటఁ బడ్డవాని ననుఁ బాలుని జాతకపక్షి నంబుదా.

క. అనిమిషపతినందనమున
జనించి సుర తరు వర ప్రసవ మధు రస పా
రణ లగు తేఁటుల కిటు జీ
వనమయ్యెఁ గొడిసె పువులె ప్రారబ్ధమునఁ.

చ. సిగనగ సేసికొందు దయసేయఁగదే యొక యీఁక యంచు నెం
తగ బతిమాలుకొన్నను వృథా యొనరించితి నా కొసంగుదే
పగగొని పట్టి బొమ్మ్రిపయి వామపదం బిడుచుఁ మయూరమా
పొగరున లాగి యొల్చుకొను బోయ కొసంగెదు గాక సర్వముఁ.

క. ఘనుఁ డుఱుముచుఁ జల్లెడి వాఁ
కణములె గ్రహియించుఁ జాతకము దాత యెటుల్
పనవుచుఁ గాఱులు ప్రేలిన
ననన్యగతికులు గ్రహింతు రాశ్రితు లగుచుఁ.

ఉ. జాలరివాని క్రూరకరసంగతి దప్పియుఁ బాఱలేమిచే
జాలెము నండె చిక్కుకొని చల్లఁగ నచ్చటనుండి జాఱుచుఁ
నేలకు దూఁక దుష్టవిధి నేర్చు నయో యిఁక నేమిసెప్ప బే
తాళ మటుల్ బకం బొకఁడు దారి గుటుక్కున మ్రింగె మీనముఁ.

క. వని ననగుత్తులఁ దిరుగుచుఁ
గనియును మూర్ఖుఁడు సంపెఁగను నళి యది చ
క్కని పూవుగాదొ రసికత
తనకుఁ గొఱయొ యీశ్వరాజ్ఞ దాఁటఁ దరంబే.

క. శశిబింబము వీక్షింపని
కుశేశయిని జన్మ మెందుకుం గాని దగుఁ
శశిపుట్టుకయును వికసిత
కుశేశయినిఁ జూడకున్నఁ గొఱగాని దగుఁ.

క. జలదబుతు వరుగు నీ తి
ప్పలు గనుపడ నీదు పొంగు పదటఁ గలయు నీ
కెలన మను తరులఁ గూల్చిన
కలుష మొకఁడు నిల్చుఁ దటిని కలకాలమ్మ్మున్.

చ. ఇలఁగల జీవరాసులకు నెక్కటి జీవనదాత వయ్యు నో
జలదుఁడ భీషణధ్వను లెసంగఁ జరించుచు రాజహంసలన్
విలవిలఁ బోవు నట్లు భయపెట్టె దయో విషయప్రవృత్తికిం
దొలఁగి చరించుటే యకట దోష మటంచుఁ దలంచి నాడవో.

క. కడుపార మధు విచటె సా
పడి కడపితి రాత్రు లపుడె ప్రాఁతవడెనె యి
ప్పుడు పద్మిని మంచున సిరి
గెడసె ననుచు దాని వంకకే చేర వలీ.

ఉ. నీరముఁ బాలు నేర్పఱుప నేర్చిన దానవు నీవివేక మే
యూరికిఁ బోయె నిప్పుడు ఖగోత్తమ హంసవతంస యేల కా
సార జల ప్రసారమగు చంద్రకళం గనినంతనే బిసాం
కూర మటంచు దానిఁ గయికోఁ బరు వెత్తెదు రిత్తయాసలన్.

తే. ఏల యడియాస నర్తించె దిది మదాంధ
గజముగాని చాతక ఘనాఘనము గాదు
నిన్ను బోంట్లకు దాన మీ నేర దిది మ
తంగజము నీగి మధుపసంతతికె చుమ్మ్మీ.

క. ఎలమావి సరళమగు కో
కిలతో స్నేహమ్ము నీకుఁ గీలించిన య
న్నలువగదా నింద్యుఁడు నీ
కొల గలడే కాకి ప్రేలుకొను మిఁక గాఱుల్.

క. క్రొవితి తీయనినీరము
నీవు మరాళంబ బిసములెల్ల మెసవి తౌ
సేవించితి తామరపూ
లీవే మిడి యీ సరసుని ఋణ మీఁగెదవో.

చ. మొగమెదు టిచ్చకమ్ములకుఁ బోవు ధనాఢ్యు లటంచు వారి నె
మ్మొగములు మాటికిం దడవఁబోవు తదీయ దురుక్తి లాలకిం
పఁగఁ జన వాస వారిబడిఁ బర్వులు వెట్టవు వేళ కింత పూ
రి గఱచి వేళ కింత నిమురింతు కురంగమ యే తపస్వినో.

క. వనదా నీ వొసఁగెడి వాఁ
కణములకయి రాదు చాతకము సరసుఁడవుఁ
ఘనుఁడవని యున్నతుఁడవని
చనుదెంచెనుగాని లేవె జలజాకరముల్.

చ. హరియని భేక మర్కటము లంబర మంచును నాక సంబు శ
ర్కర యని పల్గుటాయి భుజగంబని భోగి యటంచు సర్వము
గరిమదవారి దానమని కాకి ద్విజాఖ్య ధరించు నట్లె కొం
దఱు ధరియింత్రు నామములు దంభముగా ఘృతకోశతుల్యముల్.

తే. ఖండితా లోచ నాబ్జ వికాస నైక
పాండితీ శౌండములు దిశాప్రాంత దివ్య
మండనములు విభాసిల్లుఁ జండ భాను
మండల ప్రోత్థితము లంశుమండలములు.

క. నీరజినుల మరగియుఁ బైఁ
గోరెదు తీరజములైన కుటజమ్ముల ని
ష్పేరీతి విడెదు మధుప మ
హారాజా నీకు సాజమగు చాపలమున్.

తే. వెండి బంగారు కొండల యండ నెన్ని
తరము లున్నను నచ్చటి తరులు తరులె
మలయమ గిరీంద్ర మందఁ దగ్ గొలుచు కుటజ
నింబ కంకాలములఁ జందనించుచుండు.

క. మధుబుతువు ద్వి రేఫమ్మ్మును
మధురవచను ద్విజుని నొక్కమాదిరిఁ గను నె
వ్విధి జాతిహీనునకు నగు
బుధుగుణములు నధము దోషములు గుఱుతింపన్.

ఉ. హంసము కంక వాయస బకాది ఖగమ్ములఁ జేరె నొక్క సా
యం సమయమ్మ్మునం దన ప్రయాణపు సొక్కు నడంప నంత నా
హింసక జాతిపక్షు లిహిహీ యిది మూఁగ యటంచుఁ బట్టి వి
ధ్వంస మొనర్చె నున్నతుల పాటు లివే యధమాశ్రయమ్ములన్.

క. తన యిచ్చకువచ్చిన య
ట్లనురాగ విహార వశత నందం దూరే
గును గాక మలినమతి వీఁ
డని యళివల్లభుని మఱువ దబ్జిని యెడఁదన్.

క. ఉద్యాన వనాశా ప్రళ
యోద్యమ మగు మోదుగెంతయున్నతి గన్నన్
సద్యఃపల్లవ సుమ ఫల
హృద్యమయిన నందు చిలుక లేమి యొనర్చున్.

క. తెలివి గలవు సుమ పల్లవ
దళ భాగ్యమె తెల్పు రిక్తత గ్రహించియు నే
ఫలమున కుపవనిఁ దిరిగెను
చెలువుఁడ పండినను వేప చేఁదేకాదా.

క. బక కాక కోక మండుక
వృక సంతతులార మ్రొక్కి వేఁడెద మిమ్మిం
చుక మీ కొలకొల లాఁగుడు
పిక ము మనోజ్ఞముగఁ గూఁత పెట్టుచు నుండెఁ.

ఉ. ఏణగణమ్ములుల్ నెమిళు లీశశ శల్యక జాతి గుంపు లే
కోణమునందొ యేదియొ నికుంజమునం బడియుండు నెండకుం
ద్రాణ నశించి తఁ దటియు దంతికు లేంద్రము నిల్వ నీడయై
రాణువ మిన్నుదాఁకు తరురాజము జన్మమె ధన్య మన్నిటఁ.

క. కుల శీల రూప రేఖా
కలనమునం దెందు ఘనత గన్పడ దైనఁ
గలకాలముఁ బ్రోచెద వీ
యళికుల మంబుజమ నీ మహత్త్వ మదియెకా.

చ. అడవులఁ బూరి మేయుచు విహార మొనర్చెడి లేళ్ల నాభులం
దిడి మృగనాభి తద్వ్యథకు హేతు వొనర్చె వృథా విధాత యా
జడమతి యట్లుగాక ఖలసంతతి నాల్కల మూలభాగమం
దిడినయెడఁ బ్రపంచమున కెంతటిమేలు ఘటించి యుండునో.

తే. ఇచ్చవచ్చినట్టు లెల్లెడ నీ తోడి
పులుఁగులెల్లఁ బ్రొద్దుపుచ్చుకొనఁగఁ
బంజరమున నీవు బందివడితి రామ
చిలుక పలుకుతీపి ఫల మిది గద.

క. మెఱజూలు విదల్పక బొ
బ్బిడకయె హరి శోభసేయు నిలతాల్పున కే
వ్వాడువున నెంతగ గర్జల
నిడినను జేయంగ వశమె యేనుంగునకుఁ.

క. బిసకందమ్ముల మెసవెదు
బిసినీ దళ పంక్తియందు విహరింతు మహో
ల్లసమున హృదయంగమ మా
రస మిపుడు త్యజించెదేల రాజమరాళా.

చ. చలువలు పుట్టు జాడ ద్విజసంతతి కాఁపురముండు మేడ పాం
థులకును నిల్వ నీడ గుణతోయము లుండెడి వాడ భూరుహం
బులకును జేఁ డటంచుఁ దలపోసి తరూత్తమ నీదు నీడలో
నిలువఁ ద్వదీయ కోటర ఫణి వ్రజమే యెడసేసె మమ్మిటుల్

క. మల్లీలతికల మాలతి
వల్లుల నెల్లపుడుఁ దిరుగవచ్చునుగా కీ
వల్లడి సంపెఁగవనితో
నుల్లసమునఁ జెల్మిసేయ కోమధుకరుఁడా.

మ. ఒక చోట జనియించినాము కొలనం దున్నాము కొన్నాళ్ళు లో
వికచాంభోజమ నీవు నేఁ గలిసియే విచ్చిత్ర మీ వీగతిఁ
జకి తాక్షీ శ్రవ ణావతంస మయిపో శైవాలమై యెందు నో
పక నేఁ దేలుచు నుండుఁ బామర వధూ పాదాహ తాంభస్సులఁ.

క. మానధనుఁ డెందు మరణం
బైన వలచుఁగాని విడువఁ డాత్మోన్నతి ని
ర్వాణం బొందిన నొంపుం
గాని హుతాశనుఁడు శీతకరుఁడగునొక్కో.

తే. బుడుతతనమాదిఁ బెదిగె నీకడుపులోన
నెడఁద నీ జీవనసమృద్ధి కెలమివొందె
జీవనము దీని దిఁక నీదు జీవనంబు
తోనసరి యెట్లు బ్రమకు నీ మీను కొలఁక.

క. ఘనుఁడా నీ జీవన మి
మ్మని చాతక పక్షివోలె యాచింపను నీ
ధ్వనిమాత్రమునకె తృప్తిం
గని బ్రదుకుచు నుండు నీలకంఠుఁడఁ గాదా.

చ. ఇలఁగల తాపమెల్లహరియించి పయస్సుల ముంచివైతు భూ
ముల మొలిపింతు విప్పలకు మొగ్గలు దొడ్డెదు కన్ను లెల్ల మి
న్నులపయి నిల్పి నీకొఱకు నోఁచెడి చాతక పక్షి నోటిలోఁ
జిలుకవు బింబమేని యది చేసిన నేర మ దేమి నీరదా.

తే. గజము దానార్థులగు తేంట్లఁ గండకావ
రమునఁ జెవిగాలి విసరి దూరముగఁ గొట్టె
నది తన కపోలకాంతికే హాని గాని
మధుకరులకేమి విచ్చుదామరలఁ జేరు.

చ. ఎటు శరణమ్మ్ము లేక వటియించుచు శోషిలిపోయెఁ గాఱు చి
చ్చటమటఁ జాతకమ్మ్ము దగ నార్పఁగ గ్రుక్కెఁడు నీళ్లు నీ వొసం
గుట కరుదేర నిప్డె ప్రతికూలపు వాయువు దాపరించెనా
యెటుచనె దీవు నీ యుదక మెక్కడ చాతక మేఘుఁడా.

క. కాచినఁ గోసిన ఆర్త్ర
రాచినఁ జింతలదు కాంచనము తన్నుఁ దుల్ఫ్
వైచుచు గురిగింజలతోఁ
దూఁచుట గని మాత్ర మాత్మ్మ దుఃఖించుఁ గడుఫ్.

క. శరదంబుధరం బుఱుమ్ఫ్
గురియదు వర్షాంబుదమ్మ్ము గురియు నుఱుమ దీ
ధర నీచుఁ డీయఁ డడఁచును
సరసు డఱువఁ డిచ్చు సర్వసమయములంమ్ఫ్.

క. కళకాంతుల నెలవని శుచి
కులుఁడని శశి నెత్తినుంచుకొనె శంకరుఁడే
నళిని జగత్కాంతు నితని
పొలపముగని మొగము నేల ముడుచుకొనెదవే.

ఉ. ఓయి చకోరమా మెదలకుండుము రాచిలుకా ప్రసంగముం
బాయుము నోరువిప్పకుము బర్హ్మాణమా యిఁక బావురంబ నీ
కూయట చాలదే పికము క్రొంజివురాకుల విందు లానుచుఁ
హాయిగఁ బాడుచుండె శ్రవణామృతపంచమనిస్వనమ్ములఁ.

క. ఇది పారిజాతమని యెం
తదనుక గుఱుతింప దంతదాఁకను బొదరుం
బొదరుం జెట్టును జెట్టును
మది నాఁపఁగలేక తిరుగు మధుకరుఁడకటా.

చ. శుక మొకఁ డావులించుతఱిఁ జొచ్చెను జంచుపుటాంతరమ్మునఁ గిం
శుక మనుకొంచుఁ దేఁటి తన తుత్తు నడంప నిఁ కేమి సెప్ప నం
గకములు నొత్తడిం బడఁ బొకాలుచుఁ దేనియ యాసకుం దిలో
దకమిడి యెట్లో బైటవడి తప్పుకొనం దలపోసె నక్కటా.

క. ఫలియించు నెప్పుడోయని
నిలువకుమీ కింశుక మున నీ వొకలెక్కా
యిల నెందఱెంద టీపయి
వెలుఁగులు గని మోసపోరు వెంగలిచిలుకా.

చ. శ్రమపడి రేవగ ల్లొక కిసాల లవమ్మున కాసనేసి కం
ఠ మెరియఁ గూయుచుంటివె కటా పిక బాలక యీ రసాలభూ
జము ఫలనిచ్చునే రసవిచారణపూర్వము దీనికెందుఁ గా
కమయినఁ బాంథుఁడైనఁ గపిగాఁడయినఁ బికమైన నొక్కటే.

తే. పరిచయం బెక్కు వైనచో బరువుపోవు
నిరతగమనమ్మ్మచేత నాదరము తఱుఁగు
గంధగిరి నుండెడి కిరాతకాంత వంట
చెఱుకుగా వాడు గందపుఁజెక్క లెల్ల.

చ. మహిపతు లిచ్చినట్టి చనుమానమునఁ బికపంక్తిఁ జేరి దు
స్సహములు వాయసమ్ములు రసాల మరంద రసమ్ము ద్రావుఁగా
కహమికచే వసంతసమయం బరుదేరఁగఁ బంచమశ్రుతిం
గుహుకుహునాదముం బలుకఁగూడునె కర్ణరసాయనంబుగఁ.

క. పరుని ప్రతిష్ఠాగ్ని నిరం
తరోగ్రమై తన్నుఁగాల్పఁ దత్పదమందఁ
నెఱి చాలని నీచుఁడు త
త్పరోక్షమం దెగ్గులాడఁ బ్రయతించు నొహొా.

చ. కొలఁకులనుం బ్రవాహములఁ గుంటలఁ జెర్వులలోని నీరముఁ
జలధరమా త్యజించి నినుఁ జాతక మింతగ నాశ్రయించినం
దులకు ఫలమ్మిదా శిరము నుగ్గుగ బొల్గురియించి వైద్యతా
గ్నుల జళిపించి గర్జిలుచునుం బిడుగుల్ పడవైచుచుంటివా.

క. చిలుక ముకుపుటము దూఱెఁ
బలాశకుసుమమను భ్రాంతి బంభర మదియుఁ
గొలగొల దానిని జంబూ
ఫలమని గటుకుమని మ్రింగ భావించెనెదఁ.

చ. సలిలత పల్లవ ప్రసవ చారు ఫలమ్ముల నెల్లభూజముల్
విలసిలుచుండ నీయుదయవేళ ని దేమి టొహొా వసంతమా
నులుసులమైన మాకుఁ గొఱ నోములు నోఁచిన చేఁగుఁ జెట్లకుం
గళితములయ్యెఁ బండ్లు చిరకాలశిఖాతతి లూనమై చనెఁ.

క. సుముఖ మగుఁగాక సన్మా
ర్గమునం బడియుండుఁగాక కంటకము సువ్వృ
త్తముతోడ నున్నతుల పా
దము లంటునుగాక యది వ్యథాకారియెకా.

చ. అల తరువున్నతంబు ఫలమా కడు గొప్పదటంచుఁ జూచి జె
క్క లెగయ నోటఁగల్గు వరికంకి త్యజించియు నారికేర మా
కలిమెయి నెక్కి రాచిలుక కాయ పగుల్పఁ యతింప నాసయే
నలినలియాటగాదు తన నాసయు నూడెను నుగ్గునూచమై.

క. ఉన్నతి కలుగుట గుణసం
పన్నతచేఁగాని జాతిమాత్రమ్మునఁ గా
దా న్నత్యము పయసాన్నిధి
కన్నంతనె హాలహాలమ్ము కనఁగల్గునొకో.

చ. లలిత పయోద నీలతనులాభము నొందిన నొందుఁగాక స
త్ఫలరస మానుఁగాక మఱి బాల రసాలవనీ విహారముల్
సలుపునుగాక కోకిలకలాపములన్నియుఁ జూపుఁగాక త
త్కలరవపంచమశ్రుతిసుఖస్థితిఁ గాకము కాకమేకదా.

క. కరివరమదాంబుసేవా
భరతి నళీ యీ దినములు వెడలింపుము త
త్కరి నిశితకర్ణతాడము
నెరపిన నవనవ సరోజినికడకుఁ జనుమా.

క. సరసులకుఁ గఱువె కమలా
భరణులకును రాజహంసభాసురలకు నీ
గురుగర్వమేమి చాతకి
పరుగిడుఁ బొరందరీయవాఃకణములకే.

క. ఇదె హేమంతము మాధవ
మిదెయని యిరుదొరల నడుమ నెటుదోఁచని తు
మ్మెద కుందము మాకందము
గదిసియు రెండింట నెందుఁ గాలిడదుగదా.

ఉ. కారున నీకు సమ్మఖముగా నిజచంచుపుటమ్మునెత్తి యా
ధారములేని మింటఁ దన దప్పికదీర్ప్ఁ జిరమ్మ్ఁ జాతకం
బూరకనిల్చె నీయిడు మహోదకణమ్ముల మాటటుండనీ
నారదమా భవన్మధురనాదముగూడ వినంగనోఁచదో.

తే. ఓసరోజమ రేకులు మూసికొనియు
నీవు లోనికిఁ దేఁటి రానీయవేనిఁ
దక్కవేమగు దాని కుద్యానవీథిఁ
జిగురిడిన లేఁతమామిడిచెట్లు లేవె.

చ. ఒడలు మలీమసైక మదియుం బరపుష్టము సంతతమ్మ్ నీ
యడవి శకుంతసంగతి విహార మొనర్చెద వేవిహంగ మీ
వడువున శ్రోతృపేయమగు వాక్సుధ వీనులనింపు విద్య నీ
కిడియె శకుంతమా నుడువుమీ కలపంచమనాదవంతమా.

క. చండాంశు మండుటెండల
నెండి నవయు నీమహా మహీరుహాముల కి
ప్డండ యెవఁ డయ్యయో మే
ఘుం డీ జగమేది వార్ధిఁ గురియుచునుండఁ.

క. నిశలందున ఖద్యోతము
శశాంకుఁ డుదయించుదాఁక జక్కఁగ వెలుఁగుఁ
శశిఖద్యోతుల తేజము
నశించు నహిమాంశు డుదయనగమెక్కినచోఁ.

తే. చెలిమిధర్మ మెఱుఁగరు బోయలు మృగమ్ము
లా పశువు లిందు నాగరుల్ రారు ఋషులు
రాగరహితులు భూమసౌరభము దిశల
బుగులుకొనఁ గాలె నయయెు యీ భూరుహమ్ము.

చ. పసిరిక మేసి మంద్రగిరి పజ్జ నెమర్చుచు నిద్రవోవుమా
విసువు దొలంగినఁ దిరుగు స్వేచ్ఛగ నంతియెకాని మమ్మయో
రుసులను జూచి నిర్గళితరోషులఁ బామరమూఁక చూచిన
ట్లసురుసుఁ వృథా భయము నందెదవేల కురంగబాలకా.

క. చిలువలు మూలము శిఖరము
పులుఁగులు కొమ్మలు ప్లవంగములు తేఁటులు పు
వ్వులు పార్శ్వ మేనికలు మృగ
ములు కరణము గంధభూజమును సేవించుఁ.

చ. హిమపటలం బడంచు హరియించుఁదమస్సు వికాసమిచ్చుఁ బ
ద్మములకు చక్రవాకములఁ దార్చి సుఖంబిడు కన్ను ప్రాణిలో
కమునకు వ్యాపకుండు త్రిజగంబుల నాతనికే స్థిరమ్ముగా
సమకుఱ దొక్కఁచో నిలువ సాగునొకో విధిఁదాఁట నేరికిఁ.

క. వాయసముల హంసము గో
మాయువులఁ హరి ఖరమ్ములందున నాజా
నేయమ్మును నిజకాంతిం
బాయు నిరక్షరుల నడుమఁ బండితుఁడు బలెఁ.

క. సుమతులగోష్ఠిం బెద్దటి
కము గల్గునె కొండెకాఁడ కలకంఠపదం
బమరునె రసాలశిఖరా
గ్రమెక్కి కూర్చున్నమాత్రఁ గాకమ్మినకుఁ.

క. ఫలదళములకై చూతమ
పులుఁగు లనేకములు వచ్చిపోవుచు నుండుం
గలకూజితమున నొక కో
కిలమాత్రము నీపరోపకృతి కీర్తించుఁ.

ఉ. ఎందఱులేరు రాజులు మహిం దమమిత్రుల భాగ్యవంతులఁ
బందుగులైనవారి బలవంతులఁ బ్రోచెడివారు వారి నేఁ
గొందునె దూరవాసులఁ జకోరుల సూర్యకరాభితప్తలం
జందనశీతలద్యుతుల సాఁకునతం డగుఁగాక రాజిలఁ.

తే. మధురసం బెల్లెడల జాటి మంటఁగలసె
నాకులన్నియు మారుతాహతుల రాలె
నిప్పటికిఁగూడ మాధవి నీవు మధుప
యక్కటా పట్టుకొని వ్రేలుకాఁడెదేల.

చ. స్తనములుమాత్రమేది మెయి సాంతముమాంసము నొల్చుకొమ్మనఁ
బనుపు మనుగ్రహింపు మిదె వాగురికా పనిగొమ్మ్మ పోయెదఁ
గను లటు విప్పి నేఁటికిని ఘాసము గుప్పెడు నోటఁబట్టఁ గా
నని పసిబిడ్డ లింటికడ నా చనుమార్గము గాచియుండెడిఁ.

క. హరిణాంక నిన్ను సాఁగా
త్వరమేశ్వరుఁ డెంత నెత్తిపై నిడుకొన్నఁ
నిరతముఁ గృశించుచుందువు
పరాశ్రయం బెంత కష్టభాజన మకటా.

క. అతిమాన మణీ భాగ్య
స్థితి గలిగియు నబ్ధివిభుఁడు చెందఁడు మదముఁ
గతిపయముక్తా రత్న
ప్రతిపత్తికె యెంతమదము పట్టుఁ గరులకుఁ.

క. ఫల దళ రహస్య వేదులు
కలిగినఁ గలుగుదురు గాక గణుతింపఁగ ని
య్యళివిడి మధు మర్మ కలా
కలాపుఁ డగు వాఁడు గలఁడె కలికమ్మినకేఁ.

చ. ఇఁగ గహనోపకంఠ మిది యిప్పుడె వీడుము దిక్కు లన్నియుఁ
బుగులుకొనం బరీమళము పొంపిరివోవఁగనీకు కీర్తులుం
బొగడిక లుండని మ్మచట బోయల శాతశరాభిభూతపుఁ
నెగులు హరించు వాఁ డెవఁడు నీ కిఁక గస్తురికాకురంగమా.

క. తరు ణేందు కల సరస నిను
శిరమున భూతపతి చేర్పఁ జెడునె తమము ధు
త్తురధూర్త కలువ విరియునె
కరఁగునె శశికాంత మబ్ధి గనునే వృద్ధిఁ.

చ. కలయ జలంబులఁ విసముగల్పియు గోఁతులుద్రవ్వి యెల్లెడఁ
వలలిడి యేమి సెప్ప నలువంక వనమ్మునఁ జిచ్చువెట్టి యే
నెలవునఁ జాపహస్తులయి నిల్చిరి చెంచులు నందచేరె బి
డ్డలు తనువెంబడింప నకటా దరిలేని కురంగి దుర్విధిఁ.

క. పొగరెక్కి చక్రవాకము
లగడు లజచుమాత్ర నేమియగు నీ దయకుం
దగి బ్రతుకు చకోరుల కీ
జగమందునఁ గఱవుగలదె శార్వరినాథా.

క. పామరులు పంకమను బ్రమ
చే మృగమదమా నినుం ద్యజించిరె యనుచుఁ
నీ మదిఁ దలఁపకు మెందఱు
భూమీంద్రులులేరు రసికమూర్ధన్య లిలఁ.

క. స్థానమునను నుండి నక్ర
మ్మేనుంగును గూడ బయటి కీడ్వఁగఁ జాలున్
స్థానభ్రష్టగునెడ నది
శ్వానముచేతను బరాభవంబే పొందున్.

చ. సహజను లిందిరాసురకుజప్రముఖమ్ములు నాత్మసూతికా
గృహము పయఃపయోధి నిజవృత్తి చరాచరమోదమున్ సుధా
మహితము బింబ మట్టి గుణమాన్య మహోహాదయమందు నీ వనీ
రుహము వహించు సంకుచితరూపమె నింద్యము నిందు కిందుఁడా.

క. లలిత పరీమళ మిళ దళి
కుల దళిత దళమ్ము వృక్షకుల మరుదుగదా
యిలపయి శాఖాశతశత
ములు వేలకువే లరణ్యమునలేవె తరుల్.

చ. కువలయినీగణమ్ము నినుఁ గోడిగమాడనిదాఁక లోకబం
ధువు కరముల్ నిగిడ్చి మెయిదువ్వి పరామరిశించుదాఁక నీ
నవ మధు వైభ వైక పరిణాహము సాగెడుదాఁక నీ మధు
ద్రవమునఁ దేంట్ల కబ్జమ యథామతి విందులు చేయుచుండుమా.

క. అహిమాంశు వేఁడిమికి దవ
దహనుని కాఁకకును వాడి తప్తములగు నీ
గహనమయూరము లంబుద
స్పృహ గల్గి బ్రదుకుఁ ద్వదంబుసేచనమహిమన్.

క. ఋతుసమయ కుసుమితము లగు
క్షితిజాతము లెన్ని లేవు చెపుమ యశోక
క్షితిజమునకు బలె దేనికి
క్షితి నీదృశదోహదమ్ము చేయుదురు జనుల్.

క. మలయాచల సంసర్గము
గలమాత్రన బొంగు లెట్లు గందపుతరులా
కలుగునె రసోదయము లో
పల సారములేని పగటిభాగవతులకున్.

చ. రవి చరమాచలాగ్రశిఖరంబున వహ్నిశిఖాళి నిల్వఁగాఁ
జవి గొనఁగా మరందమును సారసగర్భము దూఱెఁ దేటి సం
జ వడిన యంతలోఁగలుగు సంకటముం గనఁ బోకయే కటా
యవని ఫలార్థులా రసవిహారు లపాయము లాత్మ నెంతురే.

తే. వీచికాగర్జనల వెఱపింతు వేల
కడలి పడియుండు మిఁక నోరు గట్టిపెట్టి
యీ తెరువరి నీ దరినె నోరెండి చిన్న
పడియకొఱ కేఁగె నీ కెట్లు పరువులేదు.

చ. పరిమృదితైకభిత్తి నొకప్రక్క నెదో జనియించి నీవు బం
గరువునకున్ సమానమగు కాంచననామము దాల్చి మెల్లగా
నరిపురభేది రత్నమకుటాగ్రము నెక్కి కలానిధిం దిర
స్కరణ మొనర్తు ధుత్తుర విచార మొనర్పవె పూర్వవృత్తమున్.

క. హరి మాంసరుచి మరగి నినుఁ
దొఱఁగిన గురివెందసరులదొరలు కిరాతుల్
సరకుగొనకున్న నీ ధర
తఱుఁగునె కరికుంభసంగతమ ముత్యంబా.

మ. మహితంబుల్ సయిఁచెం బరార్థమునకై మంథానమర్మవ్యథా
బహుళంబుల్ తనమేర దప్ప దవురా వాత్సల్యహతంబయ్యునున్
మహిభృత్సంతతిఁ గుక్షిఁదాల్చు జగముల్ మంచున్ జలంబిచ్చి తా
నహహా దీనఁగదా సముద్రమహిమం బన్నింటి మీఁదైచనెన్.

క. కొంచెము పంచమ మాలా
పించుము మానంబు పికమ విడు కాడేక గు
ర్తించునెవఁడు నిను వాయస
సంచయసంపిహితమగు రసాలమ్మందుఁ.

చ. అమృతముమోని తేనియ నిరంతరమానుచు దేని క్రోడభా
గమున నిశీథివేళల సుఖమ్ముగ నొత్తిలి కన్నుమోడ్చి తా
కమలిని నీపయిఁ మనసు గల్గినదానిఁ దలంతె యిప్పుడో
భ్రమరమ దిక్కులెల్లఁ దెగఁబాటి లతాశతలంపటుండవై.

క. అమరేశ్వరు దిఙ్ముఖమున
హిమకరుఁ డుదయించెఁ జూడవేమొ భ్రమరమా
కమలిని మొగము ముడుచుకొనె
శ్రమపడి నీవింతదవ్వుఁ జనుదెంచితయో.

చ. కమలదళాశ్రయం బొకఁడు కశ్మలదాయని నీవుగూడ ము
త్యములను భ్రాంతిగొల్పెదు యథార్థపు ముత్తెపుడంబుదాల్చి హా
స్తమునఁ బరీక్షసేయుటకుఁ దార్పు యథాయథలౌదు నీకు ము
త్తెములన నంతమచ్చరము దేనికి వారికణంబ చెప్పుమా.

క. రవిమండుఁ డెండ కెండెఁ
దవదహనజ్వాలఁ బిదప దగ్ధములయ్యెఁ
భవదంబుసేకమునఁ బున
రవతారంబెత్తు జలదమా యీ తరువుల్.

క. పరిమితనీరమె కుంభము
భరించుఁ గుంభజుఁడు గ్రోలె వారాన్నిధియే
వరజని యొక్కొకఁ డిటు నిజ
చరితమ్మున మించు నాత్మజనకునిగూడఁ.

తే. అంతిపురి రాచిలుక యాఁగ నాఁగె దరుగ
నరిగె దీపింప నీపింతు వార రత్న
భిత్తి మాటున సకల మబ్బినదిగాని
యది పలుకఁ బల్క వేమి ఛాయాశుకంబ.

చ. ఉతమియుఁదా నొసంగుజల మొక్కొక బొట్టదిగూడ నెందొయే
తరుణమునందొ యాగితఱిఁదారొక్కనుఁగావిరి మేన మోఁదఁబాం
డురము ఘటిల్లు నాపయిఁ గడుంగడు లాఘువ మొందు మేఘుఁడీ
ధర నొకదాతయే ప్రభువతంసమ వీరనృపాలహంసమా.

క. దోసిటఁగల కుసుమంబులు
వాసించుం గేలుదోయి వహ్వా సుమనో
రాసిక్యము కుడియెడమల
వాసించుచునుండుఁ బక్షపాతములేకే.

ఉ. ఈవు చతుష్పథాన జనియించిన యందుల కిట్టి నీడకుం
దావలమైన కల్మి కిటు దట్టముగా ఫలియించు దానికిఁ
నీవు భరింపఁగా వలె వనీజమ దారిన పోవు నెల్ల రె
ట్లే విధి నీశిఖల్ పిడికిలించిన వంచినఁ బండ్లురాల్చినఁ.

క. బండిం బడియుండియు వే
మందిని భరియింపఁ జాలు మదకరి శ్వానం
బెందును స్వేచ్ఛగఁ దిరిగియుఁ
గుందు మొగమువాఁచి పొట్టకూటికిఁగూడఁ.

క. నీ యున్నతియును నమ్రత
ఛాయా కిసల ప్రసూన సంపదయు వృథా
నీయొద్దఁ గలవె పథిక జ
నాయాసంబుడుపు ఫలము లకట యశోకా.

క. పాణిని యైనను గౌతముఁ
డైనఁ బరాశరుని కొడుకు వ్యాసుండయినఁ
నేను దలవంచి మ్రొక్కఁగఁ
బో నతఁడు కవిత్వ తత్వ మూర్ఖగు నేనిఁ.

చ. తఱిఁగియుఁ దా నహేతూ పరులఁ దన్పును గందపు మ్రాను పూరియే
కఱచియు గోగణమ్ములిడుఁ గమ్మని ఱీరము మేఁతకొద్దిఁ దే
ళ్లురకయ తల్లిఁ జంపి కను నున్నతి యక్కట కుక్షిగాములా
పురువులు చచ్చియుఁ వమనముం బొనరించు భుజించు నన్నముఁ

క. పాలకుల పరిగ్రహమే
మూలంబు సమస్త భూతముల ఖ్యాతి కటుల్
వేలాది సంకు లంబుధి
మూలఁగఁ బేర్చాంచజన్యమునకే వచ్చెఁ.

చ. ప్రతి భవనంబునందుఁ బ్రతి వారితటిఁ బ్రతి భూరుహమ్మునఁ
సతతముఁ గాకిమూఁక నిజచంచుపుటమ్ములఁ జప్పరించుచుం
గతుకుచుఁ బ్రేలుచుం దనివి గాంచదు మండిత పుండరీక సం
హతులనె యుండిగూడఁ గలహంసవతంసము తృప్తి గాంచెడుఁ.

క. నళినీకులవల్లభుఁడు క
మలినుల యెద నాఁచికొన్న మధుకరుఁడు పర
స్థల మరిగి విధివశమ్మున
వలచును ధుత్తూరరసమె పరమార్థముగఁ.

క. రాచిలుక సుభాషితమును
వాచా వైభవము శీల వైఖరి రూప
ప్రాచుర్యముఁ గులసంపద
పూచిక తుల్యము బిడాలభూభుజులకడఁ.

క. తల పగులుచు వారికె నీ
జల మొసఁగెదు నారికేళ చటులాకృతి నీ
సలిలముగొన నాకుఁ గడుఁ
గిలియగు శుక రాజ సుతుఁడ ఖేదవిముఖుఁడఁ.

చ. ధర కభిషేక మబ్బె జలధారల వేసవికాఁక తగ్గె ను
క్కటియె దవానలంబు దెస లన్నియు విచ్చె నటించెఁ గేకు లా
దరమున మేఘుఁ డున్నత పద స్థితి లోకహితమ్ము ల్సల్పఁగా
నరయక తద్వ్యశమ్ము శరదబ్ధపర మ్మొనరింత్రు దుర్భిమఁ.

క. కోఁలఁ బాములు కొఱికిన
నూఁతినఁ గొట్టినను గోసి నుఱిమినఁ బలుక
న్నేర భువనోత్తరంబగు
సౌరభమువహించు మలయజము శాంతమ్మునఁ.

క. వెన్నెలగలరేలఁ గలువ
కన్నియతోఁ గూడెదవు పగలు రవికర సం
భిన్న నవదళను బద్మిని
కన్నెటికమువాపె దొతఘటకుఁడవో యళీ.

చ. హరినఖరాగ్ర ముక్తములు నంతట నెత్తుటఁ దోఁగువాని సం
బరపడి మంచిముత్తెములఁ బండిన రేఁగుఫలమ్ము లంచు స
త్వరమునఁ బ్రోగుసేసి యొకవాఁగునఁ జక్కఁగఁ దోమికడ్డి లో
నెఱిఁగియు బోయజాయ యచటే పడఁజలె నయో సుపాణులఁ.

తే. శ్రద్ధతో వినుమొక మాట చాతకంబ
ఘనము లెన్నేని మిన్ననఁ గలవు కొన్ని
భూమిఁ దడుపు వృథా కొన్నిపోవు సిగ్గు
దెఱులఁ బ్రతిమబ్బుకడ నోరు తెఱచెదేల.

క. ఖరకరు నిదాఘుదాహా
జ్వరమున జీర్ణంబు లయ్యెఁ బర్ణమ్ములుఁ బం
డ్లురలిపడె తరులు నీ కృప
మఱులం దారుణ్యమందె మధుమాసంబా.

చ. నను నిజపంజరస్థుఁ గలనాదవినోదు మనోజ్ఞకీరమున్
గనుఁగొను నంతమాత్రమున గర్జిలుచుందు వరే బిడాలమా
తన నిశి తాగ్ర దీర్ఘ రదనంబుల నీ తనువెల్ల వ్రచ్చు దం
టను శునకంబుఁ జూచినయెడం బ్రకటింపవు నీదు శౌర్యముక్.

తే. ఎల్ల దేశాలు తిరిగితి వీవు మధుప
తథ్యము వచింపు పక్షపాతమ్ము లేక
జాజి కెనయగు పుష్పమ్ముఁ జవులుసూచి
గాని కనిగాని మఱి వినిగాని యుంటె.

క. అంతశ్ఛిద్ర సహస్ర మ
నంత శత సహస్ర కంటకావళి బయటన్
దొంతరలిడ భంగుర గుణ
దంతురతం బాయవెట్లు తామరతూఁడుల్.

చ. కలహకలావినోద శునకంబ రణంబొనరింపు మెంగిలా
కులకడ నాత్మజాతులగు గుంపుల డీకొని యంతెకాని నీ
వల గజరాజు రాజభవనాంగణపూజితుఁ జూచి యేడ్వఁగా
వలదిఁక దాన నీకొరగి పైఁబడు మేలును లేదు సుంతయున్.

క. హరియింపుము విశ్వజగ
త్పరితాపము జలద వారిభరనికరములన్
జరుగుమవలఁ గాదే హిమ
కరు కరములనైన మాకుఁ గన్పడనిమ్మా.

తే. మణు లగునుగాక జలధిసంభవము లగును
గాక ధర రాదు తగుపరీక్షకులు లేక
మందప్రోయాంధ్రు తమపల్లెయందుఁ గెంపు
ఱాయి వెలగట్టెదరు మువ్వరాటికలకె.

మ. చిలుకల్ పండినపండ్లటంచు భ్రమరశ్రేణుల్ సుగంధాప్తికిం
గలహంసల్ సరసీరుహంబులనుచుం గాకాదికమ్ముల్ ఖగం
బులు మాంసంబని దూరమందుఁగని పర్వుల్‌దీయు నీమోఁది పు
వ్వులు పైపైఁ గని సాగునే సతతమ్ము మోసం బిటుల్ శాల్మలీ.

క. చెవిటిజనమున్నచోట
శ్రవణామృతమైన పికము స్వర మింపగునే
యవిదగ్ధు లుండ్రుఁ దదభే
దవర్ణమగు కాకిఁ జూడ దైవోపహతుల్.

చ. అనలకణాల నన్నిడి శతాధికవారము లెంతకాల్చినఁ
దినదినవర్ధమాన గుణతేజము నాకు లభించు నీముఖం
బున కిఁక దుమ్మ్రొ ధూళియును బొట్టును ధూమ్రమె కా లభించుటల్
కనఁ బరదుఃఖసంఘటన గండరగండఁడ స్వర్ణకారుఁడా.

క. ఖరకరుఁడు దక్షిణాశఁ
గర ప్రసారమ్ము సేయఁ గటకట తానే
కుఱుచవడుట కా దాతని
కొఱఁతయె కారణము దినము కుఱుచవడుటకుఁ.

ఉ. శారికిఁ బోలె సుస్వర మెసంగునె పించెము నెమ్మొకట్లు చే
కూరునె తేనె చిల్కఁ బొకొ కోకిలబాలక పోతరీతులఁ
గీరముభాతిఁ బాఠక మొ నెమ్మొయి కుందసితంబొ యంచక
ట్లీ రతనాల పంజరము నిచ్చిరి కాకికి నే గుణంబునఁ.

తే. ఒక్క పసిబిడ్డ తనకడ నున్నఁ జాలు
నిద్రగొను నాఁడుసింహమ్ము నిర్భయముగఁ
జుట్టుఁ బదిమంది బిడ్డలఁ బెట్టికొనియు
రాసభికిఁ గేవలము జాగరణమ శరణు.

మ. దళ దిందీవర లోచనా సఖుల కుత్సాహంబుఁ గాంతావియో
గులకుఁ దైన్యముఁ గోకదంపతులకుఁ క్షోభమ్ము వేడ్కల్ చకో
రులకుఁ ముప్పు సరోజినీరమ కెలర్పుం గల్వకుం గూర్చుఁ జ
ల్వలరాయండె హితాహితంబులకు బీజం బొక్క దైవమ్మె చూ.

క. మహితుల కోర్కులు దీర్పఁగ
మహితాత్మ్మల కగును నల్పమతులకునగునే
మహిభృన్నిదాఘ దాహ
ప్రహతికి వార్మ్మచము లోపుఁ బరులోపుమరే.

క. దానార్థులళులు దూరము
గా నైల్యస్థౌల్యములను గాంచి యిదారా
యేనికఁ జేఁడని పరుగిడఁ
గా నయయో యేమిసెప్పఁ గాసరమాయెఁ.

ఉ. మంచు సరోజముల్ కమఠమత్స్యములఁ వలకాంద్రు పక్షులఁ
జెంచులుఁ దూఁడు లేనికలు నీరము భాస్కరుఁ డేదు లెండ్రులఁ
గ్రించుదనాన సర్వము హరింపఁగఁ బేరున కీ సరస్సు క
న్పించెడు వారిదానమున నించుము దీని మహావలాహకా.

క. ఎంతెంత స్నేహరసమున
సంతతము భజింత్రుగాక సాధులు తనుఁ దా
నంతంత తాపమిడుఁ గా
లాంతకుఁడు ఖలుం డహిహా మహాదహనుఁడెకా.

క. హరిణము మున్యాశ్రమమని
పొరపడి చేరితె కిరాతపురి కిట వినవే
నటుకుఁడు కొట్టుఁడు త్రావుఁడు
కటచుఁ డనుచుఁ బల్కు శుకనికాయముఁ గూడ్చ.

చ. ఇరుగడ నుచ్చ లుగ్రధను వెక్కిడి ముందట బోయ వెన్కఁ జి
చ్చెరగొను కాననమ్మ్మ నెటు లేఁగినఁ బైఁబడు జాగిలమ్మ్మ లె
ప్పరుసునఁ గాళ్లుచుట్టుకొని పాయనిబిడ్డలు నిండుగర్భపుం
బరువున నేమినేర్తు నని ప్రస్తుతిసేసెఁ గురంగి శ్రీహరిక.

క. సుమనోలతికల సురత
శ్రమజలములఁ గూడి క్రీడ సలుపుము కానీ
కొమిరె నజాతరజస వ్య
ర్థముగా నవమల్లిమొగ్గఁ దవులకు మధుపా.

మ. తెగనిండం దివియంగ నారి తెగియెక్ దీర్ణంబయెం జాపముం
దెగి పర్వెత్తె శునుల్ దవానలముభీతిం గాలిపోయెక్ వలల్
సొగసెక్ వహ్ని యకాలమేఘసలిలస్నార్తిక నివాసమ్మ్ము చే
రెఁ గురంగాంగన తాను బిడ్డలు నివే శ్రీశానుకారుణ్యముల్.

తే. కొలనిలో నీరుభేదించి వెలికివచ్చు
పనియొకటి తమ్మిమొగ్గ సేయునది విచ్చు
టయును వాసించుటయు శ్రీనిలయ మగుటయు
సర్వ మహిమాంశుపని యంద్ర శాస్త్రవిదులు.

క. పరిణామఘోరమగు ఋణ
పరిణాహం బుభయలోక భయభరితమెకా
సిరిగల్గు లుబ్ధు కినుకకు
నెఱుగాని నరుండె పరముఁ డీ త్రిజగములక.

క. మృదుమధురమరందరుచీ
సదనము సరసిజము వీడి శాల్మలిఁ బ్రేమిం
చెదు మధుపమ యిడుములకుం
గుదురిది మతిలేదె వెతలు గుడువఁ దలంతే.

మ. జల మల్పంబగు బావి నీచము హ్రద స్నానమ్ము కాసారమ్ము
బిలసంకాశము స్వాదుశీతజలమా విన్వాఁక పాద్యంబువే
కలితక్షారము నీచ మబ్ధి బుధికిఁ గండూష మాత్రం బటుం
చలసారంగము మాని కోరు నెపుడే నత్యుచ్చమేఘాంబువ్రు.

క. చుళికితగజేంద్రగండ
స్థలితమదాంబువు కరేణుకల గర్వము గ
ర్జల డులిచినహరి హరిణ
మ్ములకె కటా లోఁకువయ్యె ముసలితనమునఁ.

ఉ. ఓయి రసాలమా యిటు ఫలోన్ముఖవౌటకు మున్నె ముండ్లతో
నీ యొడలెల్ల నింపుకొని నిల్చి తిదేమి త్వదీయశీతల
చ్ఛాయయు మాయమాయె ఫలసంతతి మాట యటుండ నిమ్మిడే
న్యాయము నిష్ఫలుండవయినఁ సుఖసేవ్యుఁడ వౌదువేకదా.

క. అయగుణముల నార్జింపుము
ప్రయోజనము గలదె బయటిబండారములం
బ్రియమైన పాలు లే కెటు
క్రయించనగుఁ బాఁడిమొదవు గంటలమ్రోఁత.

తే. హంస లఖిలాంగధవళమ్ములయ్యుఁ గమల
సమితిగాంచినయంత దూరముగనుండు
లోనఁ జొరఁబడె మధుపసంతాన మార
ధనమదాంధుల కీగతి తప్పదుగద.

తే. కడిమి నూరేఁగుఁగాక పంకజినిమరగుఁ
గాక గోరంటఁ గాలమ్ము గడుపుఁగాక
దిరిసెనను వ్రాలుఁగాక నిందీవరమ్ము
లను మఱచునొక్కొ తేఁటి కాలక్రమమున.

మ. జనియుం బ్రాభవ మిప్పుడేకద విధిఁ ఝుంఝూసమీరంబ యిం
కను నీవుండున దొండొ రెండొ నెల లీ కాసంతలోనే కటా
వనవాటంబులు పెళ్లగిల్లిన వయో వాపీతటాకంబు లిం
కెను దిక్చక్రము ధూళిధూసరిత మై కీడొందె నీ ధాటిచేఁ.

తే. చిగురిడినదాది మామిడిచెట్టు నాశ్ర
యించుకొనియుండెఁ గోకిల యేఁకరిలియు
నది ఫలించినయంత వాయసపుమూఁక
చుట్టుముట్టుకొనియెఁ బిక మెట్టు బ్రదుకు.

చ. నరపతు లాత్మహస్తనళినంబుల మేఁ నిమురంగఁ బైఁడిపం
జరమున నుండి దాడిమరసాలఫలంబులు మెక్కుచుఁ సుధా
సరసజలంబె పేయముగ సంతతపాఠము రామనామమై
పరఁగియుఁ బర్వుడుంజిలుక స్వాంత మయో తనపుట్టుకానకుఁ.

క. నిజముఖమున బహుధాన్య
వ్రజము హతముసేయఁ జాలి పతనసహజతా
త్మ్రజని యగు ముసలమునకుం
గుజనునకు సతమ్ము నేటికోళ్లు ఘటింతుఁ.

చ. తల ధరియింతు వుగ్రరవితాపము దుస్సహమ్ముఁ నిదాఘువే
ళల వడఁబడ్డపాంథుల ఫలమ్ములు నీడ లొసంగి ప్రోచె దె
వ్వ్వలనను భూరుహంబ ధృతివాయకు నీ యశ మంతకంత కు
జ్జ్వలమయి ప్రాకుఁబో దశదిశాకము లైన త్వదీయశాఖలఁ.

క. కాకులగూఁట వసింపుము
కోకిలమా టెక్కలింత కూడినదాఁకన్
నీకు వసింపఁగ వసతుల
నేకములు రసాలసాల మెందేఁజిక్కున్.

ఉ. గందపుఁగొండ వాయసపికమ్ములులూకకపోతముఖ్యముల్
మందలకొద్ది నుండుననుమాత్రఁ బ్రయోజనమేమి నెమ్మిరొం
డం దొకమూలనుండియు నహో యొక కేకయిడంగ సర్వపుం
బందమువీడి చందనము భాసిలు సర్వజనప్రమోదమై.

క. హాలహాలమా దారుణక
ర్మ్మాల కేనే గురుఁడననుచుఁ బొగరూనకు నిం
దలకడచి పరశ్శతములు
గలవు దురాయామములాడు కష్టపుమాటల్.

ఉ. శ్రావెద విప్పపూరసముఁ దామరపూల రమించుచుండుఁ గ్రొ
మ్మావిమధూళి సాపడెదు మాధవికామధువ్రత వసంతమం
దీవు భుజింతు వో మధుప యిప్పు డిఁకేమని కొంతమల్లెలం
దీవరపాటునన వలచితిర్గెద వింతదురాగ్రహంబొకో.

క. జననము గజేంద్రుమూర్ధము
జనపతుల మణీమకుటము సదన మెవండో
యనభిజ్ఞుఁ డాదరము సే
యనిమాత్రన ముత్తియముల యపరాధమొకో.

క. శ్రీవిష్ణు వతనిపట్టపు
దేవియు భాస్కరుఁడు బ్రహ్మదేవుఁడు నీకుం
గేవలబంధులు మంచుం
దూవరము ప్రకట తప్పద్రోచిరె నళినీ.

క. చనుచేయి సుప్రభాతము
చనుదెంచుం బ్రొద్దువొడుచు సరసిజము హసిం
చుననుచుఁ గోశగతం బళి
యనుకొను లోపలనె యేనుఁగబ్జినిఁ ద్రుంచెఁ.

చ. సుర లమృతమ్మ్రుచేత మధుసూదనుఁడుఁ సిరిచేత దేవతా
తరువులచేత నింద్రుఁడు సుధారుచిచేఁ బరమేశ్వరుండు ని
ద్ధర మరియాదచే నుదరధామముచే గిరిజాగ్రజుండు సం
బరపడి రంతెకాని ననుఁబట్టి మహాముని త్రావ నడ్డిరే.

క. ఘనుఁడా వివేకివేకద
వనధి వృథా కురిసెదేల వాఃకణమాత్రం
దనివొంది చిరము నిన్నే
కనిపెట్టుకయున్న చాతకముఁ గనవొకో?.

మ. క్రియతిం జెప్పఁగరాని శోభగల వంగీయైకవారాంగనా
నయనశ్రీ గని పుణ్యజీవులు విడెఁ ధైర్యమ్ము సారంగముల్
ప్రయి సైరించి తదీయచారుకుచగర్వశ్రీకిఁ దా మోడియుం
గయిపుం దాల్చుఁగరుల్ పరాభవ మెదంగైకోరు మూర్ఖాధముల్.

క. సురభీకృతహరిదంతము
పరిమళముం గలవు నేత్రపర్వము నీ రూ
పు రసాలమ యిటు లయ్యెను
నెరియించుం ద్వత్కఠోరహృదయగ్రంథుల్.

క. గుణములచే నున్నతుఁడగు
మణిసింహాసనము లెక్కమాత్ర నెటులగుఁ
ఫణి వైరి యగునె బలిభుజ
మనయముఁ బ్రాసాదశిఖరమందే యున్నఁ.

క. గురివెందసరులు కొప్పుల
ధరియించి చరించు బోయతల కాకరమా
పురి ముత్తెపుబేహారులు
దొరకరనం దద్దుణజ్ఞధురు లెవ్వరికన్.

చ. హిమసమయమ్మునం దమకమేచ లతాశతసేవనావ్యథం
గుమిలితినంచు దైన్యమునఁ గుందఁగనేల వృథా ద్విరేఫమా
సుమనసులాత్మ మెచ్చెడి ప్రసూనబుతూదయ మయ్యె నిట్టి ప
ర్వమున రసాలసాలమకరందధురుల్ ప్రవహించు నేఁటికై.

క. మణిగని యడుగునఁ దాల్చుచు
ద్దృణముం గనినంత నెత్తినిడు జడధి కెటుల్
గుణరసికత గలుగు నయిన
మణిమణియే తృణముతృణమె మర్మజ్ఞులకున్.

చ. తళతళలాడు చిత్రగతతామరసమ్మును జూచి దాని రం
గులుగని యాత్మ కక్కజము గొల్ప మధువ్రత మందుఁజేరి కా
ల్నిలుపఁగఁ దావిగాని మధులేశముగాని తదీయమైన కో
మలతయుఁగాని కాన కభిమానమునన్ రొదవెట్టుచుం జనెన్.

క. ధారాధర ధారాభర
నీరమునన్ ధరణియెల్ల నించెడి నీకున్
భారమొకో చాతకముఖ
పూరణమున కొండొకెండొ బొట్టులొసంగన్.

క. చెవిదెబ్బ దినియుఁ గరిచె
క్కు వెంటఁ దిరుగాడుఁ జుట్టుకొని భ్రమరము దా
న విమూఢాంధవిలోచనుఁ
డవమానమ్మును గణింపఁ డధముండగుటన్.

తే. నిశలఁ బద్మినిఁజేర బందివడుఁ గర్ణ
తాడనప్రాప్తి గజదానధార కరుగ
సంపఁగిం జేరుచో నిఁక జావెమూడు
నెల్లకడ దుఃఖమే తేఁటి కీజగాన.

చ. కమలజుఁ డొక్కసారభము కాఁపునకే విషవిస్ఫురత్ఫణో
గ్రములగు త్రాఁచులఁ నిలిపెఁగాఁ బ్రతిశాఖకు నింక దైవ యో
గమున ఫలప్రసూనముల కల్మియెకల్గిన నెట్టి రక్షణ
క్రమము ఘటించునో యెఱుఁగ గంధవనీజము యేమనఁ వలెఁ.

క. శిరసావహించుకొనుమిఁక
నిరతము సేవింపు మెంతస్నేహముతోనేఁ
దరుణీకచనిచయమటుల్
దొరఁగునె తన కుటిలవృత్తి దుర్జనుఁడెందుఁ.

చ. ఇలఁగల తాపమెల్ల హరియింతువు శుక్తులయందు ముత్తెముల్
మొలవఘటింతు క్షేత్రతలముఁ జలసిక్తమొనర్తు చందనా
దుల నిగురొత్తఁజేయుదువు తోయనిధిఁ లవణాంబు వానియుఁ
జలదమ విశ్వజీవనమొసంగెదు నిఁగొనియాడ నేరికౌ.

క. దినకరనిశాకరుల లే
మినిఁ గూర్చి వచింపఁదరమె మిడుకుచు వారల్
దినరాత్రివిభాగముచే
ననయంబును దిరుగుచుందు రంబరధరులై.

తే. పామరులునివసించు కుగ్రామవాటి
జడుఁడెవఁడు నాఁటె నినుఁ జెప్పు చంపకంబ
యెందు వనశాకములు కడు నెదుగుననెడి
కోర్కితో నీ చివుళ్లెల్లఁ గోయుచుంద్రు.

క. తమలపుఁదీవియ ఫలపు
ష్పములిచ్చునె పూచునొక్కొపనస ఫలితమా
నె మొగలి యొకటియుఁ బూజా
ర్హ మగునె కదళీ ప్రశస్తి యన్నిట నీదే.

ఉ. నాకుఁ శ్రీ యని విష్ణుఁ డింద్రుఁ డిఁక జింతారత్నపుం బీఠమే
నా కంచుఁ సుధ మాకటంచు సురలుం జంద్రుండు నా కంచుఁ గం
తేకాలుం డఖిలమ్ము దోఁచుకొన బం ట్లేకాని వార్ధి రుపా
పాకుండై చుళికించి త్రావు ఋషి నెవ్వండైన వారించెనే.

క. ఊసరవివరములఁ బయో
రాసులు వీచికలెసంగ వ్రాలి కురిసెదే
కాసంతయుఁ గురియ వయో
భూసారముగల్గు పంటభూముల జలదా.

చ. అళికులబాలలోలకుసుమాంచితమై మధురప్రవాళమై
పొలుచు రసాలసాల మటు పోవిడి తిక్తరసప్రపూర్ణహ్మ
న్నిలయముఁ గాకభోజ్యమగు నింబవనీరుహ మెక్కి యిప్డయో
పలుకవు మానమూని పికబాలక యింముఁ బనేమి చెప్పుమా.

క. చలివేళఁ గుందకుట్మల
ములఁ గాదని యెందుఁ బ్రొద్దుపుచ్చితివో య
న్నళిని పరిహీణపరిమళ
యళి నీకురుచింప దేమియనఁగల దింక.

తే. కోకిలమృదుస్వనముల నిరాకరించి
భేకముల కర్కశధ్వనుల్ స్వీకరింతు
వమలగంగాజలము వీడి యబ్ధిలవణ
జలము సేవించెద విదేటి తెల్వి జలద.

క. జలజావతంస ముక్తా
ఫలాయమా నాంబుబిందుభంగతరంగా
కలహంసవతంసములో
కొలఁకా దూరవబకములో కూర్చుధనమ్మ్నిల్.

చ. మృదుఫలముల్ భుజించితిమి మెత్తని మేలి చివుళ్లపాన్పులం
దొడిఁగితి మిట్టి నీడబడి నొప్పెడు చల్లనినీర మానుచున్
మదిమది విశ్రమించితిమి మార్గతరూ సుమనోనురాగ మే
మిది సెలవిమ్ము పోవుదుమె యింకొకసారికి దర్శనంబగున్.

తే. పిశునతాజీవి యానన వివరమందు
నాల్క నెపమున సృష్టించె నాగుఁబాము
నలువ కాదేని యదిసుంత నాకినంత
మడియునెట్లు హతాశుఁడై మంత్రమూర్ఖ.

చ. జలముల కీవ యేలికవు సర్వమణీఖని వీవ నేలతా
ల్పులకును బ్రాణదానమిడు పుణ్యుఁడవీవ మహాత్మకోటి కౌఁ
దలరతనంబు నీవ యిటు దగ్గఱఁజేరఁగ నీనిచో నిఁకం
గలఁడె జనమ్ము నాదుకొని కష్టములం దొలఁగింప నొక్కఁడున్.

క. నీ కుసుమము తావికి సవ
తే కర్పూరచందనములు మృగమదమును మా
వీ కలదొసఁగిదె చూడవు
కోకిలకాకములలోని గురుతాలఘుతల్.

తే. గుణములు గుణజ్ఞులంజేరి గుణములగును
గుణవిహీనులఁ జేరి దూషణములగును
మధురరసహృదయమ్మ్నిలౌ నదులు జలధి
యందుఁ జేరినచో నపేయంబులగును.

తే. అఖిలవిషయమ్ములను లోలుఁడయ్యు వీడఁ
డాత్మబోధామృతము రుచు లాత్మవిదుఁడు
వాద్యలయతాళసంగీతవశ్యుఁడయ్యు
మాళితటఘటరఁ యేమఱునె నటుఁడు.

మ. హరికిఁ జెజ్జ దిశాకరుల్ మునుఁగుచో టద్రుల్ వసింపంగ నా
దరు వెందుండుఁ దిమింగిలప్రభృతిమత్స్యవ్రాత మెచ్చో నిజో
దరముఁ నింపుఁ బయోద మిందురవు లెందం గ్రుంకుచుం దేలుచుం
దురు పర్యాయత నట్టివార్ధిదొసఁగే తోయం బపేయంబయ్యెఁ.

క. రసమతియుం గార్వాస
ప్రసవమ్ములు చూడ మిగుల భాసించు గుణ
ప్రస్తుతము తదీయజన్మం
బసకృత్పరగుహ్యగోపనాలయ మగుటఁ.

ఉ. చందనచంపకామ్రతరుసంతతి గూల్వ వెదుళ్లు వెంపఁగాఁ
జంద్రకిహంసకోకిలలఁ జంప శుకంబటు కాకిఁ బ్రోవ దం
తీంద్రమునమ్మి గాడిదఁ గ్రయించఁగఁగ ప్రమ దూది నొక్కరీ
తిం దులఁదూఁచు బుద్ధిగల దేశనివాసులకుఁ నమస్కృతుల్.

క. భూపులు దురాసదులు పెనుఁ
గూపమ్ములగతి నగాధగూఢహృదయు లే
ప్రాపున గుణగతఘటకదు
రాపులు వడయుదురు జీవనామృతరసమునఁ.

చ. తఱుతఱుఁ బొఱుచుం గుసుమితంబగు బొలరసాలభూజమున్
దొఱుఁగి ఫలించుమాత్రమునఁ దుఱ్ఱున నీపిచుమందవృక్షమున్
బరుషరవోగ్రవాయసనివాసము చేరి జడాత్మ యెట్లు సు
స్వరమునఁ గూయుచుంటి కలవాణి వృథా చన రాజకీరమా.

తే. ఎవనిజీవాణువులు సంగ్రహించి యిట్టి
ఘనపదము నందుకొను శక్తిగంటి వబ్ది
యేఖిపోఁగాలమయ్య నీవిప్పు డతని
మీఁదనే యుటేమెద వెంతమిడిసిపాటు.

చ. మణుల కివే నమస్కృతులు మంగళమయ్యెడు విద్రుమద్రుమ
ప్రణుతవనీతలమ్మునకు భద్రముగాత పయోధి ముత్తెపుఁ
జనియగు శుక్తిమాల కిఁక సర్వధనమ్ము లభించినట్లె యే
వ్రణమిడకే భవజ్జలచరంబులు నన్విడిఁ జాలు నంతియే.

తే. గుణమును దహించు స్నేహనాశనమొనర్చు
పాత్రమునుగూడఁ జేయు నపాత్రముగను
మలినముగఁజేయుచుండు నమలమునైనఁ
గుజనజనమైత్రి దీపపుఁగొడి విధాన.

మ. తతదావాగ్నిజటాలభీషణచలజ్జ్వాలావళీసంగళ
ల్లతికావ్రాతముతోడ మూఁడుచు సమస్తత్కోరుహంబుల్ హతా
హతమాచుండఁగ నేమిరా సిరిమదం బంభోద భూభృచ్ఛిర
స్తతి నీ జీవము వమ్మునేసెదు వృథాధారాంబుపూరంబుల్ల.

క. ననువిడి షడంఘ్రి చుంబిం
చెను దుమ్మిసుమమని మొగలి సిగ్గిలవల దే
మన పసువౌను జతుష్పది
కనఁగ షడంఘ్రులకుఁ బసువునరయగు టరుదే.

తే. తీయగనున్నను గోప మ
జేయంబగు శాంతిపడఁడు చేఁదుగనున్న
మాయురె కఫరోగి కహా
దాయాదుఁడెకా ఖలుండు తత్తత్కృతుల్ల.

క. కరధృతదండుఁడు జముగతి
హరియటు సగదుఁడు శశాంకునటు వక్రుం డీ
శ్వరుఁబోలె విరూపాక్షుఁడు
జరచేఁ బాపియును దేవసదృశుఁడుగాడే.

చ. ఘనతరతుంగ భూధరశిఖాస్థితినున్న మహామహీరుహ
ప్రణుతఫలంబులం దిను సపక్షములౌ బలిభుక్కు లుగ్రవా
రణగణగర్వదారణపరాక్రముఁడయ్యును హీనపక్షుఁ డౌ
టను గృశియించుచుండె నకటా మృగనాథుఁడు తత్తరుస్థలిన్.

క. అంతకుఁడైనను జీవుల
కంతసమయ మరుగుదెంచు నంతవఱకుఁ దా
శాంతించుఁగాని యంతక
హంతకుఁడగు నుత్తమర్ణుఁ డాఁగడు క్షుణముక్.

మ. ప్రణుతావంధ్యరుషంబు వేని పటుగర్జాఘోష ధైర్యద్రు మా
రణ మింకించె దిశావశేంద్రమదధారావాహినుల్ దైవసం
జనితాపద్దశఁజిక్క నా హరి సటా ర్భూటం బయో నేఁడు క
ర్షణముం జేయుచునుండెఁ గేలను జరాసంజీర్ణమాతంగముల్.

క. ఖరకరుఁడు దక్షిణాశా
గరప్రసారమ్ముసేయఁ గటకట తానే
కుఱచవడుటగా దిఁక నీ
కొఱతయె కారణము దినము కుఱుచవడుటకున్.

చ. అణువులకంపె సాజముగ నక్కట తేలిక యయ్య నెందునున్
గణనకు రాక నిత్యమును గాళులక్రిందను నల్గి భూమిలో
నణఁగి విలీనమై హతమహానిల నీ పెనుగాలి నీరజః
కణములు తుంగ భూధర శిఖాతల సంస్థితి నందె చూడుమా.

100

క. సుమనోసంగతిచేఁ గీ
టమును మహీధరశిరస్తటముపయి నధిరో
హము సేయు శిలయు దేవ
త్వముఁ గను మహితప్రతిష్ఠితంబగు నేనిఁ,

క. నిలుచుండఁగరా దధములఁ
గలిసి చనంగూడ దొక్కటుణమేనియు లో
కులు లోన శౌండినీకర
కలితక్షీరమును మదిరగాఁ దలఁతురెకా.

చ. అతిబలుఁడౌ సమీరుఁడు నిజాంతికమేఁగ హితార్ద్రతిఁ రసా
లతరులు శారికాపికకలధ్వనివాక్యములఁ నుతించు న
మ్రతమెయి కంతమం దొక సురాభరభాండముదాల్చి నిక్కెదీ
గతి మతిహీన తాళహతకా మహితాత్మ్నల కేమిలోటగుఁ.

క. కోఱలు గనరావు ముఖ
ద్వారమ్మున హస్తమందుఁ బాశమ్మును లే
దౌరా ఋణదాతల ముఖ
మూరయు జనములకు హృదయ మల్లాడుఁగదా.

చ. హలహలమా త్వదాశ్రయమహాస్థితి యేమన నుత్తరోత్తరం
బలఘువిశిష్టతాపదము నందఁగఁ జాలితి వట్లు తొల్తగా
జలధియురమ్మునం బిదప శంకరుకంఠమునందు నిష్ఫలా
ఖలుల ప్రసంగవాక్యములఁ గాఁపురముండెదు సుస్థిరమ్ముగఁ.

తే. వీణవంశాశ్రయమునఁ దుంబీఫలమ్ము
వెలఁదుల ఘనస్తనములు చుంబించుఁగాదె
యుర్వితలమం దనార్యసంయోగవశత
రాత్రిచరుఁడును రక్తమ్ము ద్రావుఁగాదె.

క. ఏఁగుఁబయికి స్వల్పమున న
ధోగతికిం బోవుచుండు స్తోకమ్మ్ననే
యీగతి సమానముగఁ దులఁ
దూఁగుఁ దులాయష్టి తోడ దుష్టాత్మ్మండూ.

ఉ. అంతటి లోకమిత్రుఁ డఖిలాబ్జవనీకులబంధువే కటా
సాంతముఁగ్రుంకు భాస్కరుఁడు సాధ్యమె దాఁట విధిప్రణీతముఁ
శాంతివహించి ధైర్యగుణసంగతి వీడకు చక్రవాకి ధీ
మంతులువోలె దైన్యగుణమాంద్యలు కష్టము లుత్తరింతురే.

క. చిలుకలు బందింబడఁ గా
కులు స్వేచ్ఛగఁదిరుగు నెట్టిగుణమున్నను రి
క్తులకు నధోగతియే ని
ర్జలఘటములెకాద నూఁతఁ జనుఁ బతితములై.

చ. తనపతిమెక్కియూసిన పదార్థములే తిని తత్కరావగా
హనపరిభుక్తశేషకలుషైకపయస్సులె స్రావి ముక్తమృతిం
గనిన కరేణువే సుకృతి కన్నులఁజూడదుగాన బంధన
వ్రణభయవిహ్వలంబయిన వల్లభునాస్య మనర్హదాస్యముఁ.

తే. పెఱుకు మామూలముగ వట్టిపేఱు దాని
సార మవనీగతముగాన మారుతంబ
యెల్లకడలును బరిమళవేల్లితముగఁ
జేయు నీమాలతీలత చెనకవలదు.

క. ఒకచిను కకలంకము గొం
తుకయెండినచాతక మ్మెదో కనుగొని దా
నికి నోరుదెఱువ నది వే
ఱొకచోటం బడియె గాలియూఁపున నకటా.

క. సన్నతులు జీవనముగొను
చున్నప్పుడు పిదప మఱల నున్నతు లగుచుం
డ్రొన్న ఘటీయంత్రంబున
కన్నలొ మఱి తమ్ములొ దురాయాములిలన్.

చ. నిను వెనుదన్ని సంతతము నిల్చినమమ్మ్మ విచిత్రరూపులం
గనుఁగొని యెట్లువీడెదవు కాదని యక్కట వీడెదేనియున్
వినుమొక మాట దీననగు వెల్తియు నష్టము నీకెకాని నా
మనుగడ కేమిలోటు నృపమాళుల నుందును నీలకంఠమా.

క. ధరణిజములు శాఖాశత
భరితమ్ములు కల వరణ్యభాగములందుం
బరిమళభరమిళదళికుల
దళితదళంబులగు తరులు తఱుఁగేకాదా.

చ. అలసవిలోచనమ్ముల వనాంతరమందున నిద్రగొంచు ముం
గలఁ గల కొంగ నారసియుఁ గన్నులుమోడ్చెమృగాధిపుండు త
ద్బలవిభవం బెఱుంగుట నపాస్తమనోభయ గానఁ గంటిఱె
ప్పలయిన నెత్తలే దతనిభామిని యేమిపరాక్రమం బొహొహా.

క. హరి కెవ్వరు సంస్కారము
గఱపిరి పట్టంబు నెవరు గట్టిరి వనిలో
గురుశౌర్యార్జితవనమృగ
పరివారుం జూచి యతనిఁ బ్రభుతయె వలచెన్.

క. విత్తజ్వరపీడితులగు
మత్తుల కిల శాంతి మంత్రవ్రాఁకుల నగునే
చిత్తటి వర్షాశతముల
నెత్తటినే నంకురించునే గండశిలల్.

క. నిరతం బరణ్యమున మద
కరిబృంహిత మూలకించి కడపు బ్రదుకు కే
సరి కీట లేదని తలఁతుం
గరీంద్రపలకబళనములఁ గడపుచునున్నఁ.

శా. వైదుష్యమ్ము త్యజించి జేనికడఁ గైవారమ్ము గావించి నాఁ
డీదుష్టాత్మున కిమ్మహాపదవి నూహింపంగ రానట్టి దే
నే దిక్కై పడరానిపాట్లుపడి యట్లిప్పించితిన్ నేఁడు నే
చేఁదైపోయితి పాదుచిక్కి యెదురేచెఁ వేనితోఁ జెప్పుదుఁ.

మ. అలవోకఁ నిజబాలకేళితతి మున్నాషాఢ కాదంబినీ
జల ధారా పరిధౌత ధాతుగిరులఁ సాఁగించె లీలాయితం
బల పంచాస్యము నేఁడు శైల శిఖర వ్యాపాత భగ్నాంఘ్రియై
యలుకఁ బాణిగ్రసించు మాటికి శివాహంయు ప్రరావంబులఁ.

చ. కడుగఁగలేదు దుమ్మైనఁ గాకయుఁ దీఱదు దాహమూఱి దె
క్కఁడయిన స్వేచ్ఛగాఁ దిరిగి కందములం దినఁగాదు కేళిమా
టడుగకు కేలుసాఁచి యెపుడైనను బద్మిని నంటనైన లే
దుడుగ కకారణంబయిటు లో చెలజుమ్మని మూఁగుఁదుమ్మెదల్.

క. ఇది వాసిరెడ్డి పయసా
ముదన్వదుదయేందుచేత నున్నతకవితా
పదవీమతిచే నన్యా
పదేశ మాంధ్రీకృతంబు ప్రాస్తావికనా.

భామినీ విలాసము

శృంగార విలాసము

మ. అల రాహుగ్రహరోషశంక గనరా దావంతయుం బొండిమా
కులభావం బనరాదు చూడము కలంకుం బొత్తు నీ మోమునం
దెలనాఁగా యిపు డిట్టిదట్టిదని యూహింపంగ దుస్సాధమా
వెలుఁగేదో యొకఁ డెల్లెడ దినదినాభివ్యాప్తియే కాంచెడున్.

క. విరిఁదమ్మిసరము మిక్కిలి
పరుసము పేరునకె మార్దవంబులు తూఁడుల్
తరుణీ నీ తనుకాంతిం
బరికించిన నేటికింక పల్లవగాథల్.

చ. స్ఖల దురు ఘుర్మవారి కణికా గణ శాలి కపోలపాళి నూ
యెలవలెఁ గర్ణకుండము లిట్టటునూఁగఁగ వందనీయమా
యలయికఁదూలు నాఁటి మదిరాక్షి యొకానొక రమ్యరేఖ లోఁ
దలఁచిన నెందులేని ప్రమదంబొకఁ డీరిక లెత్తు నిప్పుడున్.

తే. గురుజనభయమ్మ్మి నన్నుఁ గన్గొనుతలంపు
నెడఁద గలఁగింప నుత్తలపడు మృగాక్షి
దర దళిత సరసిరుహ సుందరములైన
మధుర నయనాంచలము లహహా మఱువఁబోను.

క. క్రమముగ బదరామలక ఫ
లములయు దాడిమఫలంబులయు సిరిగొనుచున్
సమముగ బలిసిన నీచను
లమాంత మిభకుంభలక్ష్మి హరియించుఁ జెలీ.

క. సవిలాసాలక తావై
శ్రవణరమా సంగతాభిరామం బగుటన్
భవదీయకపోలతలం
బువిదా నేఁదలఁచువాఁడ నుత్తరదిశగాన్.

ఉ. వేకువవెల్లు గాంచి కనువిచ్చుచు నూడిన నీవిబంధమున్
నైకముడిన్ బిగించుచుఁ జరాలునఁ బానుపు డిగ్గనెంచు నా
లీక విశాల లోచన జలేజ మృదూదర సోదర ప్రభా
శ్రీకము నాభిశిల్ప మెదఁజేరి డిగంజన దెన్నఁడేనియున్.

క. లీలగ జంబీరఫల
శ్రీలను లంఘించి పైడి చికిలికలశముల్
వాలిచి నీ చనులిపుడో
బాలా కనకాద్రితోడ స్పర్ధవహించున్.

చ. గురువు లుషఃప్రణామమిడు కోమలిఁ బుత్రులఁ గాంచుమో తలో
దరి యని యాశిషంబులిడఁ దత్పరతామతి నాలకించి యా
సరసనెయున్న ప్రాణవిభు చక్కటికిం జకితాక్షి దారిచెం
బరమముదాదనైకభరభావతరంగితముల్ దృగంతముల్.

తే. పయికిఁ గోపమ్ముతోఁ దనపయిని లేని
పోని నేరమ్ము మోపి నేఁ బోఁదలంపఁ
బరిపతద్బాష్పకలుషచాపలదృగంత
కాంత యంగీకరించె నా కపుడెల్ల.

క. సాయంసమయమ్మునఁ గం
దోయి గృహద్వారమందు నూలుకొలిపి య
డ్డే యిల్లుసేరు ననుఁగని
యాయతలోలాక్షి వికసితానన యయ్యెన్.

క. చెలు లడుగో నీమగఁడని
పలుకఁగ నులికిపడి మొగలివాకిలిదనుకఁ
దులదులఁజని వెన్నెలవలె
చెలి నాకనుదోయి చల్లఁజేయుటయెపుడో.

చ. లలిత వినూత్న సాంధ్యకమలంబులకుఁ సయిదోడుతై సిరుల్
తొలఁకెడుచూడ్కులఁ మనసుదోఁచిన నాఁటిలతాంగియూరుపుల్
పలుకని లేఁతనవ్వు నకలంక సుధా మధు రాన నేందిరా
విలసన మయ్యయో హృదయవిభ్రమముం బొనరించు నిప్పుడుఁ.

క. ఆటలతొందఱులో నా
మాటలె యాళులకు మాటిమాటికిఁ జెపుచుం
బాటలగంధి దవుల నా
మాటలు సడికట్టి మెఱుపుమాదిరి మెఱసెఁ.

చ. కలితకురంగనాభతిలకం బిడి మోమున సంజవేళ నె
చ్చెలి నగుమోముతోడఁ గయిసేయుము సౌధశిరఃప్రదేశముం
గళకళలాడుచుం దెలివిగాంచును గైరవకాననంబు లా
శలుతమమోములం గవియు సంతసముం బ్రకటించు నెల్లెడఁ.

క. చనుమొన కేలఁబుణికి రి
వ్వున దూరమ్మరుగు ప్రియుని ముఖపద్మము సం
జని తారుణ కోణ విలో
చనమ్మిలం జూచిచూచి సతి యూరుకొనెఁ.

తే. తనప్రియుని వక్షమున సవతాలుకంత
హారచిహ్నము గాంచి లోలాక్షి యతని
యంసమునఁ దొల్తఁజేర్చిన యాత్మబాహు
లతిక నాకుణమం దూడలాగికొనియె.

క. తనచుట్టు గురుజనం బు
న్నను జెక్కిలిగోకునెపమునన్ నాపయి జ
వ్వని దర సందర్శిత కాం
చన బాహానాళ నెరపె నయనాంచలమ్ము.

చ. మడఁగుచు గడ్డమంటి బతిమాలినఁ గన్నులు జోతులయ్యె నే
నడుగులవ్రాలి మ్రొక్కినకటా నులివెచ్చని బాష్పబిందువుల్
జడిగొనె నిప్డయో బ్రదుకె సంశయమయ్యెఁ బ్రయాణమైన నే
వడువునఁ దృప్తిసేకుఱునో భామిని కేనెఱుఁగన్ రవంతయున్.

క. గురులనడుమ నుండఁగ నే
సరసిజకోరకము విసరి చల్లఁగవేయన్
దర కుండల తాండవ సుం
దరముగ భ్రూలతిక గుంచి తన్వికలంగెన్.

చ. కరుణవిహీన మాయికుఁడ కల్లయెసర్వము చాలుఁజాలు నీ
యరసము చేలచెంగు విడుమంచు నిరంతరబాష్పవర్షముల్
గురియ నిరస్తభూషయగు లోలవిలోచన నాకుఁజూప నె
వ్వారుగలరాప్తు లిప్డు గుణభద్రమ నిద్దుర నీవుదక్కఁగన్.

తే. చారులోచన నగుమోము తీరమందు
నీరమునఁ బూర్ణవికసితాంభోరుహమ్ము
గాంచి యిరుగడఁ బరుగిడుఁ గమ్మఁదేనె
పెరకు మొగమువాఁచిన తేఁటిపిల్లమూఁక.

క. హరువిల్లెక్కిడి బంధుల
పరితాప మడంచి యెట్టిపాటును లేకే
పరిణయమాడునొ లేదో
తరుణుఁ డితఁడు జనకరాజతనయను సీతన్.

క. ఎందాఁక నా యెడందఁ
సుందరి క్రేఁగంటి వాడిచూపు సుడియదో
యందాఁక స్మృతిపురాణ
చ్ఛందోజ్ఞానమ్ము బిగువుసడలక యుండుఁ.

చ. కినుకను బైటికేఁగి నడికిన్నిశ వెండియుఁ జేరి తల్పుచెం
త నిలిచి పేరుదాఁచి యొకదబ్బరపే రెఱిఁగించినంతనే
తనమదిలోన నేననుచుఁ దాను గ్రహించియె కాతరాక్షి వ
చ్చెను మెలమెల్ల యిల్వాడలి శ్రీసతి సాత్కృతయైన రీతిగఁ.

క. అరమోడ్చిన కనుఁదామర
లరవంచిన కంఠభాగ మవిరళ నిశ్శ్వా
స రభసగాత్రంబగు సుం
దరిసురతోత్సవము చిరముఁ దలఁచుచునుండుఁ.

ఉ. గందపుఁగొండ సర్పములు గ్రాయు సమీరణముల్ కృతాంతముల్
సుందరి వీవసాగె నిఁకఁ జొప్పడునే బ్రదుకాస నాకు మా
కందమువాళి మంజులముగా నిటు గుంజితమున్ బొనర్చు నిం
దిందిరమున్ గటా యసురె తీయుచునున్న దిఁకేమి సెప్పుదుఁ.

క. గురుజనపరివృతయై యీ
సరళిన తన యిల్లుసేరు చకితాక్షి ననుం
జిఱునగవునకుఁ బొమముడి
గిఱియిడి మెడద్రిప్పి కనిన కీలు దలంతుఁ.

తే. ఎదపయిని నాఁచుఁదీవెలు పొదల మాటి
మాటి కటునిటు ప్రక్కలు మార్చుకొనుచు
సఖులయం దాత్మసఖుని ముచ్చటకుఁ గడఁగు
చెలివలఁకుఁ దార్చె సతి జాలిగొలుపు దృష్టి.

క. తనచిబుకము నా మోమున
కనుకూలముగా ఘటించి యక్కున శయనిం
చినసతి నాఁడట్లింద్రుని
ఘనరాజ్యశ్రీనిఁ గ్రిందు గావించెఁ గదా.

చ. సుమశరుపోరిలో నలసి సోలిన లేజవరాలి యాస్యపుం
గమలమునుండి వెల్వడు నికామ మనోజ్ఞ నకారముం బలెఁ
సమధిక వేదశాస్త్రకలనంబును భారత సంహితాది పా
ఠములును దాపశాంతి నకటా ఘటియింపఁగఁ జాల వంతగఁ.

క. పరిపరిఁ బ్రార్థింపఁగ ని
ద్దుర వేకువజామునందుఁ దోడ్తెచ్చిన సుం
దరిచిబుకమంటఁ బో న
త్తటి నహిమాంశుండుఁ గూడ దయదప్పెఁ గదా.

సకలకలారస మ్మ్రోపనిషత్సుధ గ్రోలితి గీత సర్వమున్
నికషణముం బొనర్చితి మనీషిక యన్ నికషంబుమీఁద నిం
తకు నయయో శశాంకముఖి నా హృదయమ్మ్మునువీడి సుంత బై
టకుఁ జన దేమనందు నకటా యనురాగతమోవికారమున్.

క. అవలీలగ నీ చెక్కిం
గవ లవలిం బుక్కిలించుఁగద నిజకాంతిం
బువ్వుఁబోఁడి యాధు లెల్లెడఁ
గవియుచుఁ దెలిఁదమ్మ్మలందె కాఁపురముండున్.

తే. కుచకలశముల నడుమ నా గోటినొక్కి
నొడలు పులకింప మెలమెల్లఁ దడవి కనుచు
కిటికిలోనుండి నేఁ జూచు కిటుకుగని త
లోదరి నతాంగియై యింటిలోని కుఱికె.

క. తరలించు దెసలచీఁకటి
తరుణీ హరియించుఁ దాపతప్తుల చేతఁ
పరితాపము తమ్మలసిరి
పరిముద్రితముం బొనర్చు భవదాస్యరుచుల్.

చ. పొడమిన క్రొత్తజవ్వనపుఁ బోహణపుంబనిచేతఁ గొంకుచుం
గడిమియు శీలమున్ బలముఁ గాంతియుఁ గన్గొనఁ గ్రేళ్లు వాఱుచున్
ముడుచుకొనున్ వికాసమునుబొందు రఘూత్తముచెంతనున్న య
ప్పుడు జనకాత్మజానయనపుల్లసరోజరమావిలాసముల్.

క. తరుణుల గరువపుఁజన్నుల
పరముం గావించి గౌరవమ్మును లఘుతన్
వరియించు నవయువల జ్ఞా
నరహితధైర్యంబ నీకు నతిశతమిదిగో.

చ. ఎపుడెపుడన్న వాంఛితము లీరిక లెత్తఁ బరీమళించుచుం
ద్రపమెయి మాటికిన్ ముకుళితంబులుగా నవసంగమక్రియా
నిపథరిరంసుబాలపరిణేతృవధూనయనోత్పలంబు లె
ల్లపుడు గృహస్థ జీవనవిలాసకిలాసములై విభాసిలున్.

తే. నా యొడలినిగ్గు బంగార మేయటందు
వేమిపోలిక యే యమాయికపుఁబడుచ
యాశలన్నియు విడి యది యగ్గిసొచ్చి
బయటవడినపుగద సాటివచ్చునీకు.

క. వారాటిక లార్జించెడి
కోరికఁ జల్లమ్మ సతముఁ గ్రుమ్మలు గోవీ
తారుణ్యవతికిఁ జిక్కెన్
స్వారాణ్మీలమణి రాజపథిమధ్యమునన్.

క. కన్నియలకు మాటలలో
నెన్నడలను విభ్రమముల నిత్యంబొక మే
ల్వన్నియ బెరుగును బాల్యము
సన్నగిలక జవ్వనమ్ము సంరూఢముగాక.

చ. చెపుల నలంకరించుతఱిఁ జెందిన నూతనబాధ సీత్కృతుల్
గవయఁగఁ దిర్యగీకృత ముఖంబగు బాల కరాబ్జచాలన
వ్యవహృతు లాత్మపుణ్యపరిపాక ముల రుచిసూచినావు నీ
దవుజననంబె సర్వజనతాస్తుతిపాత్ర మొహోవతంసమా.

క. రూపారుచి గెడప యశో
దాపుత్రముఖాంశు సుధను ద్రావెడు బృందా
గోపిక కు శివశివా రుచి
లోపించెను సగుణమైన లోక మునందున్.

మ. హతబుద్ధిన్ నడుకానఁ ద్రోచితిని పాపాత్ముండనై సీత నా
స్మితముగ్ధానన ననుఁబాసి వనిలో జీవించునే నేనిఁకే
గతిఁజూపింతు మొగమ్మునఁ బుణ్యులకు నీకున్మారాజ్యచక్రం బధో
గతికింబోయినఁ బోవుఁగాక బ్రదుకం గాంక్షింపఁబో నేనికన్.

క. నేత్రాంచలావమర్శపు
మాత్రయు మును సయిపలేని మగువ పతి యెదో
యాత్రాపరుఁడై కొఁగిట
సూత్రింపఁగఁ గిమ్మనాక చూచుచు నుండెన్.

క. పడఁతి నిజగురుజనమ్ముల
కడనుండఁగ మృత్తికాశకలమును దనపైఁ
బడవిసరనెంచు నాదగు
కడఁక నుడిపె నాల్కగఱచి కనుసన్నలచేన్.

తే. ప్రాణములు దీయుటకు హలాహలముకంటె
మారకుఁడ వీవటంచు నా మదికిఁ దోఁచు
నెవఁడొ వదరెను దెలివితక్కువగ నిన్నుఁ
జూచి యమృతాంశుఁడంచు దోషాచరుండ.

చ. మరుఁడెదఁగుండె నెచ్చెలి సమాజము గాంతికిఁ బాసె జీవితే
శ్వరుఁడును బ్రేమచేఁ గలఁగె సర్వమటుండఁగనిమ్ము బేల యా
దరమునఁ గొందువే నొకహితంబు వచించెద మాన మెప్పుడుం
బొరయకుమీవు నీ మొగము పూర్ణశశాంకవినిర్జితం బగున్.

క. పడుకగది నొంటిఁ బతి క్రొ
త్తడి నిజభుజపంజరమునఁ దవిలింప వలం
బడిన మృగశాబమటు లె
క్కడలేనిభయాన బాల గడగడవడఁకెన్.

చ. పయనమువేళ నెల్లరును భద్రవచస్తుతులం బఠింపఁగా
శయనగృహైకజాలకముసందున మోమిడి నిస్సితాశ్రు సం
చయము కుచంబులం దడుప శ్వాసల మోవి వడంక బాల య
త్యయమునఁ జూచెడిన్ శివశివా ప్రియనాథు విలోలనేత్రయై.

క. పొలయలుకఁ బెడమొగంబయి
లలనామణి నిద్రవోవులాగునఁ దన చే
తులు పయికిసాఁచి మెడముడి
దలఁగుచుఁ దనచెక్కు సేర్చె దయితుకరమునన్.

తే. మిసిమిసిరిసంపదకుఁ బొలిమేరయైన
కమలలోచన నిడువాలుఁగన్నుదోయి
యొకటి రెండవదానిఁ జూచుకొను భాగ్య
మునకు నోఁచమి చాపల్యమును వహించె.

క. ప్రియుఁడు దురదృష్టమున నా
నయనములకు దూరమైన నాఁడాది మ దిం
ద్రియములు నిజవిధ్యుక్త
క్రియలం దాదరములేనిక్రియ నుండెఁజెలీ.

శా. రానేవచ్చెనురాత్రి దిక్కులలమే రాజప్రభాదీధితుల్
మేనందాల్చిరి భూషలంతిపురుల మిథ్యాణుమధ్యల్ సతుల్
మానం బీసున నించుకే నిపుడున్న మానంగఁ బోవే నయో
దాన నీతనువల్లి వాడువడు ముగ్ధా లేఁతతూఁడుంబలెఁ.

క. బలమున నడిరే ముత్తై
దులు దను బతికడకుఁజేర్పఁ దొట్రిలుచును నా
వల నేమిజరుగునోయని
జలజాయతనయన లోన సందేహపడెఁ.

చ. అరసమునం బ్రభాతసమయప్రభ గన్పడకుండ జీవితే
శ్వరుకనుల లతాంగి నిజపాణులఁ బ్రేమవశానమూసెఁ దా
మరసపరీమళ గ్రహణమార్గణచుంచువులైన పశ్యతో
హరులు సమీరణుల్ దెలుప నర్కునిరాక గ్రహించె నాతఁడున.

క. తరుణీ లోచనదళదం
బురుహద్వయమునకు నెడఁద ముచ్చటపడి క
స్తురిబొట్టు నెపముతో మధు
కరమ్ము నీనుదుటియందుఁ గళకళలాడున.

క. కనికరమేలేని మహా
ఘనుండ వీఁక నిన్ను విడువఁగాఁబో ననుచుం
దనకేలఁ జెలియకేలుం
బెనచి వికలయోర్తు యూలపించుచునుండెఁ.

క. క్రమ్మ్మకొనివచ్చె నవమే
ఘమ్మ్ము లిపుడుగూడ విడవుగద కామిని కో
పమ్మ్మను ప్రియుమాటలె కను
దమ్మ్మల కొన లొరయు నెట్టిఁదనముం జెతిచెఁ.

ఉ. చందనవృక్షసర్పముఖసంజనితంబులువోలె వీచెడిఁ
మందసమీరముల్ కనుల మాడ్చుఁ దలిర్చిన లేఁతమావు లే
మందుఁ బికమ్ము కూజితమయంబు హలాహలమ్ము విదుల్చు నే
కందువ నీ మృణాళ మృదుగాత్రికి ప్రాణము లింక దక్కునో.

క. అకటా ప్రియు సంకేతపు
నికేతనము సేరనైతి నే విధిచెయిదిఁ
సకి చెప్పఁగదే యెఱుఁగను
మకరాంకనృపాలుఁ డెట్టిమల్లడి యిడునో.

మ. తొలుతం గన్పడె విస్మయస్తిమితమై దూరాన నున్నట్లుఁ జం
చలమై కొంచె మెఱుంగు నప్పు డవలఁ సంపూర్ణవిస్ఫారితో
జ్జ్వలమై పెద్దలఁ గూడ నేనరుగ లజ్జాసంభ్రమత్తారమై
యలరెఁ బాలకురంగనేత్ర నయనం బాదేయరాసిక్యమై.

క. హాలాహలమని తలఁచుం
గాలాగరురసము బాల కనుఁగొన్నంతఁ
గాళవ్యాళావళియని
నీలోత్పలమాలఁ జూచి నెలఁతుక దలఁచుఁ.

తే. అనుజ లక్ష్మణ ప్రాణమ్ము ప్రాణమైన
మీ వదినె కంటఁబడదేనిఁ జావె మేలు
కానిచో నిష్ఫలం బీజగమున నేమి
ఫలము నాసించి మ్రోడునై బ్రదికియుందు.

క. సవతాలువిడిది విడి వే
కువ దయితుఁడు దన్నుఁజేరఁ గోపనయగు న
ప్పువుఁబోఁడి కన్గొలంకుల
రవరవ జనియించె నరుణరాగాంకురముల్.

చ. దరదళదబ్జలోచనల ధైర్యము సర్వమునుఁ వెలార్చు శ్రీ
హరితనుకాంతి గ్రోలు జవరాలికిఁ జూడఁ జిరాపరాధసం
స్మరణమునం గడుంబెరిగి మాంసలమయ్యెను మాయమయ్యెముఁ
భరమయివేఁచు రోషపరిపాక మొహోయొక యెప్పపాటునఁ.

క. పతి దూరాగతుఁ డాడెడి
కతలను రేయెల్ల నిద్రగాచిన నేని
ప్పతిగాఁ బలుకఁగ లే నో
సతి యినుమే నీమనాల్కఁ చాలింపునుదుల్.

చ. కళలకురాజు చంద్రుఁడు పొకాలు దరిద్రతఁ బూర్ణిమానిశా
కళయును మాసిపోవు నిఁక గైరవముల్ మలినత్వమూనెడుం
గలికి భవన్ముఖాబ్జము వికాసరమాసుషమాభిరామమై
పొలిచిన దిక్కులుల్లసిలు మోదముగొంద్రు సుహృద్వరేణ్యులుఁ.

క. ఇలుసేరి పోవుటకు నా
జ్ఞ లవమె పరమార్థమనుచుఁ గాచి తిరుగు వా
రల దారిఁ బఱపె లోచన
దళదిందీవరసరమ్ము దయగలదగుచుఁ.

క. కాలమున రాజు మత్ప్రీతి
కూలుండగు కతన నెడఁదఁ గూరిన భయముం
దూలింపు వాసదాన
శ్రీలఁ ననుఁ బ్రోవు పాంథు శిశిరాంశుముఖీ.

క. గళితాశ్రుజలకణమ్ములవెలికిఁ రానీక నిలుప నిశ్చంచలతా
రలుగల లతాంగి లోచన
దళదిందీవరము లెపుడు దర్శింతునొకో.

చ. మృగనయనామనోరుచుల రేఁచు విభావరి యేఁగుదెంచె నే
యగడునుబొంద కేమిగతి నాఁగును మానమటంచుఁ గాంతలో
వగచుచునున్నయంతటనె వచ్చె మనోభవసార్వభౌము వె
ల్లగొడుగులీలదాలిచి కలానిధిబింబము కాంతిలంబమై.

క. సురుచిరమణిమందిర మొక
యరణ్యమై పిల్లవాయు వనలంబయ్యెఁ
విరహమున వికలయగు సఖి
హరహర బయటపడుమీన మయిపోయెనయో.

చ. పడఁతికపోలపుం గగురుపాటు గ్రహించి స్పృశించుమాత్ర లో
నడఁచిన లేఁతనవ్వులముఖాబ్జము పుష్పనికుంజమట్టు లే
ర్పడ నును ద్రాక్షతేనియ ప్రవాహము ముంపునకుఁ సమానమై
వెడలు తదీయవాక్యరుచివిన్యసనంబు వచింప శక్యమే.

క. చరణము లపరాధక్షమ
చరమాశ్రయ మందువ్రాలి సాష్టాంగనమ
స్కరణం బొనర్చు ప్రియుఁగని
తరుణీనయనారుణప్రతాపం బణఁగెఁ.

క. ఎడఁబాటునఁ గీలెడలిన
యెడఁదఁ బ్రియుఁడప్రియుఁడ యనుచు నేడ్చుచుఁ దనచే
ర్డడ కేఁగుదెంచినను నె
న్నఁడెఱుంగనియట్ల బాల నాథునిఁ జూచుఁ.

క. పురపురఁ బొక్కిరి కాంతా
విరహులు శశిమండలమ్ము విద్యోతింపఁ
మరునాజ్ఞ నోఁదలలఁ దా
ల్చిరి చూడామణివిధాన శిశిరాంశుముఖుల్.

మ. సువిచారం బదిలేక నిన్నెవఁడు రాజుంజేసె నాధాత తా
స్థవిరుండౌట సమస్తశక్తులుడిఁగెఁ జైవాత్మకా యిప్పు డి
య్యవనీరాజ్యము గట్టిపెట్టు మదనుం డఁ బూతనబ్రహ్మ ని
ర్వ్యసుధాసోహ్యదతాత్త్వికత్వముకనుల్ ఫుల్లాబ్జతాదాత్మ్యముఁ.

క. ధవళాక్షి సుషమమాత్రము
మివిలిన నెలవంకయోలె మిన్నక నాచుం
బవనికలఁ జెజ్జఁబడి ధవు
సవిధాగతు మధురదృష్టి సన్మానించెఁ.

మ. పసిపాయమ్మది సన్నఁగిల్లఁ గ్రమతఁ బాలాశరీరమ్మునం
బ్రసవాస్త్రుం డఖిలప్రభుండు విడిసెం దత్కాల తచ్చాసన
ప్రసభత్వమ్మునఁ జెందె మోమురుకలారాజత్వముఁ లేఁత న
ర్వ్యసుధాసోహ్యదతాత్త్వికత్వముకనుల్ ఫుల్లాబ్జతాదాత్మ్యముఁ.

క. జలధరు నుదయమ్మునఁ గ
జ్జల కశ్మలమయ్యె నాకసము రక్తవిశ్రం
ఖలమయ్యెఁ బథికహృదయము
పలాశపాండరములయ్యె భామలచెక్కుల్.

క. చెలియకనుతీరుగా దీ
నలుపుఁ దెలుపు వాస్తవమ్మునకుఁ జూడ హలా
హలము నమృత మిదిసోక యు
వల మోహముదమ్మిలెట్లు వలగొనుఁ గాదే.

క. వదనద్యుతి చంద్రకళం
బొదమను మోవిరుచి చివురు మొలకనిపించుఁ
మదిరాక్షి యొడలితీరున
కెదురేలే దజుఁడెయుంగఁడీసతి సృష్టిఁ.

మ. సకలాలోకనమోహనం బమృతనిష్యందమ్మునౌ నందబా
లకు దేహద్యుతిపుంజ మాత్మనయనాలానమ్మునాఁగఁ మృగీ
చికితాలోకనలౌ కులాంగనల కుచ్ఛ్వాసంబులఁ మోము లెం
డి కపోలమ్ములు పాలిపో నెడఁద గాఁడెఁ శూన్యచైతన్యమై.

క. చెలి నీ నగుమోముం గని
యళు లానందించుఁ గమల మనుకొని మతి భ్రొ
న్నెలయని చకోరములు ను
చ్చలించి యాడించుచుండుఁ జంచూపుటముల్.

చ. ఇది చిఱునవ్వుగాదు గణియింప నిసర్గమనోజ్ఞకాంతియూ
నిది ముఖమంచుఁ నెన్నఁడనియెఁ వలపుల్ వెదచల్లు పుష్పమూ
నిది చనుదోయి నాఁ దగదు హేమమయైకఫలద్వయమ్ము తు
మ్మెదగమివంచు తీవియ చుమీ యిది కామినియంట మిథ్యయే.

క. విరిఁదమ్మిపూల నిండిన
సరసిదె కనుఁగొనుము దీనిసాటిఁ గనమనఁ
దరుణుల కన్నులు నా యెద
చుఱచుఱ దహియించు దాని సొదవిడు సఖుఁడా.

తే. చారువిరలాచ్ఛమౌక్తికతారకమ్ము
ధవళపటచంద్రికాచమత్కార మాస్య
పూర్ణశశిబంబమైన నీమూర్తి పౌర్ణ
మాసి యనిపించు లేదనుమాన మబల.

క. అళియో హరిణంబో చం
చలాచల విలోచనమ్మొ జానొందు నిట్ట
జలరుహమొ చందమామో
తలఁప మృగీనయనమొగమొ తరమే యెఱుఁగ.

క. చికురభుజగ నాభ్యావ
ర్త కాంతిజల చపలనయన రామాకృతి యే
రి కలంఘ్య మ్మ్నారుఘరిణి ర
సిక లిట మునుఁగుచును సంభజింతురు దీనిఁ.

మ. రణరం గాంగణ సమ్మ్ల ఖాహత కియ ద్రాజన్య కంఠీరవా
గ్రణి సందీర్ణిత మధ్యభాగ వివ రాకాశైక నైల్యుండు మా
రణవహ్నా ప్రఖరంబులో కరములఁ బ్రహ్మాండమున్ గాల్చు భీ
షణపూషుం డిది గాన కేపశువొకో చంద్రుండనెఁ వీనినే.

క. దంతద్యుతి నెపమున భా
స్వంతములగు కేసరములు భాసింపఁగ నో
యింతి యలకలను దేఁటులు
దొంతరగా నిల్చె మధువు దొరకునను వగఁ.

తే. లలన కుటిలాలకము కపోలమ్మ్లనుండి
గురుకుచమ్మ్లనఁ బడి చూడఁ గొమరు మిగిలె
చంద్రబింబమ్మ్లనంమండి స్వర్ణనగము
వఱకు వ్రేలాడు కాలసర్పమ్మ్లవోలె.

క. కడలేనికాంతి నన్నె
వ్వఁడువోలు నటంచు మిట్టిపడకుము రాజా
కడుకొని మూఢుఁడ యిపు డె
వ్వఁడు సూచెను జెపుమ యీ ప్రపంచం బెల్లఁ.

క. మృదుమధురాధర రుచులం
బొదివిన పలువరుసకాంతిపుంజమ్ము భవ
ద్వదనారవింద మందుం
బొదలుం గేసరములట్లు పూర్ణేందుముఖీ.

క. అంకమ్మువోని కస్తురి
పంకము నీ నుదుటఁ గాంచి పల్లవితగరు
త్సంకోచములయి నిర్గత
శంకఁ జకోరులు విదుల్చుఁ జంచూపుటముల్.

చ. కళవళపాటునందుఁ దటకాపడు నూరక సూచు వెట్టి చూ
పులఁ బరులఁ నిరర్థముగఁ బోయినచోటిక పోవు వేఁడియూ
ర్పులనుపదమ్ము దీర్ఘముగఁ బుచ్చు మనోధృతి వాయు జానకీ
లలన వియోగదుఃఖవికలత్వమునఁ దశకంఠుఁ డక్కటా.

క. లలనామణి సురవేశ్యలఁ
దిలోత్తమను బోలుదాని దీర్ఘనయన నేఁ
గలిసితినెపు డపుడే మను
జలోక మిఁక నేమిసెప్ప స్వర్గంబాయెఁ.

క. శిశిరర్తువేళఁ గమలము
శశాంకమండలము పగటిజామునవోలెం
గృశమధ్య నీ మొగము రుష
వశమున లేశమును శోభవహియింపదు చూ.

క. నీలపటాంచలవృతమై
బాలమృగీనయనమొగము భాసిలె యమునా
కూలవతీబింబితరుచి
వేలావిలసితశశాంకబింబం బనఁగఁ.

క. అమృతమయమూర్తియగు న
క్కమలాస్యకు నాకు వజ్రకఠినాత్మునకున్
భ్రమపడి నెయ్యముగూర్చిన
కమలజుఁ డరయ వేవికి కాడనవచ్చున్.

క. చలదళికులమగు నళినిం
దలఁపించు మొగమ్మునఁ జపలనయనముఁ జూడం
గలిగినచో నాపయి మరుఁ
డలుగునుగా కేమిసేయు నాతఁడు నన్నున్.

క. నుదురందున నల్లని గురు
లెదియో తోఁచఁగ వెలుంగు నెలనాఁగ మొగం
బుదరమునఁ గొదమతుమ్మెద
నిదురింపఁగఁ బొదలు వికచనీరేజమనన్.

క. పూగుత్తుల నమ్రంబగు
తీఁగెకుఁ గుచభారనతపు దీటగు దీవె
ట్లో గర్విణి చిగురించిన
తీఁగెయు శోణాధరకును దీటగు నీకున్.

తే. బాల నారాకవలని సంబరముతోడ
రాత్రియంతయునున్ జాగరణమెచేసె
ప్రొద్దుటి ముఖమ్మునావికి మూఁగుతేఁటు
లెంతరొదసేసినను గన్నులే తెఱవదు.

క. అవిచింత్యశక్తివిభవ
స్తవనీయుండైన మరుని దర్పమునఁ గనెఁ
భవదాస్య మింపుభావము
పువుఁబోఁడి పద్మభావమును లోచనముల్.

క. పువుగుత్తుల నొరగిన నవ
లవలీలాలితవనీతలమె సేవ్యము నా
కవు నిత్యముఁ గుచభరనత
కువలయలోచనలు మదికిఁ గొందలమిడఁ జేఁ.

క. కలజగములెల్లఁ దనుళో
భల వెలిఁగించెడి కృశాంగి భామిని గని వె
న్నెలరేయో మెఱుపో యను
దలఁపున సందేహపడరె ధరణీజనముల్.

క. ఉల్లసిత కరాంఘ్రులు హా
సోల్లసముఖమరయు జనము లొందిరి శంకఁ
పల్లవితమైన లతయో
ఫుల్లాంబుజపంక జినియొ పొలఁతియొ యనుచుఁ.

క. నయనాభిరామసుషమా
శ్రయమగు సతిమోమునూచి సంశయడోలా
శయనీయులై జనులు సం
శయించి రంబుజమె చంద మామో యనుచుఁ.

తే. మిసిమిమెయికాంతి బంగరురసము గురియ
జాయతోఁగూడియున్న దాశరథిఁజూచి
మెఱుపుఁదీవియతోనున్న మేఘమనుచు
వానకోయిలపిలలు వని నటించె.

క. మందమతీ పాంథుఁడ నీ
కెందుల కీ చింత యాశ్రయింపు మిపుడ యీ
సుందరపయోధరుని నీ
డెందమునకు శాంతి సంఘటిలుఁ దనయంతఁ.

క. మందస్మితసుందరముఖ
చందిరయగు బాలఁ జూచి సంపూర్ణసుఖా
నందమువొందెఁ జకోరమి
ళిందమ్ములు కోరికలు ఫలించె నటంచున్.

క. ముకురాస్య చన్నుఁగవ యొక
టొకటి కలిసిమెలిసి బలిసి యున్నతిగని యుం
టకుఁ జూడలేక దిగులున
నకనకలం గుడుచుచుండె నడుమని తలఁతున్.

చ. పవళులు రేలునున్ గళముబంటి జలమ్ముల నిల్చి నిశ్చల
వ్యవసితచిత్తసంస్థితి నహస్కరు నర్చనలన్ భజించుచున్
ధవళవిలోలనేత్రకుచతం బడయంగఁ దపమ్ముసేయుచు
న్నవియొ యనంగ నిత్యముఁ గనంబడు నీ సరసీజమాలికల్.

తే. యమునానీరమ్ములోపల నరమునింగి
కొలకొలని కూయు కొంగలగుంపు లెసఁగెఁ
దమ్ముఁ గసివట్టి యంధకారమ్ము మ్రింగఁ
జిక్కి వాపోవు జాబిల్లిశిశువులట్లు.

క. పగడముఁ దమ్మియు సంపెఁగ
మొగడయుఁ జీఁకటియుఁ జంద్రముఁడు వెన్నెల యే
ప్డగు నొక్కెడఁ గూడఁగ నా
మొగమున కపుడే రవంత పోల్పుఁగ వచ్చున్.

క. పెద్దలబడి నడచుచుఁ దన
ముద్దుమొగము మందహాసమున వికసింపన్
ముద్దియ మెడమఱలిచి కను
నొద్దిక బ్రహ్మాండమెల్ల నూటాడించెన్.

తే. సకియ రాపాడు నీ గుబ్బచనుల నడుమ
నిగనిగలు వెలిగ్రక్కు మాణిక్య మొప్పె
మధుర రాగరసార్ద్రికా మానసంబు
ప్రాణవిభుఁ జూడ బయటికి వచ్చె ననఁగ.

చ. సకలకలావిలాసములసంపుటి నీ మొగమ్ము సృజించు ధా
తకు మది మోహపుం దమము తాఁకె నటంచుఁ దలంతుఁ గానిచో
సుకృతి యతండు నిన్నువిడి శుద్ధజడాత్మఁ గలాదరిద్రు నో
ముకురముఖీ శశాంకు నిటు మూర్ఖువిధంబున రాజుఁ జేయునే.

క. వనితయని యెల్లరందురు
ననఁబోఁడిగుణించి తోఁచినపగిది యెవరే
మనుకొన్న యువజనుల పం
డినపుణ్యతపస్య యంచు నే ననువాఁడన.

చ. కులసతి కృష్ణలీలలను గోకులవృద్ధులగోష్ఠి వించుఁ జె
క్కులు తమితోఁ జెమర్చుచు గగుర్పొడువంగఁ దటాలునన విష
జ్వలితమహానలం బుమియు పన్నగనాథుఫణాతటంబునన
జలుపు తదీయతాండవదశాగతులన వివరించు వింతగన.

క. కరచరణయుగ్మములఁ బం
కరుహావతియు మానవతియుఁ గనుగవఁ గచతా
భరమున శైవాలవతియు
నరవిందదళాక్షి సురసియగు సరసియె కా.

తే. కువలయాక్షి విరహఘోరాగ్నికుండమా
గద త్వదీయమైన హృదయ మందు
విభుని సంగసుఖము వేడి ముక్తాహార
మిపుడు సేయుచున్న దిట్టితపము.

. మందస్మితసుషమాలవ
కందళముం దాల్చె నీ మొగంబెపు డపుడే
సుందరి దశార్ధబాణుఁడు
కందర్పుఁడు గెల్చె నీ జగత్త్రితయమ్మున్.

చ. పొలఁతుక నీదుమో మమృతముఁ దెసలెల్లెడఁ జిమ్మిచుండఁ బూ
విలుతుధనుర్మహత్త్వ మొకవిఘ్నము లేకయె సాగెఁ జీఁకటుల్
దలఁగెఁ బ్రజావిలోకపరితాపముతోడ నిఁకెందుకోసమో
తెలియదు చంద్రుఁడెప్పు డరుదెంచుట తెల్లమొగమ్మువై చుకఁ.

క. మలయమరుచ్చందన శై
వలము లుశీరము మృణాళపద్మము లపశీ
తలములుగఁ దోఁచు విరహ
ప్రళయాహతచేతనులకుఁ బ్రాణులకెల్లఁ.

చ. దిగులిఁక బ్రేయసీ విడుము తేటి ననుంగనువిచ్చి చూడు నీ
మొగ మిటులెత్తుమంచు నెదఁబొంగిన రాగమునఁ విభుండు కే
ల్మొగిచి వచించునంతటన పొంగి ప్రవాహములైన బాష్పముల్
దిగువడిపోయె మానమును దీఱుగడం బడియెఁ లతాంగికిఁ.

క. శంబరభంజనుఁడగు పు
ష్పాంబకు రాజ్యాభిషేచనారంభమహో
ర్తంబెఱిఁగి వెల్లవేసె జ
గంబు సుధాంశుఁడన రాక కళకళలాడెఁ.

క. ఏలిక యును యాచించినఁ
దేలికయైపోవు నొక్క తృటిమాత్రన నే
జాలివడి యధరయాచన
నాలరిఁ గాలేదె విముఖివగు నీచేతఁ.

క. అమృతమయకిరణముల వి
శ్వము వెలుఁగించుచును హరిణశౌబనయన యా
స్యము నెపమునఁ గుముదవనీ
రమణుం డుదయించుచుండె రాజని తలఁతున్.

చ. చూపులు చూపులంగలిపి చూడదు నవ్వుచు మాటలాడుటే
పాపము త్వత్ప్రసంగములఁ బైగ మొగమ్మున గంటువెట్టునం
చీపగిదిన్ సపత్నికథ నేకరువెట్టుచు భర్తృసన్నిధిం
బాపికొనెన్ లతాంగి తనపైఁ బతికింగల తొంటిప్రేమయున్.

క. కదలెడు ముంగురు లటునిటు
పొదలు మృగీశౌబనయన మొగముంగని నా
యెద సంస్మరింతు నళికుల
పదసంచారమ్ముతోడి పంకేరుహమున్.

చ. మడఁగుచు జాలిగొల్పుఁగల మాటల వల్దని యెంత యడ్డమై
నడచిన దూరదేశముచనం బయనంబగు నన్నుఁగాంచి క్రొ
త్తడి తనవ్రేలిసంజ్ఞబడిఁ దారిన పెంపుడుపిల్లికూన న
ప్పుడపుడ దారికడ్డముగఁబుచ్చి మఱల్చెఁగదా ప్రయాణమున్.

క. ఎంతటిధీరుల యెదలే
నింతింతగఁ గత్తిలేకయే తటిగెడి క
ర్ణాంతవిలోచన మాయా
మంతనలీలావిలాసమహిమ లెసంగున్.

క. బడబానలహాలహాలముల
వడువున మకరములుఁ దానుఁ బన్నగము లొకే
బడిఁ బెదిగిన శశి జనులం
గడతేర్పఁగఁ గారణంబు గాకుండునొకో!

క. నిజకరముల నిమురుచు నం
బుజి నల్లన మేలుకొలిపి ముద్రితవదనం
బ్రజనితరాగరసకలా
విజయముతో భానుఁ డుదయవేళ వెలుంగున్.

క. మదిరాక్షికి రతివిభ్రమ
సదనం బుదయించె నెపుడు జవ్వన మపుడే
మొదలిడియె నవయువల మృదు
హృదయంబులు నిప్పులేక యే మండుటకున్.

క. చెలి నీ ముఖచంద్రకలా
కలనము ప్రసరింపకునికి ఘనకాంతుల లో
కుల మోహ మెట్టు కచసం
కలనము నెంతున్ వనాంధకారమ్మనుచున్.

క. కొలనందుముంచి యుంభిత
జలకుంభము నెత్తికొంచుఁ జయ్యనఁ జను మీ
కెలని పొదరింట జరిపిన
కలయికగుట్టెఱుఁగు నొక్క కందర్పుండే.

క. ఈకీకాటవి నీవలె
నా కాంతుఁడుగూడ పాంథ నవయుచుఁ దిరుగున్
నా కుశలవార యేమని
వాకొంమను నేఁటి కిట్లు బ్రదికియె యుంటిన్.

తే. ఏకశయ్యాపై నుండియు నేలతాంగి
దయితు నిట్టూర్పు గాడ్పుకే తల్లడిల్లు
నిప్పు డా బాల యెద స్పృశియించు నతని
పాణిపద్మము మెలమెల్లఁ బాయఁదట్టు.

క. తుల నీకుఁ గనక గగనా
వలగ్న యెప్పుడును గర్వపడకుము నానా
ఫలభారనతలయిన తీ
వెలు కఱవే యెన్ని లేవు విపినంబులలోఁ.

క. తీయని సంగీతమ్ముం
దీయును సర్వత్ర దివ్మదిరుగు నెమరుగా
డాయుం గ్రమ్మఱ నచ్చోటు
వాయుఁ మఱివచ్చుఁ దేఁటిపదుపు సరసులఁ.

క. ప్రియుఁడున్న నెజ్జనే తా
శయించియు నిజేప్సితములు సఫలపఱుప సుం
తయు నేరక దరమీల
న్నయనములం జూచు బాల నాథు మొగమ్మునఁ.

క. మృగశాబవిలోచన యెం
దగుపించదొ గృహిణియగుచు నా భవనం బెం
తగ సిరులుమూలుగుచుఁ బై
కగుపడినను దలఁప నది మహారణ్యమెకా.

క. దిన మొకరీతిగఁ బ్రేమిం
చినకొలఁది సమస్తముడిపి చిత్రమ్ముగ నా
మన మేకరసనిమగ్నము
గనొనర్చె శుభాంగి తత్త్వకథ కెనయగుచుఁ.

క. తనలోఁ దానేమేమియొ
గొణుఁగుకొనుచు నురక నవ్వుకొనుచును మఱి కో
కనదమ్ము నేసికొనుచుం
గను మద్యపు శూన్యదృష్టి కలజగమెల్లఁ.

క. కళహించ్చె మొగము లోచన
జలేజయుగళమ్ము విచ్చె జలదమయముగా
నిలయెల్ల సేయు నల్లని
జలదము నెండైన నీవు సఖి చూచితివా.

క. నును లేనగవుం గాంతికి
గనియగు నీ మోమొకింత కన్పట్చితివా
క్షణమాత్ర నస్తమించును
వనితా రాకేందురాజ్యవైభవ మెల్లన్.

క. తోయమ్ముల నిల్చి తపో
వ్యాయామమునన్ సవిత నుపాసించుచు నీ
తోయజము నీ ముఖముతో
తోయజవదనా రవంత తులయగు నిపుడున్.

చ. చలదల కావళీ విపుల చారు విలోచన లీల లెల్లనా
రల నయనంబు లాఁచికొన రాగమునన్ మునిమాపువేళఁ ద
న్వలచి చరించువానిఁ బ్రియవల్లభు నింటికిఁబోవు చంచలా
చల నయనా విలాస గతిచారిమ మెవ్వరి మోహపెట్టదే.

తే. శ్వాసమాడుట లేదొడల్ చల్లవడియెఁ
జూపుకూడ నిలిచిపోయె నాపెఁ గూర్చి
వార్తలిఁక జెప్పనేటికి వలయునేనిఁ
జెప్పు మితరచరిత్రముల్ చెలిమికాఁడ.

క. నడకలు బాల్యముతోడన
జడిమవడెన్ మోవితోడ స్వాంతము రక్తిం
బడసె ననవిల్తుతోడన
పడఁతిపిఱుఁదు చూడఁజూడ బలపడిపోయెన్.

క. అనురాగమధురములుఁ జం
దనశీతలశీలములును దాక్షిణ్యరస
ప్రణిహితములుఁ జతురములగు
వనిత మనఃప్రకృతు లెదకు వాగురలాయెఁ.

చ. విమలరదాంశుకాంత మరవిందరమాపహరమ్మునఁ సుధా
సమధికమా మృగీనయన చారుముఖంబు సృజించి చంద్రబిం
బముఁ బునరుక్తమంచువిధి మర్మమెటింగియు దానిఁ దాఁ దొలం
పమికి గతంబదేమియొకొ పండితులఁ ఘనుఁ డాతఁడేకదా.

తే. అప్పటి ముఖమాధుర్యం
బప్పటి కరుణాంతరంగ మంగన నీయం
దిప్పుడు కన్పింప వయో
గుప్పున గుణగతులు మార్చుకొంటివో యేమో.

చ. శయనగృహంబుఁ జేరి కనుసన్నఁ జెలిఁ వెలికంపి వీవనం
గయికొని వీచుచున్నఁ గినుకం గనియుం గననట్లుఁ దొంగనిద్దుఱుం
బయిఁదలి కన్నుమోడ్చి చెలువా కడు డస్సితి చాలునంచు న
త్యయమున నాత్మవక్షమునఁ దార్చుకొనెంగద మత్కరాబ్జముఁ.

క. ఘనజఘనభారమునఁ ద్రో
వను నడచుచు దుఃఖపడు కువలయాక్షి గనుం
గొని యేమియుఁదోఁచక నే
నును గట్టా దుఃఖపడుదు నులియునెడందఁ.

క. పరిణయమున రాముఁడు నిజ
కరమున గ్రహియింప స్వేదకంపితమాయెఁ
ధరణిసుతకరము హిమకణ
భరమారుతవిహ్వలప్రభాతాబ్జమునఁ.

క. కలకాలముఁ గనువింటై
కళకళ సిరులీను నీ మొగముతో నిశలం
బలపలనై సిరిదొలఁగెడి
జలజాతము నేమిభంగి సరిపోల్పనగున్.

క. ఒకసంద్రమయ్యె నిలు ప్రళ
యకాల శిఖియయ్యె రాక యసువులె బరువై
నకనకలు గురియు ప్రేఁతల
కకటా కృష్ణుండు మధుర కరిగెడు వేళన్.

క. సురతాంతశ్రమజలకణ
సరము పరాభూతరత్నజాలము సతి బం
గరురంగునిటలమునఁ గాఁ
పురమిడి యన్యోన్యశోభ ప్రోదియొనర్చున్.

క. అరుణమగుఁగాక పగడం
బరయం జివు రెంత మృదులమైనను నగుఁ గా
కరవిందనయన మధురిమ
గరిమన్ నీ మోవి వానిఁ గడకొత్తించున్.

క. వరునెడఁదఁ జొచ్చె జానకి
పరపూరుషదృష్టి వజ్రపాతభయమునం
బరకాంతాభుజగీభయ
హరణార్థం బామెహృదయ మతఁడును జొచ్చెన్.

క. అలక లహిశ్రాబశీలము
లల నేత్రాంతములు పుంఖితాశుగలీలా
వలితములు స్త్రీయె తానొక
చలచ్చపల యెట్లు సౌఖ్యసాధన మగుటల్.

క. కలితసుకుమారమృదులాంగకముల బలిమిఁ
గుసుమలక్ష్మి హరించె నీ బిసరుహాక్షి
పాఱజూడక మామక ప్రాణములనె
తీయుచున్నాడు మరుఁడు పుష్పాయుధముల.

క. కనకాంగి యంగకము లిడి
మనుజుల ప్రాణములుగొన సమంజసమగు లో
చనవనజయుగళకోణ
వ్యనిపాతహతిం గొనంగఁ బాడియె తలఁపఁ.

తే. ధవళముక్తారుచులమించు తరుణి దంత
పంక్తి సావాసమునకు సంబరము చెందు
నాసతలఁద్రొక్కి నిల్చి దంతాలమీఁద
స్వారిడెదు ముత్యమా యెంత సాహసంబె.

క. మిసమిసలాడెడి నీ మెయి
పసిమికి మాటికిని మిట్టిపడకుము నీవై
పసకుఁ దులయగుచు ముగ్ధా
పసిండి మూలుగుచులేదె ప్రతిగృహమందుఁ.

క. నాళీకోదరపరిమళ
వేలము మణిరద మధరితబింబాధరమో
బాలా నీ ముఖమునఁ దాం
బూలము గలదంచు నెఱుఁగఁబోలును దేనఁ.

క. అధరసమాగమమున సతి
రదములధావళ్య మరుణరంజితమయ్యెఁ
బిదప సితస్మితరుచి సం
పదగొని యుప్పొంగె జాతపక్షంబగుచుఁ.

తే. ముక్కు-తుదనొప్పెడి బులాకి ముత్తియంబు
రుచులఁ దళుకొత్తు నా వరారోహ మొగము
కానఁగానయ్యె బుధసమాగమమునాఁటి
పూర్ణిమాచంద్రమండలంబో యనంగ.

క. కరికుంభములకుఁ గుచములు
నిరంకుశులు కవులు పోల్ప నీ వేమని యా
దరమున వినియెదవు చెలీ
తరుణులు విపరీతకథలె తలఁదాల్తురెకా.

చ. కవుఁగిటఁ జేర్చు ప్రాణవిభుఁ గాదని రోషవశంబునం బరా
భవ మొనరించి నా నకట పండుకొనెన్ బెడమోముతోడఁ జి
క్కువడిన బుద్ధి నెంత మదిఁగుందెనొయన్న భయాన గాటపుం
గవుఁగిటఁ గ్రుచ్చిగ్రుచ్చి చిరకాలము ముద్దులఁ దేల్చె వల్లభున్.

క. వదనేందుమండలము ప
య్యెద చెఱఁగున మఱుఁగుపఱిచి కృష్ణుం గను వ్రే
ముదితలనీవి తనంతన
వదలెన్ స్మరజాతకంపవాతాహతులన్.

క. రమణీయ వాక్కలా వి
త్తమవేంకటసుబ్బయాభిధానునిచే నీ
క్రమమున శృంగారవిలా
సమనూదితమయ్యె రసికసంతర్పణమై.

భావినీవిలాసము

కరుణవిలాసము

తే. పగతుఁడైపోయె విధి కటా బంధురత్న
మేఁగె దివి కెవ్వరికిఁ దెల్పు దీయవస్థ
యింత చల్లనిమాట నీ కెవఁడు సెప్పి
నీ మనోవ్యాధి పోకార్ప నేర్చు మనస.

తే. జ్ఞప్తియేలేదు విషయవాసనలఁ గూర్చి
వెతలఁ గందిన విద్యయు విముఖ యయ్యె
మృగనయన కేవలముగ నా యెడఁదనుండి
బయటికిం జన దధిదేవతయును బోలె.

తే. పరుగఁబరుగునఁ గైవల్యభద్రపదము
చేరుచు దయావతీ త్యజించితివె దయయుఁ
గనవయితి నన్నయో యుషఃకాలనీల
కమలగర్వాపహాములైన కన్నులెత్తి.

తే. నాకరం బూఁతగొని పెండ్లినాఁడు నీవు
సన్నికల్లెక్కితిగద కాల్జారు ననుచు
నిపుడు ననుపీడి యెటు స్వర్గమేఁగుచుంటి
వని యెడఁద నూఱు పాయలై యరుగు నబల.

తే. దోషరహిత గుణాఢ్య విభూషణాంగి
శ్రవణశుభవర్ణ భావరసప్రపూర్ణ
మత్కవితవోలె మన్మనోమధురమూర్తి
నవలతాతన్వి వీడదు నా మనమ్ము.

తే. కమలములకున్న దిగులెల్ల సమసిపోయెఁ
జంద్రబింబముకాంతి మిన్నందిపోయె
కలకలలురేఁగెఁ గోకిలగళములందుఁ
బ్రేయసీ నీవు ననువీడి పోయినపుడె.

తే. మెఱపు మెఱిపించి మాయమా మెఱపువోలెఁ
గొన్ని నాళ్లింద్రభోగాల నన్నుఁ దేల్చి
రాజ్యరమ మంత్రమూర్ఖగు రాజునట్లు
పోయితే మందభాగ్యు నా చేయిజాఱి.

తే. నే నెదో నేరముంజేసినా నటంచు
నింతకినుకకు లోనయితే మృగాక్షి
యరిగితిగదా సుదూరముక్ష్మాలయమున
కయ్యొ నన్నుఁ బతివ్రతవయ్యి విడిచి.

తే. అమృతమధురముల్ నీ విలాసములె తొలుత
హత్తుకొని నా యెడంద కావ్యాత్మనేసె
గుణవతీ యవి లేకెట్లు కుదురు మాకు
మానసరసాయనమ్మగు మధురకవిత.

తే. నీ మధురహాసకాంతి రాణించు జగతి
రాక సుకవుల కక్కఱలేకపోయె
నీవు గతియించిపో నిప్పు డేణనయన
సకలలక్ష్మీవిభూతి దానికిని బట్టె.

తే. స్నానమాడించి మధురమందస్మితామృ
తమున వికసితనేత్రోత్పలముల వీచు
నిత్యకల్యాణి నాగృహేందిర యొకప్డు
వెలికిఁ గామేశ్వరి మదాత్మవీడి చనము.

తే. ఇలఁ జరించుచు నాథ ప్రాణేశ్వరా యటంచు నెవ్వని స్వర్గ మెక్కించినావో
యట్టినను నేలపాలేసి యమరలోక
మరిగి తిపుడెట్లు హరిణశాబాయతాక్షి.

ఆ. పసిఁడిమించుకాంతి పరమవిశుద్ధియు
నాత్మనిఖలదీప్తి నధిగమించు
ననుచు కాంత హృదయహారిణి యనక నిఁ
గాల్చివైచెఁ గోపకలుషుఁ డగ్ని.

తే. భామినీ నీవు కలనైన భర్తకంటె
నన్యుఁడగు వానిఁ గనుఁగొన నభిలషింప
వేమనుచు నక్కటా గుణహీనుఁడైన
పరపురుషుఁగూడఁ బలిచి తిప్పాటఁ జెపుమ.

తే. ప్రియుగుణము లేమఱక సంస్మరించుకొనుచు
శయనమున నత్తమిల్లిన సాధ్వి నేను
సూచి తిప్పు డయో యేమిచోద్య మెంత
పలుకరించిన నాతోడఁ బల్కదుగద.

తే. అమృతవర్షము గురియు వాక్యములరీతి
కృతిజనస్తుతమయిన నాకృతియుఁ గరుణ
రసభరమ్మయి భువనోత్తరమగు నిట్టి
కృతి నుతింపఁగ వేఱు కెవ్వరికిఁగాదు.

క. గుణిచే బహుభాషా భా
గునిచే నభిజాతుచేత క్షోణీ హిత వ
ర్తనుచేఁ గరుణవిలాసం
బనూదితంబయ్యె సుకవిహర్షోదయమై.

భామినీవిలాసము

శాంతవిలాసము

చ. తతవిషయాటవీవిలయతాండవలగ్నదవానలార్చ్చులక్
హతమయినట్టి నా హృదయఁమాతఁజకోరమటుల్ మిళద్రమా
హితమయి సర్వమాధురుల కిల్లగు ప్రేఁతల మేలువాని సు
స్మితముఖచంద్రబింబమునఁ జిక్కనివెన్నెలలానుఁ గావుతక్.

చ. జలధిసుతావిలోకజలజాతసమాశ్రయ నన్ను విస్ఫుర
జ్జ్వలన విజిత్వర జ్వర విధాత్వర భంగురు శీతలాత్మగం
జలుపఁగదే ప్రభాత జలజాత మదాపనయంబులై జగం
బులు వెలుఁగించుచుండు పరిపూర్ణ కృపామృతలోచనంబులక్.

చ. తలఁచినమాత్ర లోకముల తాపము జాలిమెయిక్ హరించుచుక్
వెలయ శతాధికంబులగు విద్యుతులక్ మిఱుమిట్లు గొల్పుచుక్
బలిసి కళిందజాతటసుపర్వవనీరుహాలంబమానమా
జలధరమాల నాయెడఁద సంతతముక్ స్పృశియించుఁగావుతక్.

చ. లలితకళిందజాతటవిలాసవనుల్ వెలుఁగించుచుక్ జనా
వళికి గతాగతశ్రమమువాపెడి చల్లనినీడ లిచ్చుచుక్
గలితలతాశతంబగు వికస్వర చారు తమాల మాత్మక
గ్గలమగు మామక శ్రమము గ్రక్కునఁ దానడఁగించుఁగావుతక్.

క. గ్రీష్మర్తు భానుమండల
భీష్మజ్వాలాభిత ప్తవిధురుఁడనగు నా
యూష్మలత నింద్రనీలవ
పుష్మంతుఁడు ప్రావృషాబ్దముం బలె నడఁచుక్.

క. అనుపమ మానందము నా
కనుదోయికిఁ గూర్ఁగల యొకానొక కాదం
బిని మామక సంతాపం
బును క్షణమాత్రమునఁ దుడిచిపుచ్చును గాత.

మ. విమలంబై సుధకంటె రుచ్యమగు నీవేదాక్షరానుజ్ఞ స్వ
ప్నమునం దేని మదాంధబుద్ధి గణియింపం బోను లోకేశ లో
పము లీరీతి సహస్రమున్నను ననుం బాటింతు నీవానిఁగా
సుమతుల్ నిన్ననుఁబోలె నన్నెనయు దుష్టుల్ సృష్టియుం దుందురే.

క. పగతుఁడు నెత్తిని నిప్పులు
ధగధగ మండించుఁ గాక దరవారి మొనం
దెగవేయుఁగాక యేమే
నగుఁ గాక ను నేను వలుక నపభాషణముల్.

మ. చనుపాతాళము దాఁటుసాగరములుల్ స్వర్గంబునుం జేరు కాం
చనభూమీధర మెక్కు మెందుచనినఁ సంతృప్తి లే దాశకుఁ
మనమా వ్యాధియు నాధిరూపడఁచి క్షేమం బిచ్చుమం దొక్కటే
కన శ్రీకృష్ణరసాయనం బితరకైంకర్యమ్ము లాయాసముల్.

చ. అలయక దుర్గమోగ్రవిషయాటవిఁ గ్రుమ్మరి యంతుబొంతునుం
దెలియని సంసృతిం దిరిగి తిర్గి విరామ మెఱుంగఁబోని న
న్నలసినవాని మందమతి నాదుకొనుఁ యమునానదీతటీ
నిలయనమైన క్రానుఁగువనీజము తాపములఁ హరించుచుఁ.

క. తొలుతను ముద్దాడి పదం
బులు జంఘలు జాను లూరువులు నాభి యుర
మ్ములు నక్కఁ జేర్చి యిఁక నా
తలంపు విహరించు హరివదనకమలమునఁ.

క. తరియించుకొఱకు జీవుఁడ
దొరకదు దారియని యేల దురపిల్లఁగ నీ
స్మరణమున గోపికాసుం
దరుండు నీ కంటికెపుడుఁ దగులఁగ లేదే.

చ. కలశపయోధిపుత్రి బిగికౌఁగిటఁ జేర్చి కవుంగిలింపఁగా
నలరెడు ప్రేంకణంపులత యల్లునఁ బొల్చు తమాలభూజముం
బలెఁ గనువిందుసేయు భగవంతుఁడు విశ్వమయుండు మన్మనం
బలమి యసుప్రయాణసమయంబున నాకగుపించుఁ గావుతన్.

క. మలయానిలహాలహాలముల
వెలఁదుల చికురములఁ గాద్రవేయోగ్రఘణా
వళుల ద్విజశ్వపచులయం
దలవడుఁ బరమాత్మబుద్ధి యనవరతంబున్.

చ. అహితహతంబు విశ్వమని యూరసి నేత్రనిమీలనమ్ము లో
నిహితమొనర్చి దుర్విషయనిర్వృతిసేసి మనోంధకారమున్
నిహితమొనర్చి భాద్రపదనీరదకాంతినితాంతమాధురీ
మహితసమాధి నామనసు మగ్నముగావుట యెప్పుడోకదా.

ఉ. ద్రాక్షురసంబు క్షీరమును ద్రావితి శర్కరగొంటి వాసహా
స్రాక్షుని వీడునం దమృత మూరఁగఁ గ్రోలితి రంభమోవి దం
తక్షతముల్ రచించితి యథార్థము సెప్పుమ కృష్ణ యన్న రెం
డక్షరముల్ బలెఁ మధురమా కడగండ్లనుబడ్డ జీవమా.

క. తరుణతరంబగు క్రానుఁగు
తరువో మరకతమణీకుధరమో యని ని
వ్వెఱపడిరి దవ్వుననను రఘు
వరుఁ గన్గొని రామచంద్రుఁ బరమమునీంద్రుల్.

క. జగదండమెల్ల నశ్వర
మిఁగఁ గాయముఁగూర్చి పలుక నేటికి జను లీ
నగుఁబాటుమనికి కెన్నియొ
యుగచాట్లకు నోర్తు రెంతయజ్ఞానంబో.

మ. భవరోగమ్ములకుఁ మహౌషధము పాపగ్రావదంభోళి పం
చవిధక్లేశ మహామహీరుహహతజ్వాలాజటాలానలం
బవ దాజ్ఞానతమోర్కబింబ మల కృష్ణా యన్న వర్ణద్వయం
బవుఁబో ముక్తిసతీవిహారసదనద్వారంబు భక్తాళికిఁ.

క. ప్రతిదినము మృత్యువాతఁ
హతులగు జనములను గన్నులారఁ గనుచు నా
మతి యిపుడును విషయేచ్ఛా
స్మృతి యకటా విడువ దేమిచిత్రంబొకదే.

మ. మనమా నీకు హితమ్ముసెప్పెదను విన్మా బృందలో నాలమం
దను గాపాడు ఘనాఘనాపఘను పొంతం బోకు మవ్వంపుఁ దీ
యని పీయూషము జాఱు చిర్నగవు నిన్నాసాసలం గొల్పి యొ
క్కనిమేషాన హరించు నీ వలచు భోగమ్ముల్ మనోరాగముల్.

చ. హృదయమునందుఁ బాదుకొని యేది యనిర్వచనీయ సౌఖ్యపుం
గుదు రగుఁ గంఠలగ్నమయి కూల్చు మనోంధతమస్సు నేది తీ
యఁదనమునందు ద్రాక్షలకు నగ్గలమౌనెది యట్టి కృష్ణయ
పదము రసజ్ఞ వీ వగుదువా రసనా భజియింపు మాటికిఁ.

క. ఎరయైన ఖడ్గధారకు
శిరము కృతాంతుండు పట్టి ఛేదించిన రా
జ్యరమకు విలయమయిన నం
తరాత్మ విడకుండుఁగాత ధర్మపథమ్మునఁ.

క. పృథివీతలసంచరణ
వ్యథకుఁ గుఱిసేయనేల నంతఃకరణం
బధిరోహించెఁ బరుండగు
మధురానగరీవిహారి మచ్చిరమందుఁ.

చ. సకలవ్యాపక మేనితేజము జగజ్జాలమ్ము వెల్గించు నే
యకలంకుండు నిగూఢ మాదరు వహమ్ముఁ దెల్వి కవ్విష్ణు నెం
దొ కనం జూచెద రాత్మనున్న పరతత్వఁ గుర్తుపట్టంగ నో
పక యీ యక్రమ మెట్టిఁడుఁ శివశివా వర్ణింపలేఁడే కదా.

తే. వయసు ముగిసెను నెత్తిపైవ్రాలె మిత్తి
యిప్పుడా నిద్ర జీవుఁడా ముప్పుగనక
నీకుఁ గొఱతేమి హాయిగా నిద్రవోమ్ము
తల్లి గంగాభవాని నీ దరినెకలదు.

మ. తమమేనుల్ భవదుర్నిదాఘతప నోత్తప్తంబులై మాఁడ శీ
ఘ్రమ యజ్ఞానపు సంకెలఁ బలమునఁ ఖండించు నై రాశ్యతా
సుమహాశీతల మాత్మచింతనసుధా స్రోతస్వినీవారి స్నా
నము గావింతురు పుణ్యజీవు లఘహంతల్ నిర్గతశ్రాంతులై.

చ. సవనములాది సేయుఁగద సంస్కృతిముక్తికిఁ గర్మపాశముల్
తవిలి పఠించుఁగాదె ఋషిదత్తమతోక్తులు నాత్మశాంతికిఁ
భవజలరాశి దాఁటుటకుఁ బావనతీర్థము లాడుఁగాదె యీ
భవజలరాశిఁ గ్రుమ్మఱెడు పామరజాతి కిదెల్ల మూఢ్యమే.

క. గణికాజామిళముఖదు
శ్చణులను మన్నించి ప్రోవఁ జాలిన దేవా
గ్రణివి భవమను మరుస్థలి
నణఁగారిన యణువు ననుఁ గటా విడిచెదవే.

చ. మదగజరాజగండమదమత్తమధువ్రతమాధురీగుణా
స్పదకలరుూంక్రియాసుభగసంపద మాకు ఋణంబుగూడ వ
ల్లది మదిరారసంబటు తదర్థుల కన్నులుగప్పి గోపికా
వదనచకోరచంద్ర పదభక్తికి రిక్తులఁజేయుఁ గావునఁ.

చ. అలఁతులయిండ్లఁ భూతి సుకృతాత్ములయిండ్లఁ దరిద్రదేవతా
కలకల మున్నతాత్ములకుఁ గాలము చేరువ దుష్పథానువ
ర్తులకును దీర్ఘమాయు విడు దుర్జయముం గని క్రోధ పావకో
చ్చలిత శిఖల్ దహించినను శంకర దీనుఁడ నేమిసేయుదుఁ.

మ. తన వీణాగుణనిక్వణధ్వనియెడం దాత్పర్యముఁ సేయ కె
వ్వని వాక్యామృతవాహినీరసము నాస్వాదించు వాగ్దేవి త
త్పణితుల్ పండితరాజకర్ణసుభగస్వాదిష్ఠముల్ వించు నే
జనుఁ డూఁపండు శిరమ్ము వాఁడు పశువో సాక్షాత్పశుస్వామియో.

మ. కనకాద్రీంద్రముదొట్టి గంధగిరిదాఁకఁ వార్నిధుల్ సుట్టి రాఁ
జను భూమింగల కావ్యకల్పనచణుల్ శంకింపకే తెల్పుఁ డీ
ఘనుఁ డెవ్వండు మదన్యుఁ డిట్టిరసశిక్షాదక్షుదీక్షావచఃప్ర
ణుతాచార్యమహాపద మ్మనుభవింపంజాలు వాఁడుండెడిఁ.

మ. రచనామార్గికుఁ డౌదుఁగాఁ బరిణతద్రాక్షామరందద్రవ
ప్రచురాహంపరిహారివాజ్మయకలాపంబైన నీ కావ్యముఁ
వచియింపం జనుఁ దెమ్ము మాదృశసమీపంబందుఁ గాదేనిఁ ద్వ
ద్రచితం బాత్మకృతాఘమట్లు వెలికిఁ రానీకు మెట్టేఁ సఖా.

ఉ. స్త్రీ యధరామృతంబు సుధ తేనియ ద్రాక్షయు నెందు నేరి కా
ప్యాయనముం బొనర్పనివిధైనను బండితరాజవాక్కులా
శ్రీయలరింప దేనరుల జీవితులయ్యును వారిఁగఁ మృత
ప్రాయులె మందబుద్ధులు ద్విపాత్పశువుల్ మనుజాధమాధముల్.

ఉ. ఏల విషాదమంద ఖలు లెవ్వరో నా కవితాకుమారి యీ
ష్యాళు లనాదృతిఁ సలిపిరంచును గావ్యకలాబ్జినీమరం
దాలససంచరన్మధులిహాననరంగమునఁ రసధ్వని
శ్రీ లెసఁగంగ నర్తనము సేయవె నీవు విచిత్రభంగులఁ.

మ. పరవాచాంరచనాకృతిస్తుతికలావాచంయముల్ పండితుల్
ధరణీపాలురు శ్రీవిలాసమదిరాతంద్రాప్రమత్తుల్ రతి
త్వరపీడాలసనాకయోషిదధరస్వాదూపహాసంబు మ
త్సరసాలాపవిపాక మేసుకృతి యాస్యంబందు లాస్యంబిడున్.

క. భువిఁ బండితరాజమహా
కవితామాధుర్యమునకుఁ గావించు నతుల్
నవనీతైకువమాత్మిక
గవాంరసద్రాక్షా లమృతగర్వాపహాముల్.

మ. తుదముట్టంగనె సర్వశాస్త్రములలోఁతుల్ నిర్వహించెఁ విధుల్
మృదులంబౌ నిజయావనం బునిచె డిల్లీనాథు కెంగేల నా
పిదపఁ శ్రీవిభుఁ గొల్చుచున్ మధురలో నిర్వాసితైంద్ర్యక్రియా
పదుఁడై సర్వ మొనర్చెఁ బండితకులప్రఖ్యాతుఁ డుల్లోకమున్.

క. హరియింతురు జారజులగు
దురితాత్మ్మలటన్న శంకతోఁ బేటికగా
విరచించినాడ మత్ప
ద్యరత్నములఁ బదిలపఱుపఁదగు నిందనుచున్.

క. పనితస్వాతంత్రభూజీ
వనుచే సారస్వతైక పరతంత్రకలా
ధనుచే శాంతవిలాసం
బనూదితంబయ్యె బుధజనారాధ్యంబై.